
ఈనాడు
కరీంనగర్ 17-3-2018 శనివారం సిటీ సంపుటి 44 సంచిక 216
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 5-00. పేజీలు 20+16 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi




Premier
ఎంఆర్‌పి మీద
ఉగాది శుభాకాంక్షలు
అత్యుత్తమ మిక్సర్ గ్రైండర్‌ని ఆరోగ్యం మరియు ఆనందం కోసం తగ్గింపు ధరలో కొనండి.
ప్రీమియర్ మిక్సర్ గ్రైండర్ మీద మేము అందిస్తున్న అతిపెద్ద ఆఫర్ ఇప్పుడు లభిస్తోంది. 40% వరకు తగ్గింపు పొందండి. సులభంగా జ్యూస్‌లు తయారు చేసుకోడానికి, చక్కగా గ్రైండ్ చేసుకోడానికి విస్తృత శ్రేణికి చెందిన ప్రీమియర్ మిక్సర్ గ్రైండర్ల నుంచి కావలసినది ఇంటికి తీసుకువెళ్ళండి. అత్యుత్తమమైన ధరకి ప్రీమియర్ మిక్సర్ గ్రైండర్‌తో మీ ఇంట ఆరోగ్యం మరియు ఆనందము ఉండడానికి త్వరపడండి.
ఎంఆర్‌పి మీద 40% వరకు తగ్గింపు పొందండి
ఈడూజోడుగా ఉన్న నూతన వధూవరులకు ప్రేమతో కానుక ఇవ్వండి.
మీ బడ్జెట్‌కు తగిన మరియు వారి వంట ఇంటికి అద్భుతంగా అమరే ఈ గొప్ప ప్యాకేజీతో ఆ కుటుంబాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచండి. ప్రీమియర్, మీరు అభిమానించే వారికి ఉదారంగాను మరియు వారిని సంతోషపరచేటట్లు మీ కోసం ఈ ఆఫర్ ప్రత్యేకంగా అందిస్తోంది.
ఆఫర్ ధర ₹9999/-
మొత్తం విలువ ₹16815/-
కాంపాక్ట్ వెట్ గ్రైండర్
క్వాట్ మిక్సీ
కాంపాక్ట్ వెట్ గ్రైండర్
కాస్టిక్ మిడ్డీమ్ తవా 28 సెం.మీ.
గ్లాస్ టాప్ ఎల్‌పిజి స్టవ్ 2 బర్నర్
కాంపాక్ట్ అల్యూమినియం ప్రెషర్ కుక్కర్ 5 లీ.
Available at all leading stores.
Premier
Cookware & Appliances
FOR MORE DETAILS PLEASE CONTACT: ANDHRA PRADESH : PRAKASAM / NELLORE: 8019996926, 7032449346, 9966479203, ANANTAPUR / CHITTOOR: 9848748164, 9966479203, KADAPA / KURNOOL: 9502398598, 9866454632, 9966479203, EAST & WEST GODAVARI: 8142644154, 7780236360, 9966479203, KRISHNA / GUNTUR: 9866226796, VISAKHAPATNAM / SRIKAKULAM / VIZIANAGARAM: 9966479203, 7989971231. TELANGANA : 9949869551, 8074440792, BULK PURCHASE / CORPORATE GIFT ENQUIRIES SOLICITED PLEASE CONTACT: 9966479203, 9940268833


CASIO
Reliable & Durable
మేము మా వినియోగదారులకు మంచి నాణ్యత గల సామాన్లు విక్రయిస్తాం!
హా హా! వాళ్ళు చవక, నాణ్యత లేని కాలిక్యులేటర్స్ ఉపయోగిస్తున్నారు, కానీ నాణ్యత గురించి మాటలాడుతారు!
CALCULATOR అనగా CASIO
CASIO
MJ-120Da
చవక, నాణ్యత లేని కాలిక్యులేటర్‌ని ఉపయోగించటం వల్ల మీ స్టేటస్ పాడవుతుంది
60th ANNIVERSARY SINCE 1957
AVAILABLE AT ALL LEADING STATIONERY OUTLET.
For Dealership Enquiry Contact : Rahul Enterprises: Hyderabad- Mr. Mujeeb- 9849490187, 040-66904005; Mahabubnagar- Mr. Khaja- 9849490188; Suryapet- Mr. Chary- 9849490197; Sri Balaji Paper Agencies- Bhimavaram- Mr. Srinivas Rao- 7386001799; Sai Vikas Enterprises: Karimnagar- Mr. Harish- 9177757000.
Mahalaxmi Enterprises- Warangal- Mr. Ramu- 7659990201.
Corporate Office & Company Service Centre : CASIO INDIA CO., PVT. LTD. A-41, First Floor, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi – 110044., Ph.: 011-66999200. Branch Office : Hyderabad: Ph.: 040-60605005. For corporate enquiries : corporateenquiry@casio.co.in | Website : www.casio.co.in | /CasioCalculatorsIndia
Available at: casioindiashop

ఈనాడు పెళ్లిపందిరి.నెట్
పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారా.....
www.eenadupellipandiri.net లో ఉచితంగా రిజిస్టర్ చేసుకోండి.
గమనిక : రిజిస్ట్రేషన్ కోసం ID Proof తప్పనిసరి.
040-49051234, 8008928686 8008550212

ఈనాడు

కరీంనగర్ 17-3-2018 శనివారం సిటీ సంపుటి 44 సంచిక 216
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 5-00. పేజీలు 20+16 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

Indian Bank
IB గృహ రుణం
అతి తక్కువ వడ్డీ రేటు 8.25% సాలుకు
EMI ₹752/లక్షకు
30 సంవత్సరాల వ్యవధికి
https://apps.indianbank.in/irb_online/
www.indianbank.in



అవిశ్వాస బాణం

తెదేపాకు మద్దతు పలికిన కాంగ్రెస్, తృణమూల్, వామపక్షాలు, ఆర్జేడీ, సమాజ్‌వాదీ

- ఎన్డీయే నుంచి లాంఛనంగా నిష్క్రమణ
- పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎంపీలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు ప్రకటన
- గందరగోళం కారణంగా చర్చకురాని అవిశ్వాస తీర్మానాలు
- 19వ తేదీకి మళ్లీ నోటీసులు ఇచ్చిన తెదేపా, వైకాపా

ఈనాడు, అమరావతి-దిల్లీ

కేంద్రంపై తెలుగుదేశం పార్టీ సమర శంఖం పూరించింది. భాజపాతో దోస్తీకి రాంరాం పలకడంతోపాటు ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీనికి కాంగ్రెస్, వామపక్షాలతో సహా పలు పార్టీలు మద్దతు పలికాయి. కేంద్రంపై వైకాపా పెడుతున్న 'అవిశ్వాసాని'కి మద్దతివ్వాలని తొలుత అనుకున్నప్పటికీ తాజా పరిస్థితుల్లో సొంతంగానే ఆ పనికి పూనుకోవాలని తీర్మానించుకుంది. జాతీయస్థాయిలో మద్దతును కూడగట్టే చర్యలు చేపట్టింది. దీంతో అటు అమరావతిలో, ఇటు దిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో పక్క తెదేపా, వైకాపాలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలు శుక్రవారం లోక్‌సభలో చర్చకు రాలేదు. ఆ తీర్మానాలను సభ ముందుంచి, వాటికి 50 మంది సభ్యుల మద్దతు ఉందా? లేదా? అని తెలుసుకోవడానికి అనువైన వాతావరణం లేకపోవడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను సోమవారానికి వాయిదా వేశారు. దీంతో అవిశ్వాస తీర్మానం పెట్టడానికి తెదేపా, వైకాపాలు మరోసారి నోటీసులిచ్చాయి. ఎన్డీయే నుంచి వైదొలగాలన్న నిర్ణయాన్ని శుక్రవారం సాయంత్రం తెదేపా పొలిట్‌బ్యూరో సమావేశంలో చర్చించాక అధికారికంగా ప్రకటించాలని తొలుత అనుకున్నారు. అయితే కేంద్రంపై తానే స్వయంగా అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో.. ఎన్డీయే నుంచి తక్షణం బయటకు వచ్చేయాలనుకున్నారు. శుక్రవారం ఉదయం అప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్‌లో ఆ నిర్ణయం ప్రకటించేశారు.

తప్పుడు సంకేతాలు వెళతాయనే


'దొంగల పార్టీ' వైకాపా ఇచ్చిన అవిశ్వాసం నోటీసుకి తెదేపా మద్దతిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని, అందుకే తెదేపా సొంతంగా అవిశ్వాసం నోటీసు అందజేయాలని చంద్రబాబు సూచించారు. 'కేంద్ర (మిగతా 2లో)

ఆంధ్ర అంటే లెక్కలేదా?

- ప్రధాని వెంట ఏ1, ఏ2 లా...?
- దేశానికి మోదీ ఏం సందేశం ఇస్తున్నారు?
- కేసులుంటే నాయకులు మీ మాట వింటారనా
- జనసేన నాయకుడు ప్రధాని మోదీని ఎందుకు నిలదీయలేదు
- మోదీ, జగన్, పవన్‌లపై ముఖ్యమంత్రి చంద్రనిప్పులు -2లో

స్పీకర్ అధికార వినియోగం

చట్టవిరుద్ధం



- అది గవర్నరు నిర్వహిస్తున్న సమావేశం
- సభ ప్రారంభమయ్యాకే స్పీకరు పాత్ర
- సభలో లేకపోయినా బహిష్కరణ
- ఎడమ కన్నుకు గాయమని కుడి కన్నుకు కట్టు
- కాంగ్రెస్ నేతల పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు
- ఏజీ వాదనల నిమిత్తం విచారణ సోమవారానికి వాయిదా

ఈనాడు - హైదరాబాద్

శాసనసభ నుంచి తమను బహిష్కరిస్తూ స్పీకరు అధికారాన్ని వినియోగించడం చట్టవిరుద్ధమని, తన పరిధిలో లేకపోయినా స్పీకరు ఉత్తర్వులు జారీ చేశారంటూ బహిష్కరణకు గురైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎ.సంపత్‌కుమార్‌లు శుక్రవారం ఉమ్మడి హైకోర్టుకు నివేదించారు. గవర్నరు నిర్వహిస్తున్న సభలో గవర్నరే కేంద్ర బిందువని, ఏ నిర్ణయమైనా ఆయనే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రాజస్థాన్‌లో కూడా ఇలాంటి సంఘటన జరిగితే అక్కడ గవర్నరు చర్య తీసుకున్నారని, ఇక్కడ స్పీకరు పరిధి దాటి వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.శివశంకరరావు విచారణ చేపట్టగా ఎమ్మెల్యే తరఫున జె.రవిశంకర్ వాదనలు వినిపిస్తూ శాసనసభ వ్యవహారాల గురించి రోజువారీ బులెటిన్ విడుదల చేస్తారని, బహిష్కరణకు సంబంధించి ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదన్నారు. గవర్నరు నిర్వహిస్తున్న సభలో సంఘటన 12న జరగ్గా 13న పిటిషనర్లు సభలో లేకపోయినా సభలో అనుచితంగా ప్రవర్తించారంటూ తీర్మానం చేసి బహిష్కరిస్తూ స్పీకరు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఇక్కడ ఎలాంటి నోటీసు, వివరణలూ (మిగతా 2లో)



శుక్రవారం పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద తెరాస ఎంపీల నిరసన

తెలంగాణ అభివృద్ధే మా అజెండా

తెరాస లోక్‌సభాపక్షనేత జితేందర్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: తెలంగాణ అభివృద్ధే మా అజెండా అని తెరాస లోక్‌సభాపక్ష నేత జితేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయంగా పార్లమెంటులో తెరాస ఎంపీలు పోరాడుతున్నారని చెప్పారు. రిజర్వేషన్లు, వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం తదితరాలపై శుక్రవారం పార్లమెంటులో నిరసన కొనసాగించామని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం సభ ప్రారంభానికి ముందు పార్లమెంటు గేటు నంబరు1 వద్ద జితేందర్‌రెడ్డి నేతృత్వంలో ఎంపీలు వినోద్‌కుమార్, కల్వకుంట్ల కవిత, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీబీ పాటిల్, దయాకర్, బాల్క సుమన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు నినాదాలుచేస్తూ నిరసన వ్యక్తం (మిగతా 2లో)

3 పంటలకే ప్రాధాన్యం!

వరి, మక్క, పత్తికే రూ.25,812 కోట్లు

- మిగతా పంటలన్నింటికీ కలిపి రూ.13 వేల కోట్లు
- యాసంగిలోనూ సగం రుణాలివ్వని బ్యాంకులు
- సహాయం అందక అన్నదాతల అవస్థలు



ఈనాడు - హైదరాబాద్

పంట రుణాల పంపిణీలో బ్యాంకుల తీరు వల్ల కేంద్రం చెబుతున్న పంటల మార్పిడి విధానం సాధ్యపడటం లేదని 'సామాజిక, ఆర్థిక సర్వే-2018' చెబుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం పంటరుణాల్లో 67 శాతం(రూ.25,812 కోట్లు) వరి, పత్తి, మక్క పంటలకే ఇవ్వాలని 'రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి'(ఎస్ఎల్‌బీసీ) వార్షిక రుణప్రణాళికలో నిర్ణయించినట్లు సర్వే తెలిపింది. దిగుబడులు పెరగాలంటే ఒక ఏడాది ఒక పంట వేసిన పొలంలో మరుసటి ఏడాది అదే పైరును సాగుచేయకుండా మరొకటి వేసేలా రైతులను చైతన్యపరచాలని కేంద్ర వ్యవసాయ శాఖ రాష్ట్రాలను కోరుతోంది. వ్యవసాయ, ఉద్యాన శాస్త్రవేత్తలు సైతం ఇదే సూచిస్తున్నారు. ఇది జరగాలంటే కొత్త పంటలకు బ్యాంకుల రుణసాయం పెరగాలి. వాస్తవంగా అది జరగడం లేదు. ఈ ఏడాది(2017-18)లో వానాకాలం, యాసంగి సీజన్లలో మొత్తం రూ.38,298 కోట్ల రుణాలను వ్యవసాయ రంగానికి ఇవ్వాలని ఎస్ఎల్‌బీసీ నిర్ణయించింది. వరి సాగుచేసే 19.18 లక్షల మంది రైతులకు రూ.16,690 కోట్లు, పత్తికి 7.48 లక్షల మందికి రూ.6,810 కోట్లు, మక్క వేసే 5.50 లక్షల మందికి రూ.2,312 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ మూడు కాక మిరప, వేరుసెనగ, జొన్నలకు మాత్రమే రూ.వెయ్యి కోట్లకు పైగా పంటరుణాలను కేటాయించారు. రాష్ట్రంలో 7 లక్షల ఎకరాలకు పైగా సాగవుతున్న సోయాచిక్కుడుకు రూ.378 కోట్లు ఇచ్చారు. నూనెగింజల పంటల సాగు లేక విదేశాల నుంచి వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా పొద్దుతిరుగుడు నూనె వాడుతుంటారు. ఈ పంట సాగుకు రూ.174 కోట్లు మాత్రమే కేటాయించీ.. అవీ సరిగా ఇవ్వడం లేదు. అన్ని రకాల పంటలకు (మిగతా 2లో)

తగ్గని బాల్య వివాహాలు



లైంగిక వేధింపులు

- మహిళలపైనా దాడులు, గృహ హింస
- పెద్ద సంఖ్యలో కేసుల నమోదు.. చర్యలు
- తెలంగాణ సామాజిక ఆర్థిక సర్వేలో వెల్లడి
- ఆధార్ అనుసంధానంతో రూ.500 కోట్లకు పైగా ఆదా

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో బాల్య వివాహాలు పెరుగుతూనే ఉన్నాయి. పసిమొగ్గలపై లైంగిక వేధింపులు, కామాంధుల వికృత చేష్టలు ఎక్కువయ్యాయి. 2017-18 ఏడాదిలో ఫిర్యాదులు అందగా అధికారులే స్వయంగా 316 బాల్య వివాహాలు నిరోధించినట్లు రాష్ట్ర ప్రభుత్వం 'సామాజిక, ఆర్థిక సర్వే'లో పేర్కొంది. పనిచేసే చోటు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు లైంగిక వేధింపులు ఎదురవుతున్నాయి. చిన్నపిల్లలు, బాలికలు, బాలురపై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలపై పోస్కో చట్టం కింద 544 కేసులు నమోదయ్యాయి. మహిళలపై వేధింపుల సంఘటనలకు సంబంధించి సఖి కేంద్రాలకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. లైంగిక వేధింపులపై 782 కేసులు, గృహహింసపై 5,995 కేసులకు సంబంధించి సదరు కేంద్రాల ద్వారా చర్యలు తీసుకున్నట్లు నివేదికలో వెల్లడించింది.

- ప్రజా పంపిణీ వ్యవస్థ కింద ఆధార్‌తో లబ్ధిదారుల అనుసంధానం 99.28 శాతం పూర్తయింది. మొత్తం 17,168 రేషన్ దుకాణాలకు.. 14,005 దుకాణాల్లో పీవోఎస్ యంత్రాలు అందుబాటులో ఉంచారు. దీనితో రూ.521.93 కోట్లు ప్రభుత్వానికి ఆదా అయ్యాయి.
- ఉపాధి హామీ కింద 51.11లక్షల జాబ్‌కార్డులు జారీ చేశారు. ఇందులో 31 లక్షలు మాత్రమే చెల్లుబాటులో ఉన్నాయి. 41.8 లక్షల మంది ఉపాధి పనులు చేసేందుకు ముందుకొచ్చారు.
- ఆసరా పింఛన్లలో రాష్ట్రవ్యాప్తంగా 38.87 లక్షల (మిగతా 2లో)

గేట్‌లో తెలుగు విద్యార్థుల హవా

- ఏరోస్పేస్ బ్రాంచీలో ప్రథమ ర్యాంకు
- 100లోపు ర్యాంకుల్లో పదుల సంఖ్యలో మనవాళ్లే.. -7లో

రామసేతుకు ఎలాంటి నష్టమూ కలిగించం!

- సుప్రీంకోర్టుకు కేంద్రం స్పష్టీకరణ
- ప్రత్యామ్నాయాల అన్వేషణ దిశగా యోచన -11లో



మానవ అక్రమ రవాణా కేసులో దలేర్ మెహందీకి రెండేళ్ల జైలు

- పోలీసు కస్టడీ అనంతరం బెయిల్ మంజూరు -11లో



రాహుల్ గాంధీ యువతంత్రం!

- పార్టీ పదవులన్నింట్లో యువతకు కోటా
- కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యూహం
- ఏఐసీసీ ప్లీనరీ ప్రారంభం -11లో

ఇదీ సంగతి!



ఖాతాలు తెరవటానికి కట్టిన సొమ్మంతా రుసుములకిందా, అపరాధ రుసుముల కిందా జమకట్టుకుని, ఖాతాలో డబ్బులేదని రద్దు చేశాం.

సీసాలో గరళం

- 93 శాతం మంచినీటి సీసాల్లో ప్లాస్టిక్ రేణువులు
- అత్యధికంగా పాలీప్రొపైలీన్ ఉనికి
- న్యూయార్క్ స్టేట్ విశ్వవిద్యాలయం పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి
- భారత్ సహా 9 దేశాల్లో నమూనాల పరిశీలన




ముంబయి: మంచినీటి సీసా(బాటిల్)ల్లోని నీటి సురక్షితత్వంపై తాజాగా మరో అధ్యయనం ప్రశ్నలు లేవనెత్తింది. 93 శాతం మంచినీటి సీసా నమూనాల్లో ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులుంటున్నట్లు వెల్లడించింది. భారత్, అమెరికా, బ్రెజిల్, చైనా, ఇండోనేసియా సహా మొత్తం 9 దేశాల్లో 11 సంస్థలకు చెందిన నమూనాలను విశ్లేషించడం ద్వారా న్యూయార్క్ స్టేట్ విశ్వవిద్యాలయం పరిశోధకులు తాజా అధ్యయనాన్ని నిర్వహించారు. భారత్ సహా పలు దేశాల్లో విరివిగా అమ్ముడయ్యే, ప్రముఖ సంస్థలు ఉత్పత్తిచేసిన 259 సీసాల్లోని నీటిని వారు పరిశీలించారు. భారత్‌లో ముంబయి, దిల్లీ, చెన్నైల్లోని 19 ప్రాంతాల నుంచి వీటిని సేకరించారు. ప్లాస్టిక్ మూతల తయారీకి ఉపయోగించే 'పాలీప్రొపైలీన్'.. సీసాల్లోని మంచినీటిలో (మిగతా 2లో)

శ్రీశైలంలో పడిపోతున్న నీటిమట్టం

మరో వారంలో 800 అడుగులకు..

ఈనాడు, హైదరాబాద్: శ్రీశైలం నీటిమట్టం వేగంగా తగ్గిపోతుంది. సరాసరిన రోజుకు రెండు టీఎంసీల నీటిని బయటకు వదులుతుండటంతో మరో వారం రోజుల్లో 800 అడుగులకు చేరనుంది. ఆ తర్వాత శ్రీశైలం నుంచి కొన్ని ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయడం సాధ్యం కాదు. శుక్రవారం సాయంత్రానికి శ్రీశైలం నీటిమట్టం 821.80 అడుగులు ఉంది. 36,800 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. ఇందులో 34,398 క్యూసెక్కులు విద్యుదుత్పత్తి ద్వారా నాగార్జునసాగర్‌కు విడుదల చేయగా, హంద్రీనీవా, ముచ్చుమర్రి, కల్వకుర్తిలకు 2,155 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం నుంచి మరో 13 టీఎంసీల నీటిని వినియోగిస్తే నీటిమట్టం 800 అడుగులకు చేరుతుంది. తర్వాత శ్రీశైలం నుంచి ఏ ప్రాజెక్టు ద్వారా కూడా నీటిని విడుదల చేయడం వీలుకాదు. ఈ ఏడాది జులై తర్వాత మళ్లీ శ్రీశైలం నీటిమట్టం పెరిగే వరకు ఇదే పరిస్థితి. శ్రీశైలం నుంచి విడుదల చేస్తున్న నీటితో నాగార్జునసాగర్‌లో నీటిమట్టం 522.70 అడుగులు



ఉంది. కనీస నీటిమట్టం 510 అడుగుల పైన 22.5 టీఎంసీలు ఉంది. 13200 క్యూసెక్కులు కుడి, ఎడమ కాలువలకు, 1722 క్యూసెక్కులు కృష్ణా డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్‌లో మే నెలాఖరు వరకు 510 అడుగులు ఉండేలా చూడాలని తెలంగాణ కోరింది. దీనిపై వచ్చే నెల జరగనున్న బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో చర్చించనున్నారు.

శ్రీశైలంలోకి వచ్చింది 484.23 టీఎంసీలు: ప్రస్తుత నీటి సంవత్సరంలో శ్రీశైలంలోకి 484.23 టీఎంసీలు రాగా, ఇందులో 258.53 టీఎంసీలను నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. మిగిలిన నీటిని రెండు రాష్ట్రాల్లోనూ శ్రీశైలం (మిగతా 2లో)

రుతు పవనాలు సానుకూలమే!

ఆశలు పెంచిన ఐఎండీ

పుణే: రుతు పవనాలు ఈ ఏడాది అనుకూలంగానే (సాధారణంగా) ఉండే అవకాశం ఉందంటూ భారత వాతావరణ పరిశోధన శాఖ (ఐఎండీ) అందరిలో ఆశలు రేకెత్తించింది. లానినా పరిస్థితులుండటం ఇప్పటికి శుభసూచకమని పేర్కొంటూ ముందస్తు అంచనాలను మోసుకొచ్చింది. పసిఫిక్, హిందూ మహాసముద్రాల నుంచి అనుకూల వాతావరణం కనిపిస్తోందని వెల్లడించింది. ఈమేరకు మార్చి నెలకు సంబంధించి ఎల్‌నినో, లానినాల గమనం.. హిందూ మహాసముద్ర ద్విధ్రువ (ఐఓడీ) పరిస్థితులపై ప్రత్యేక సమాచారాన్ని వెలువరించింది. పసిఫిక్ మహాసముద్రంలోని భూమధ్యరేఖా ప్రాంతంలో లానినా పరిస్థితులున్నాయని.. మొత్తం రుతుపవన (మిగతా 2లో)

ఆంధ్ర అంటే లెక్కలేదా?

ఈనాడు, అమరావతి: అవినీతి కేసుల్లో ఏ1, ఏ2గా ఉన్నవారిని దగ్గరపెట్టుకుని ప్రధాని దేశానికి ఏం చెప్పదలుచుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు మోదీని నిలదీశారు. ఇదేమైనా తమిళనాడు అనుకుంటున్నారా? అక్కడిలా ఇక్కడ రాజకీయాలు చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. రాష్ట్రానికి అన్యాయం చేసింది మోదీయేనని రాష్ట్రంలో చిన్నపిల్లాణ్ని, ఆడబిడ్డను అడిగినా చెబుతారన్నారు. మోదీ, జగన్, విజయసాయిరెడ్డి, పవన్‌కల్యాణ్, కేంద్ర పెద్దల తీరుపై చంద్రబాబు విరుచుకుపడ్డారు. శాసనమండలిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అమలుపై స్వల్పకాల చర్చకు సమాధానంగా చంద్రబాబు మాట్లాడారు. 'వైకాపా నాయకులు అవిశ్వాసం అంటూ డ్రామాలాడుతున్నారు. కేంద్ర పెద్దలను కలిసి పాదాభివందనాలు చేస్తారు. 2017 మే 10న ప్రధానిని కలిసి భాజపాకు మద్దతు ప్రకటించారు. రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతి అభ్యర్థి అని ప్రకటించకముందే బిహార్ వెళ్లిపోయి పాదాభివందనాలు చేశారు. ఆనందిబెన్ ఏపీ గవర్నర్ అవుతారని అనుకుని అక్కడికీ వెళ్లిపోయారు. ప్రధాని, రాష్ట్రపతి మాకు బాగా పరిచయం.. మా కేసుల జోలికి రావద్దు అంటే సీబీఐ, ఈడీకి సంకేతం ఇస్తున్నట్లే కదా! వీళ్లు (వైకాపా) రేపు ఎంపీల పదవికి రాజీనామా చేస్తే భాజపా ఒప్పుకుని ప్రత్యేక హోదా ఇస్తుందట. దానర్థం ఏమిటి? నన్ను దెబ్బతీయడానికా? తమిళనాడులో అలాగే జరిగింది. స్వయంగా పన్నీరు సెల్వమే.. ప్రధాని ఫోన్ చేసి చెబితేనే డిప్యూటీ సీఎంగా ఉన్నానని చెప్పారు. ఎన్నికలప్పుడు మనం స్కాంల కాంగ్రెస్, అవినీతి కాంగ్రెస్ అని విమర్శించాం. ఇలాంటి వాళ్లని (జగన్, విజయసాయిరెడ్డి) పక్కన పెట్టుకుంటే ఏమొస్తుంది? అలాంటి వారికి ఇంటర్వ్యూలివ్వడాన్ని మీరెలా సమర్థించుకుంటారని ప్రధానిని అడుగుతున్నా. వారి మద్దతు మీకు అవసరం ఉందా? ఇలాగైతే నీతివంతమైన పాలన ఎలా ఇవ్వగలుగుతారు? వైకాపా వారు ప్రధాని, రాష్ట్రపతిని కలిసి వచ్చిన ఫలితంగానే ట్రైబ్యునల్ ఉత్తర్వులు అనుకూలంగా వచ్చాయి. జగన్‌తోనే జనసేన అని వైకాపా ఎంపీ వరప్రసాద్ వాఖ్యానిస్తున్నారు.

ప్రధాని గంట సమయం ఇవ్వలేరా?: విభజన హామీలను చివరి బడ్జెట్‌లోనూ పట్టించుకోలేదు. ఇక ఎలా సహకరిస్తాం? పార్లమెంటు సమావేశాల్లో ఎంపీలు గట్టిగా పోరాడినా కేంద్రం స్పందించలేదు. చట్టంలో పెట్టినవి, రాజ్యసభలో ఇచ్చిన హామీలే అడుగుతున్నాం. ఏం.. ప్రధాని గంట సమయం ఇవ్వలేరా? మిత్రపక్షంగా రండి కూర్చుందాం అని అన్నారా? మంత్రులు బయటికొచ్చే ముందు ప్రధాని అడిగితే చెప్పా. అయినా పట్టించుకోలేదు. ఇక ఎన్డీయేతో ఎందుకుండాలి? ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వొద్దని 14వ ఆర్థిక సంఘం చెప్పలేదని రాజ్యసభలో కేంద్ర మంత్రి చెప్పారు. ఆర్థిక సంఘం ఛైర్మనూ చెప్పారు. మరి ప్రత్యేక హోదా ఎందుకివ్వరు? ఆరోజు ప్రతిపక్షంలో ఉండి హామీలిచ్చారు. ఈరోజు అధికారంలో ఉండి విస్మరించారు. అరుణ్‌జైట్లీ సెంటిమెంట్స్ పని చేయవంటారు. హైదరాబాద్‌లో ఉన్న సంస్థలు రాష్ట్రానికి లేవు. ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు లేవు. అగమ్యగోచర పరిస్థితుల్లో మీరు హామీ ఇస్తే ఇక్కడి ప్రజలకు సెంటిమెంట్ ఉండదా? పైసా ఇవ్వకుండా బయటికి పంపితే కన్నతండ్రిపైనే వ్యతిరేకత వస్తుందే? ప్రత్యేక హోదాకు సమంగా ఇస్తామన్నారు. రక్షణ బడ్జెట్ కూడా అడుగుతారు అని ఇప్పుడు హేళన చేస్తారా?

> ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరు? విభజన హామీలు ఎందుకు నెరవేర్చరు? ఈ రాష్ట్రం అంటే మీకు లెక్కలేదా? బాగా అభివృద్ధి చేస్తే మీ మాట నేను విననని భయమా? వాళ్లకైతే(వైకాపా నాయకులు) కేసులున్నాయి కాబట్టి మీ మాట వింటారని ధైర్యమా? నేను భయపడను. 5 కోట్ల ప్రజల అండతో ఒక రాష్ట్ర ప్రభుత్వంగా, తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడుతున్నా. వెనకడుగు వేయను. సాధించి తీరతా.
>
> రాష్ట్రంలో భాజపా పగ్గాలు పవన్ చేపట్టి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయబోతున్నారని భాజపా సూరత్ నాయకుడు పీవీఎస్ శర్మ అంటున్నట్లు పత్రికల్లో వచ్చింది. పవన్‌కల్యాణ్‌తో మాట్లాడుతున్నాం, ప్రత్యేక హోదా ఇస్తున్నామని అంటున్నారు. ఆయనేమో (పవన్) దిల్లీకి వెళ్లను.. ఇక్కడే ఆమరణ దీక్ష చేస్తానంటున్నారు. అంటే ఇక్కడే నిరవధిక నిరాహార దీక్ష చేస్తే మీరు ప్రత్యేక హోదా ప్రకటిస్తారా? అదే ఆయనకూ చెప్పారా?
>
> **- శాసనమండలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

పవన్ యూటర్న్

పవన్‌కల్యాణ్ యూ టర్న్ తీసుకున్నారు. నాలుగేళ్లు మంచివాడిగా కనబడిన నేను ఉన్నట్టుండి చెడ్డవాడినయ్యాను. నేను మాట్లాడే మూడు మాటల్లో ఆరు అసత్యాలంట. నేను నియోజకవర్గానికి రూ.20 కోట్లు పంపించాననడం ఏమిటి? హోదా ఇవ్వాల్సిన మోదీని ఒక్కమాటా అనలేదే? అంటే రాష్ట్రంలో అలజడి సృష్టించి కేంద్రానికి వెసులుబాటు ఇవ్వాలనుకుంటున్నారా? ప్రధానికి నేనేం భయపడటం లేదు. పవన్‌పై గౌరవంతోనే ఫాతిమా కళాశాల విద్యార్థుల సమస్య పరిష్కారంపై మంత్రి కామినేనిని పంపించా. ఉద్దానం మూత్రపిండాల సమస్య పరిష్కారానికి ప్రయత్నించా. నాలుగేళ్లలో ఎర్ర చందనం అమ్మి రూ.1,231 కోట్ల ఆదాయాన్ని రాబట్టాం. మెగా ఆక్వా ఫుడ్‌పార్కు ఏర్పాటుతో అక్కడ ఉద్యోగాలొస్తాయి. వాళ్లు నాకేమైనా బంధువులా? షెడ్యూలు 10 ఆస్తుల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం చేసి సమస్యను పరిష్కరించడానికి కూడా కేంద్రానికి తీరిక లేదా? అన్ని రాష్ట్రాల మెట్రోలకు నిధులు ఇచ్చినప్పుడు మనకెందుకు ఇవ్వరు?

పొత్తువల్ల సీట్లు తగ్గాయి

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపాకు 47.8 శాతం ఓట్లు రాగా తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో 46.8 శాతం వచ్చాయి. అంటే తెదేపాకు 120 రావాల్సి ఉంటే 102 మాత్రమే వచ్చాయి. పొత్తు పెట్టుకున్నాక సీట్లు తగ్గాయి. పద్ధతి ప్రకారం పనిచేస్తున్నా మనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి. రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించడం పెద్ద కుట్ర. నేను రాయలసీమలో పుట్టా.. నాకు మించిన ప్రేమ భాజపాకు ఉందా? భాజపాకు కర్నూలుపై అభిమానం ఉంటే సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయండి. అమరావతిని రెండో రాజధానిగా ప్రకటించండి. రాయలసీమలో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తాం.

జయలలితకు వంగి దండాలు పెట్టేవారు!

"తమిళనాడు ముఖ్యమంత్రిగా జయలలిత ఉన్నప్పుడు భాజపా నాయకులు ఆమె వద్దకు వంగి వంగి నమస్కారాలు చేస్తూ వెళ్లేవారు. నన్ను చూస్తే అంత అలుసేంటి? నన్ను దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర విభజన చేశారు. ఇప్పుడీ కుట్ర రాజకీయాలేంటి?" అని చంద్రబాబు మండిపడ్డారు. శుక్రవారమిక్కడ మీడియాతో మాట్లాడారు. "భాజపాకి మిత్రపక్షంగా ఉంటూ అవిశ్వాస తీర్మానం పెట్టడం నైతికత కాదు. అందుకే అవిశ్వాసం నోటీసు ఇవ్వకముందే తెగదెంపులు చేసుకున్నాం. కాంగ్రెస్ సహా అవిశ్వాస తీర్మానానికి ఎవరు మద్దతిచ్చినా తీసుకుంటాం. మా ప్రకటన చూశాక మద్దతిచ్చేందుకు చాలా పార్టీలు స్వచ్ఛందంగానే ముందుకొచ్చాయి. పవన్ కల్యాణ్ లోకేష్‌పై చేసిన అవినీతి ఆరోపణలను ఖండిస్తున్నా. లోకేష్‌కి హెరిటేజ్‌లో ఏటా రూ.100 కోట్ల లాభాలొస్తున్నాయి. రూ.35 కోట్లు పన్నులు కట్టినా, మిగతా రూ.65 కోట్లతో హాయిగా వ్యాపారం చేసుకోవచ్చు కదా? ఎందుకింత కష్టపడాలి? లోకేష్ చిన్నప్పుడు రాత్రి ఆలస్యంగా ఇంటికి వెళ్లాకయినా వాడిని చూసేవాడిని. ఇప్పుడు లోకేష్‌కి శని, ఆదివారాల్లో తప్ప తన కొడుకును చూసుకునే పరిస్థితి లేదు. పవన్‌కల్యాణ్ కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.75 వేల కోట్ల నిధులిమ్మని అడగకుండా నిజనిర్ధారణ కమిటీ వేయడం నా మీద నమ్మకం లేదనే కదా? గుంటూరులో అతిసారంతో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇచ్చినా ఇంకా రాజకీయం ఎందుకు' అన్నారు. భాజపా నేత దత్తాత్రేయ సమక్షంలో పవన్ కల్యాణ్‌తో గవర్నర్ మంతనాలు జరిపారని, పవన్ ప్రసంగం వెనుక ఇది కూడా ఒక కారణమని వస్తున్న వార్తల్లో నిజమెంత? అని విలేకర్లు ప్రశ్నించగా దానిపై తాను ఇప్పుడేమీ మాట్లాడనని చంద్రబాబు అన్నారు. ప్రజల్ని మేనేజ్ చేయలేరన్నారు.



శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న తెదేపా ఎంపీలు

అవిశ్వాస బాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టు.. ఎంపీలతో రాజీనామా చేయించు.. నీ ద్వారానే హోదా వచ్చేలా చేస్తామంటూ జగన్‌తోనూ.. ఆమరణ దీక్ష చేయి.. నీ ద్వారానే హోదా వచ్చేలా చేస్తామంటూ పవన్‌తోనూ భాజపా నాటకాలాడుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా మహాకుట్రను పన్నుతోంది' అంటూ ధ్వజమెత్తారు. ఎన్డీయే నుంచి వైదొలుగుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమిత్‌షాకు లేఖ ద్వారా తెలపబోతున్నట్లు వివరించారు. 'వైకాపాకు సహకరిస్తానని పవన్ చెప్పినట్లు వైకాపా ఎంపీ వరప్రసాద్ ప్రకటిస్తున్నారు. ఇంతకన్నా కుట్రకు సాక్ష్యం ఏం కావాలి. ప్రధానమంత్రి కార్యాలయంలో ఏ1, ఏ2 నిందితులు ప్రదక్షిణలు చేస్తున్నారు. నీరవ్ మోడి లాంటి నిందితులు దేశం దాటిపోతున్నారు. విజయసాయిరెడ్డిలాంటి వాళ్లు పీఎంవోలో తిరుగుతున్నారు. గాలి జనార్దన్‌రెడ్డి లాంటి వాళ్లను వదిలిపెడుతున్నారు. దీని ద్వారా ప్రజలకు ఏం సంకేతాలు పంపిస్తున్నారు' అంటూ కేంద్రం తీరుపై మండిపడ్డారు.

ఎందుకీ నాటకాలు?

'ప్రత్యేక హోదా ఇవ్వవద్దని 14వ ఆర్థిక సంఘం చెప్పినట్లు మనతో అన్నారు. ఇప్పుడు ఆర్థిక సంఘం హోదా ఇవ్వవద్దని చెప్పనేలేదని కేంద్ర మంత్రి ఇంద్రజిత్ ప్రకటించారు. ఎందుకీ నాటకం' అంటూ చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దిల్లీలో రాజకీయ వేడి..

తెదేపా ప్రకటనతో దిల్లీలో అకస్మాత్తుగా రాజకీయాలు రాజుకున్నాయి. తెదేపా, వైకాపా ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలను లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సభలో ప్రస్తావించారు. అప్పటికే తెరాస, అన్నాడీఎంకే సభ్యులు వేరువేరు అంశాలపై వెల్‌లో నినాదాలు చేస్తున్నారు. 'కేంద్ర మంత్రివర్గంపై తమకు విశ్వాసం లేదంటూ వైవీ సుబ్బారెడ్డి, తోట నరసింహం అవిశ్వాస తీర్మాన నోటీసులు ఇచ్చారు. సభ సజావుగా లేకపోతే 50 మంది సభ్యులను లెక్కించడం వీలుకాదు. అందువల్ల వెల్‌లో నిలబడ్డ వారంతా సీట్ల వద్దకు వెళ్లి తమకు కేటాయించిన చోట నిల్చోవాలి. అప్పుడే అవిశ్వాస తీర్మానాన్ని అనుమతించాలా? లేదా? అన్నది నిర్ధరించడానికి వీలవుతుంది' అని స్పీకర్ సుమిత్రా మహాజన్ విజ్ఞప్తి చేశారు. సభ్యులు వెనక్కు తగ్గకపోవడంతో సభను సోమవారానికి వాయిదా వేశారు. సభ వాయిదాపడిన వెంటనే ఇరు పార్టీలూ మళ్లీ అవిశ్వాస తీర్మానం నోటీసులు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు అందజేశాయి. శుక్రవారం 16 మంది సొంతపార్టీల ఎంపీల సంతకాలతోనే నోటీసు ఇచ్చిన తెదేపా.. సోమవారానికల్లా అవిశ్వాసం చర్చకు చేపట్టడానికి అవసరమైన 54 మంది సంతకాల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఎన్డీయే నుంచి తెదేపా బయటికిరావడాన్ని ఎన్డీయేతర పక్షాలన్నీ స్వాగతించాయి. కాంగ్రెస్ కూడా మద్దతు పలికింది. 'తొలి నుంచీ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతున్నాం. అవిశ్వాసంపై చర్చ జరిగినప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం. దీనికి మద్దతు కూడగట్టడానికి చాలామందితో మాట్లాడుతున్నాం' అని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. తెదేపా అవిశ్వాస తీర్మానంపై ఎంఐఎం సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ సంతకం చేశారు.

ఎన్డీయే నుంచి తెదేపా బయటికి రావడంపై తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ హర్షం వ్యక్తంచేసి మద్దతు పలికారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమారుడు తేజశ్వీ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, అసోంకు చెందిన ఏఐయూడీఎఫ్ అధ్యక్షుడు బద్రుద్దీన్ అజ్మల్ మద్దతు ప్రకటించారు.

లోక్‌సభలో బలాబలాలు

ఎన్డీయే	
భాజపా	274
శిరోమణి అకాళీదళ్	4
లోక్‌జనశక్తి	6
ఆర్ఎల్ఎస్‌పీ	3
జేడీయూ	2
అప్నాదళ్	2
పీడీపీ	1
ఎన్‌పీపీ	1
మొత్తం	**293**
శివసేన	18
మొత్తం కలిపితే	**311**
ప్రస్తుత సభ్యుల సంఖ్య (స్పీకర్‌ను మినహాయించి)	**539**
ఖాళీలు-	5
ప్రభుత్వం గెలవడానికి కావాల్సిన సంఖ్య-	271

అవిశ్వాసానికి మద్దతిచ్చే పార్టీలు

కాంగ్రెస్	48
తృణమూల్ కాంగ్రెస్	34
తెలుగుదేశం	16
సీపీఎం	9
వైకాపా	9
సమాజ్‌వాదీ	7
ఎన్‌సీపీ	6
ఆప్	4
ఆర్‌జేడీ	4
ఏఐయూడీఎఫ్	3
ఐఎన్ఎల్‌డీ	2
ముస్లింలీగ్	2
జేఎంఎం	2
ఎంఐఎం	1
సీపీఐ	1
జేఅండ్‌కే ఎన్‌సీ	1
కేరళకాంగ్రెస్(ఎం)	1
ఆర్ఎస్‌పీ	1
మొత్తం	**151**

ఇందులో కొన్ని అవిశ్వాసానికి అధికారికంగా ఇప్పటికే మద్దతు ప్రకటించాయి. మరికొన్ని ప్రకటించాల్సి ఉంది. విపక్షాల్లో సంఖ్యాపరంగా మూడోస్థానంలో ఉన్న అన్నాడీఎంకే ప్రభుత్వానికి అండగా నిలవాలని నిర్ణయించింది. 20 స్థానాలున్న బిజూ జనతాదళ్, 18 స్థానాలున్న శివసేన, 11 స్థానాలున్న తెరాసలు ప్రస్తుతానికి స్పష్టమైన అభిప్రాయాన్ని చెప్పలేదు. ఇవి అవిశ్వాసానికి మద్దతుగా నిలవాలని నిర్ణయిస్తే విపక్షాల సంఖ్యా బలం మరింత పెరుగుతుంది.

పార్టీలో చర్చించాక నిర్ణయం : తెరాస

తెదేపా తీర్మానంపై తమ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాకరే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని శివసేన నేతలు భావిస్తున్నారు. తెరాస కూడా రాష్ట్ర పార్టీలో చర్చించి నిర్ణయాన్ని ప్రకటిస్తుందని కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ వెల్లడించారు. కొంతకాలం వేచి చూస్తామని జేడీఎస్ జాతీయ అధ్యక్షుడు హెచ్.డి.దేవేగౌడ తెలిపారు. మరోవైపు తెదేపా అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వరాదని అన్నాడీఎంకే నిర్ణయించింది.

సీసాలో గరళం

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా కనిపిస్తున్న మూలకమని పరిశోధకులు తెలిపారు. సీసాల్లో గుర్తించిన మొత్తం ప్లాస్టిక్ రేణువుల్లో 54 శాతం 'పాలీప్రొపైలీన్'లేనని స్పష్టం చేశారు. రెండో స్థానంలో నైలాన్ (16 శాతం) ఉందని తెలిపారు. పాలీఇథిలీన్ టెరెఫ్తాలేట్ (పీఈటీ) కణాలూ తాగునీటిలో ఉంటున్నాయని పేర్కొన్నారు. సగటున లీటరు నీటికి 10.4 సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు కలుస్తున్నట్లు వెల్లడించారు. చెన్నైలో సేకరించిన ఓ బిస్లెరీ సీసాలో లీటరు నీటిలో 5 వేలకుపైగా సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు కనిపించాయని చెప్పారు. కొన్ని నమూనాల్లో లీటరు నీటికి 10 వేల కంటే ఎక్కువ ప్లాస్టిక్ కణాలు బయటపడ్డాయని తెలిపారు. ప్యాకేజింగ్ ప్రక్రియలో ఎక్కువగా కాలుష్య రేణువుల నీటిలోకి చేరుకుంటున్నాయని వివరించారు.

గతంలోనూ..

మంచినీటి సీసాల్లోని నీటి సురక్షితత్వాన్ని గతంలోనూ పలు అధ్యయనాలు ప్రశ్నించాయి. ముంబయిలోని మంచినీటి సీసాల్లో క్యాన్సర్ కారకాలుంటున్నట్లు బాబా అణు పరిశోధన కేంద్రం(బార్క్) పరిశోధకులు 2015లో ఓ అధ్యయనంలో హెచ్చరించారు. నాడు 18 బ్రాండ్లకు చెందిన 90 నమూనాలను పరిశోధకులు పరిశీలించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) అనుమతించిన పరిమితి కంటే ఎక్కువగా స్థాయిలో బ్రోమేట్లు నీటి నమూనాల్లో ఉన్నట్లు గుర్తించారు. భారత్‌లో మంచినీటి సీసాల విక్రయం ద్వారా 2016లో రూ.7,040 కోట్ల వ్యాపారం జరిగింది.

3 పంటలకే ప్రాధాన్యం!

(మొదటి పేజీ తరువాయి)

కలిపి మొత్తం 49.38 లక్షల మంది రైతులకు పంటరుణాలిస్తామని, అందులో 32.17 లక్షల మంది రైతులు వరి, పత్తి, మక్క వేస్తారని వారికే రూ.25,812 కోట్లు ఇస్తున్నారు.

ఇంకెప్పుడిస్తారు..!?

ప్రస్తుత యాసంగి సీజన్‌లో రూ.17 వేల కోట్ల పంటరుణాలను ఇవ్వాల్సి ఉండగా, గత నెల చివరినాటికి రూ.7,500 కోట్ల వరకే ఇచ్చినట్లు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే కొన్ని పంటలు కోతకొచ్చి మార్కెట్లకు సైతం వచ్చాయి. కానీ బ్యాంకులు సరిగా రుణాలే ఇవ్వలేదు. గత వానాకాలం(ఖరీఫ్) సీజన్‌లో సైతం జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో రూ.23,851 కోట్లను పంటరుణాలుగా ఇవ్వాల్సి ఉండగా సెప్టెంబరు చివరినాటికి అందులో రూ.2,025 కోట్లు అసలు ఇవ్వనే లేదని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. వ్యవసాయ రంగానికి మౌలిక సదుపాయాలు, ఇతర పెట్టుబడులకు ఇచ్చే దీర్ఘకాలిక రుణాలను సైతం రూ.10,715 కోట్లకు గాను కేవలం రూ.3,516 కోట్లే బ్యాంకులిచ్చాయి. దీని వల్ల రైతులు ప్రైవేటు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు.

తెలంగాణ అభివృద్ధే మా అజెండా

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అనంతరం సభ ప్రారంభంకాగానే వెల్‌లోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై తెదేపా, వైకాపాలు అవిశ్వాస తీర్మానంపై నోటీసులు ఇచ్చారని ఎవరి సీట్ల వద్దకు వారు వెళ్లాలని సభాపతి సుమిత్రా మహాజన్ సూచించినప్పటికీ తెలంగాణ ఎంపీలు వెల్‌లో తమ నిరసన కొనసాగించారు. సభ వాయిదా పడే వరకు నినాదాలు చేస్తూనే ఉన్నారు. అనంతరం జితేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధే అజెండాగా ఎంపీలందరూ కృషి చేస్తున్నామన్నారు. అవిశ్వాసానికి మద్దతు ఇవ్వడం కన్నా తెలంగాణ ప్రయోజనాలపైనే ఎక్కువ దృష్టి సారిస్తామన్నారు. వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేయడంపై కేంద్ర వ్యవసాయ మంత్రి రాధామోహన్‌సింగ్‌ను కలిసినట్లు చెప్పారు. దీని వల్ల కోట్లాది రూపాయిలు వృథా కాకుండా చూడొచ్చని తెలుపగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని జితేందర్‌రెడ్డి తెలిపారు.

రుతు పవనాలు సానుకూలమే!

(మొదటి పేజీ తరువాయి)

కాలానికి ఇదే పరిస్థితి ఉండవచ్చని అంచనా వేసింది. వాతావరణంలో ఎల్‌నినో చూపించే ప్రభావానికి వ్యతిరేకంగా లానినా పరిస్థితులుంటాయి. పసిఫిక్ మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎల్‌నినో ఉంటే వేడిమిని పెంచుతుంది. అవే ప్రాంతాల్లో లానినా పరిస్థితిని చల్లబరుస్తుంది. ఈ క్రమంలో రుతుపవనాలు అనుకూలంగా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నట్లు ఐఎండీ (పుణే) విశ్లేషణ బృందానికి చెందిన ఏ.కె.శ్రీవాస్తవ తెలిపారు. హిందూ మహాసముద్ర భూమధ్య రేఖా ప్రాంతంలో తటస్థ పరిస్థితులు.. ఐఓడీ సానుకూలంగా ఉండటం వంటివి మంచి పరిణామాలుగా వెల్లడించారు. అయితే రుతుపవనాలను ఇవొక్కటే కాకుండా అనేక అంశాలు ప్రభావితం చేస్తాయని.. దీంతో కచ్చితమైన సమాచారం ఇప్పుడే చెప్పలేమని పేర్కొన్నారు.

తగ్గని బాల్య వివాహాలు లైంగిక వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారులు ఉంటే.. 13.98 లక్షల మంది వితంతువులే. వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న వారు 13.38 లక్షల మంది ఉన్నారు. వితంతు లబ్ధిదారులు హైదరాబాద్‌లో అత్యధికంగా 89 వేల మంది ఉండగా, రంగారెడ్డిలో 75 వేలు, నల్గొండలో 74 వేల మంది ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

- ఖనిజ సంపదలో బొగ్గు ఉత్పత్తి అత్యధికంగా ఉంది. తెలంగాణలో 6.08 కోట్ల టన్నుల బొగ్గును తవ్వితీశారు. ఈ సంపద విలువ దాదాపు రూ.8914 కోట్లు ఉంటుందని అంచనా. తవ్వితీసిన ఖనిజం విలువ ఆధారంగా రంగుల గ్రానైట్, బ్లాక్ గ్రానైట్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

CLAT-2018 (Common Law Admission Test) Eligibility: Intermediate (10+2) New Intensive Batch Starts on 19-3-18 (Monday) IACE 9700077833

JLM 12 DAYS PROGRAMME ప్రొ॥ జయశంకర్

CRASH COURSE FOR NEET / IIT-JEE (MAINS) EAMCET DIET CET (T T C) RAMAIAH Educational Academy

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ New Batch : 19-3-18@9AM Paper-II Spl. Batch by మధుబాబు, జానిరెడ్డి, వేణు Gurukul-17 PGT యందు 3 సబ్జెక్టుల్లో స్టేట్ 1st ర్యాంక్స్ మరియు 75% పోస్టులు బాసర అభ్యర్థులవే బాసర ఇన్‌స్టిట్యూట్ Opp: వెంకటాద్రి థియేటర్, దిల్‌సుఖ్‌నగర్, HYD. 7674883883

స్పీకర్ అధికార వినియోగం చట్టవిరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

లేవన్నారు. నియోజకవర్గ స్థానాలను ఖాళీగా ప్రకటిస్తూ నోటిపై చేశారన్నారు. ఈ విషయాన్ని మీడియాకు లీకులిస్తున్నారని, ఎన్నికల కమిషన్‌కు నివేదించారని ఇప్పటివరకు తమకు సమాచారం అందలేదని చెప్పారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా, పరిధిని దాటి తీసుకున్న నిర్ణయంపై కోర్టులు జోక్యం చేసుకోవచ్చని, దీనికి సంబంధించిన తీర్పులను ప్రస్తావించారు.

చట్టసభల్లోనే ప్రాథమిక హక్కులకు దిక్కులేదు

చట్టాలు చేసే సభలోనే పిటిషనర్ల ప్రాథమిక హక్కులకు దిక్కులేదని న్యాయవాది మాట్లాడారు. సభలో సభ్యుల ప్రవర్తనపై అభ్యంతరాలుంటే ప్రివిలైజ్ కమిటీ ముందు పెట్టి చర్చించి నోటీసులు ఇచ్చి, సభ్యుల వివరణ తీసుకున్నాక నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఇక్కడ అంతా ఏకపక్షంగా జరిగిందని చెప్పారు. సభలో ఒక సభ్యుడిని మరో సభ్యుడు కత్తితో పొడిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలిగానీ, తానే శిక్ష విధిస్తానని స్పీకరు అనడం కుదరదన్నారు. ఒకవేళ కోమటిరెడ్డి హెడ్‌ఫోన్ విసిరారన్న కారణంగా చర్య తీసుకుంటే మౌనంగా ఉన్న సంపత్‌కుమార్‌పై ఎందుకు చర్య తీసుకున్నారని, ఒకరు చేసిన దానికి అందరినీ సస్పెండ్ చేయడం ఎంతవరకు సబబన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ ఇక్కడ ఇద్దరు మాత్రమే ఉన్నారని వారికే పరిమితం కావాలని సూచించారు. బహిష్కరణ కూడా ఆ సెషన్ పూర్తయ్యేదాకా మాత్రమే ఉంటుందని, దీనికి సంబంధించి పలు తీర్పులున్నాయని న్యాయవాది చెప్పారు. ఈ సంఘటన అనంతరం కూడా మండలి ఛైర్మన్ ఉల్లాసంగా గవర్నరుతో మాట్లాడుతూనే ఉన్నారని, కారు దాకా వచ్చి వీడ్కోలు పలికారన్నారు. అనంతరం హెడ్‌ఫోన్ విసరడం వల్ల ఎడుమకన్నుకు గాయమైందని పేర్కొన్నారని, అయితే కుడి కన్నుకు కట్టుతో వచ్చారన్నారు. నోటీసులు ఇవ్వకుండా సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను కొట్టివేయాలని అభ్యర్థించారు. పిటిషనర్ల తరపున వాదనలు పూర్తికాగా, ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ వాదనల నిమిత్తం విచారణను న్యాయమూర్తి సోమవారానికి వాయిదా వేశారు.

శ్రీశైలంలో పడిపోతున్న నీటిమట్టం

(మొదటి పేజీ తరువాయి)

మీద ఆధారపడిన ప్రాజెక్టులకు తీసుకొన్నారు. శ్రీశైలం నుంచి అత్యధికంగా పోతిరెడ్డిపాడు ద్వారా 91.218 టీఎంసీలను మళ్లించారు. ఈ నీటిని రాయలసీమ ప్రాజెక్టులతోపాటు పెన్నా నదిపై ఉన్న సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు తీసుకెళ్లారు. హంద్రీనీవాకు 31.13 టీఎంసీల వినియోగం జరిగింది. తెలంగాణలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 25 టీఎంసీలు వినియోగించారు. జూరాల నుంచి భీమాకు 10.427, నెట్టెంపాడుకు 6.382, కోయిల్‌సాగర్‌కు 2.735 టీఎంసీల నీటిని పంపారు. నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్ తాగునీరు, ఏఎంఆర్‌పీకి 28.22 టీఎంసీల నీరు వాడుకున్నారు. సాగర్ కుడికాలువకు 81.179 టీఎంసీలు, ఎడమకాలువకు 44.4 టీఎంసీల వినియోగం జరిగింది. కృష్ణా డెల్టాకు 55.73 టీఎంసీలు విడుదల చేశారు. మొత్తంగా చూస్తే తెలంగాణ 155.127 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్ 333.4 టీఎంసీలు వినియోగించుకొన్నట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి.

భిక్షాటన చేస్తున్న సంచారజాతులను ఉపకులాలుగా గుర్తించాలి

- ముఖ్యమంత్రికి చాడ లేఖ

ఈనాడు, హైదరాబాద్: సంచార జాతుల్లో ఇప్పటికీ దాదాపు 30 ఉపకులాలకు గుర్తింపు ఇవ్వలేదని, వీరిలో భిక్షాటన చేస్తూ జీవనోపాధి పొందుతున్న వారూ ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ విషయంపై ఎంబీసీ, బీసీ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని, మొత్తం ఎన్ని ఉపకులాలు ఇంకా గుర్తింపునకు నోచుకోలేదో విశ్లేషించాలని ఆయన కోరారు. సంచార జాతుల్లో భిక్షాటన చేస్తున్నవారిని ఉపకులాలుగా గుర్తించాలని, చట్టబద్ధత కల్పించి వారి భవిష్యత్‌కు పాటుపడాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు శుక్రవారం చాడ లేఖ రాశారు.

వ్యవసాయ రంగంలోకి సింగరేణి!

- ఉపరితల గనుల మట్టి నమూనాల సేకరణ
- ఇక్రిశాట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

శ్రీరాంపూర్(మంచిర్యాల), న్యూస్‌టుడే: సింగరేణి ఉన్నతాధికారులకు ఒక వినూత్న ఆలోచన వచ్చింది. ఇది కార్యరూపం దాలిస్తే సింగరేణి వ్యవసాయ రంగంలోనూ అడుగుపెట్టనుంది. సంస్థ 17 ఉపరితల గనుల ద్వారా బొగ్గును ఉత్పత్తి చేస్తోంది. ఈ క్రమంలో బొగ్గుపొరలపై ఉన్న మట్టి(ఓవర్ బర్డెన్)ని వెలికితీసి ఉపరితలంలో గుట్టలుగా పోస్తోంది. పెద్ద ఎత్తున పోగైన మట్టిపై మొక్కలు నాటిన సింగరేణి ఇప్పుడు వినూత్నంగా వ్యవసాయం చేయాలనే ఆలోచనకు వచ్చింది. ఓవర్‌బర్డెన్‌పై ఎలాంటి వ్యవసాయ పంటలు పండించడానికి అవకాశం ఉంటుందనే కోణంలో యాజమాన్యం ప్రముఖ వ్యవసాయ పరిశోధన సంస్థ 'ఇక్రిశాట్'కు చెందిన అధికారులతో మట్టినమూనాలు సేకరిస్తోంది. సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు, ప్లానింగ్) బి.భాస్కర్‌రావు పర్యవేక్షణలో శుక్రవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఉపరితల గనిని ఇక్రిశాట్ అధికారులు పరిశీలించి మట్టి నమూనాలను సేకరించారు. ఉపరితల గనుల ద్వారా ఏర్పడిన డంపుయార్డులను ఉపయోగంలోకి తేవడానికి యాజమాన్యం కృత నిశ్చయంతో ఉందని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎస్‌డీ ఎం సుభాని తెలిపారు. గనుల ప్రాంతంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను ఉపయోగించుకుని పెద్ద ఎత్తున సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేసే ప్రణాళికలు రూపొందిస్తున్న యాజమాన్యం, ఇప్పుడు ఓబీ డంపు యార్డులపై అనువైన వ్యవసాయ పంటలు పండించడానికి ఉన్న అవకాశాలనూ పరిశీలిస్తోందని వివరించారు. ఇక్రిశాట్ నివేదిక ఆధారంగా పంటల నిర్ణయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భాస్కర్‌రావుతోపాటు, జీఎం సుభాని, ఉపరితల గని ప్రాజెక్టు అధికారి శీలం కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

చైనాలో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

బీజింగ్: చైనాలో షీ జిన్‌పింగ్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. అధ్యక్ష పదవిని రెండు సార్లకు మించి చేపట్టకుండా ఉన్న పరిమితిని ఎత్తివేసి.. జీవితకాలం ఆ పదవిలో కొనసాగేందుకు ఇటీవల ఆయన మార్గం సుగమం చేసుకున్న సంగతి తెలిసిందే. మావో జెడాంగ్ తర్వాత ఆ స్థాయిలో అధికారాలను జిన్‌పింగ్ అందుకున్నారు. నూతన ప్రభుత్వ కూర్పును శనివారం చైనా ప్రకటించనుంది. లీ కెఖియాంగ్ ప్రధాని పదవి మినహా.. కేబినెట్‌లోని అన్ని శాఖలు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ బాధ్యతలను కొత్తవారు చేపట్టనున్నారు. ఉపాధ్యక్షుడి పదవీకాలంపై పరిమితిని కూడా తొలగించిన నేపథ్యంలో.. దీన్ని ఎవరికి అప్పగించనున్నారన్నదానిపై ఆసక్తి నెలకొంది. జిన్‌పింగ్ హయాంలో భారీ స్థాయి అవినీతి నిర్మూలన కార్యక్రమానికి నేతృత్వం వహించిన ఆయన సన్నిహితుడు వాంగ్ ఖిషాన్ ఉపాధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత వార్షిక పార్లమెంటు సమావేశాల సందర్భంగా చైనా అధికారిక మీడియా కూడా వాంగ్‌కు ఎక్కువగానే ప్రచారం కల్పించింది. విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలకమైన స్టేట్ కౌన్సిలర్ పదవి చేపట్టే అవకాశముంది. భారత్-చైనా సరిహద్దు చర్చల్లో చైనా ప్రత్యేక ప్రతినిధిగా స్టేట్ కౌన్సిలర్ పాల్గొంటారు.

విడాకులు కోరుతూ ట్రంప్ కోడలు దరఖాస్తు

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోడలు వనెసా హేడన్ (40) తన భర్త ట్రంప్ జూనియర్ నుంచి విడాకులు కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈమేరకు మన్‌హట్టన్ కోర్టులో ఆమె గురువారం దరఖాస్తు చేసినట్లు ఓ వార్తాసంస్థ తెలిపింది. మోడల్‌గా పనిచేసిన వనెసాను తొలిసారి 2003లో ఓ ఫ్యాషన్ షోలో తన తండ్రి పరిచయం చేసిన సందర్భంగా ట్రంప్ జూనియర్ కలిశారు. అనంతరం 2005లో వారికి వివాహమైంది. 12 ఏళ్ల తర్వాత తాము వేర్వేరు మార్గాల్లో పయనించడానికి సిద్ధమైనట్లు ఆ జంట ఓ సంయుక్త ప్రకటనలో తెలిపింది. తమకు ఒకరంటే ఒకరికి ఎంతో గౌరవమని.. అలాగే తమ కుటుంబాలనూ గౌరవిస్తామని పేర్కొన్నారు.

తమకు ఐదుగురు పిల్లలని.. ఇక వారే తమకు ప్రాధాన్యమని ప్రకటనలో తెలిపారు. డొనాల్డ్ ట్రంప్‌నకు మూడు వివాహాలు జరగ్గా. ఆయన ఐదుగురు పిల్లల్లో జూనియర్ పెద్దవాడు. తండ్రి అమెరికా అధ్యక్షుడైన అనంతరం ట్రంప్ ఆర్గనైజేషన్‌ను తన సోదరుడు ఎరిక్‌తో కలిసి జూనియర్ చూసుకుంటున్నారు.

గ్రహం అనుగ్రహం

17-3-2018 శనివారం

శ్రీ హేవళంబి నామ సం॥రం॥ ఉత్తరాయణం
శిశిర రుతువు; ఫాల్గుణ మాసం; బహుళ పక్షం
అమావాస్య: సా. 6-18 తదుపరి చైత్రశుక్లపక్ష పాడ్యమి
పూర్వాభాద్ర నక్షత్రం: రా. 7-30 తదుపరి ఉత్తరాభాద్ర
అమృత ఘడియలు: ఉ. 11-06 నుంచి 12-47 వరకు
వర్జ్యం: తె. 5-22 నుంచి
దుర్ముహూర్తం: ఉ. 6-10 నుంచి 7-45 వరకు
రాహుకాలం: ఉ. 9-00 నుంచి 10-30 వరకు
సూర్యోదయం: ఉ.6-12; సూర్యాస్తమయం: సా.6-06

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
కడప	38.0	26.0
ఖమ్మం	37.0	20.0
ఆదిలాబాద్	36.3	16.0
సూర్యాపేట	35.0	24.0
మహబూబ్‌నగర్	33.5	26.5
కరీంనగర్	32.0	21.0
హైదరాబాద్	30.0	24.5
హన్మకొండ	30.0	20.0
రామగుండం	29.2	26.0
నిజామాబాద్	28.0	25.0
తిరుపతి	27.6	25.2

తలసరి అప్పు రూ.51,496

- **బడ్జెట్ బయటి అప్పుల్ని కలిపితే మరింత భారం**
- **రూ.1.80 లక్షల కోట్లకు చేరనున్న తెలంగాణ అప్పులు**

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో అప్పులు, వడ్డీల భారాలు క్రమేణా పెరుగుతున్నాయి. తాజా బడ్జెట్‌లోని అంచనాల ప్రకారం తలసరి అప్పు రూ.51,496కు చేరుతుంది. బడ్జెట్‌తో సంబంధం లేకుండా కార్పొరేషన్ల ద్వారా తెస్తున్న అప్పులను కలిపితే ఇది మరింతగా ఉంటుంది. రాష్ట్ర అప్పులు ప్రస్తుతం రూ.1.51 లక్షల కోట్లు కాగా.. కొత్త బడ్జెట్ కోసం మరో రూ.29కోట్ల నికర అప్పులను ప్రభుత్వం తేనుంది. దీంతో 2019 మార్చినాటికి రుణ భారం రూ.1.80లక్షల కోట్లకు చేరుతుంది. రాష్ట్ర అప్పు భారీగా కనిపిస్తున్నప్పటికీ అది ద్రవ్య బాధ్యత, బడ్జెట్ నిర్వహణ(ఎఫ్‌ఆర్‌బీఎం) చట్టంలో నిర్దేశించిన గరిష్ఠ పరిమితి కంటే తక్కువగానే ఉండడం గమనార్హం.

రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టానుసారంగా అప్పులను తెచ్చుకోవటానికి వీలులేకుండా ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం ఆంక్షలను విధిస్తోంది. దీంతో తెలంగాణ సర్కారు ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాల కోసం రుణాలను ఎఫ్‌ఆర్‌బీఎం చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా బడ్జెట్ ద్వారా తెస్తూనే కార్పొరేషన్ల ద్వారానూ సేకరిస్తోంది. బడ్జెట్‌లో చూపించే అప్పులనే తీసుకుంటే అవి 2018 మార్చి నాటికి రూ.1.51 కోట్లకు చేరుకొంది. రాష్ట్రంలోని 3.50 కోట్ల జనాభాకు ఈ మొత్తాన్ని విభజిస్తే తలసరి అప్పు ప్రస్తుతం రూ.43,180గా తేలుతుంది. కొత్త బడ్జెట్‌లో తెచ్చే అప్పును కూడా కలిపి లెక్కిస్తే 2019 మార్చి నాటికి తలసరి అప్పు రూ.51,496 అవుతుంది. ప్రభుత్వం.. మిషన్ భగీరథ, రెండు పడకగదుల ఇళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టులకు వివిధ కార్పొరేషన్ల ద్వారా అప్పులను తెచ్చి ఖర్చుపెడుతుండటం తెలిసిందే. ఇప్పటివరకు ఇలా తెచ్చిన రూ.41,539 కోట్లకు ప్రభుత్వం హామీగా నిలిచింది. ఇలాంటి హామీలు ప్రభుత్వానికి ద్రవ్య బాధ్యతలుగానే పరిగణిస్తారు.

తలసరి వడ్డీ రూ. 3,340కి చేరిక: అప్పులతోపాటుగా వడ్డీల భారమూ పెరుగుతోంది. బడ్జెట్ బయట తెచ్చే అప్పులకు కూడా వడ్డీలను బడ్జెట్ నుంచే చెల్లించాల్సి ఉంటుంది కనుక వడ్డీల మోత మోగుతూనే ఉంది. కొత్త బడ్జెట్‌లో వడ్డీలకు రూ.11,691 కోట్లను(తలసరి 3,340) చూపించగా 2016-17లో వడ్డీల రూపేణా రూ.8,609 కోట్లు(తలసరి 2,459) ఖర్చయింది.

జీఎస్‌డీపీలో 21.39 శాతం: ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం ప్రకారం అప్పులు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 25శాతం లోపుగా ఉండాలి. ప్రస్తుత 2017-18లో ఇవి 20.63 శాతంగా తేలగా 2018-19లో 21.39గా ఉంటాయని ప్రభుత్వం తన తాజా ద్రవ్యవిధాన పత్రంలో వెల్లడించింది. ఇలా చట్ట పరిమితి కంటే తక్కువగా ఉన్నందునే రుణాలను భరించే సామర్థ్యం రాష్ట్రానికి ఉన్నట్టుగా అధికారులు చెబుతున్నారు.

ఇంతవరకు తెచ్చిన అప్పులు ఇలా.. (రూ.కోట్లలో)

బాండ్ల అమ్మకాలు	1,11,535
కేంద్రం నుంచి	9,010
ప్రత్యేక సెక్యూరిటీలు	9,867
బ్యాంకులు, ఇతర సంస్థలు	13,742
పీఎఫ్, బీమాఫండ్‌లు	6,976
మొత్తం	1,51,133

బడ్జెట్‌లో అప్పులు పెరుగుతున్న తీరు ఇదీ (రూ.కోట్లలో)

సంవత్సరం	అప్పు	జీఎస్‌డీపీలో శాతం
2015–16	93,115	16.18
2016–17	1,27,829	19.54
2017–18	1,51,133	20.63
2018–19	1,80,288	21.39

సంపన్న దేశ నిర్మాణానికి కలిసి పనిచేయాలి

- **గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్**

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: సంపన్న దేశ నిర్మాణానికి ప్రభుత్వంతో పరిశ్రమలు కలిసి పనిచేయాలని గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ అన్నారు. తెలంగాణ సీఐఐ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో 'తెలంగాణ పునర్నిర్మాణంలో పోటీతత్వం, సామరస్యం, పాలనల పాత్ర' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ సామరస్యాన్ని పెంపొందించడంలో ప్రతిపౌరుడూ కీలక పాత్ర పోషించాలన్నారు. సామాన్య ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, తాగునీటి, గృహవసతి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధి కల్పన, ఆర్థికాభివృద్ధిలో కీలకమైన పరిశ్రమలు ప్రజలకు మెరుగైన సదుపాయాలు సమకూర్చేందుకు ప్రభుత్వంతో కలిసి రావాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కాలుష్య రహితంగా మార్చేందుకు అవసరమైన ఆలోచనలతో పరిశ్రమల వ్యవస్థాపకులు ముందుకు రావాలన్నారు. ఈ విషయంలో మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కే జోషి మాట్లాడుతూ రాష్ట్ర పారిశ్రామిక విధానం సానుకూల ఫలితాలిస్తోందన్నారు. అదే రాష్ట్రాన్ని చాలా విషయాల్లో తొలిస్థానంలో నిలిచేలా చేసిందని చెప్పారు. పరిశ్రమల విధానాలు, ఇతర విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన సీఐఐకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలువురికి హరిత హారం పురస్కారాలు ప్రదానం చేశారు. పారిశ్రమలు, వాణిజ్యశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, ఐపీఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్, అనితారాజన్, రాజన్న, దినేష్ పాల్గొన్నారు.

కర్ణాటకలో మూడు ఏనుగులు మృతి

మడికెరి, న్యూస్‌టుడే: కర్ణాటకలోని నాగరహొళె అభయారణ్యం అంచుల్లోని కాఫీతోటల్లో మూడు ఏనుగులు గురువారం మృతి చెందాయి. కొడగు జిల్లాలోని విరాజ్‌పేట తాలూకా కుట్టబెళె సమీపంలోని నాల్కేరి కాఫీ ఎస్టేట్ వద్ద తల్లి ఏనుగు పిల్లపై పడడంతో రెండూ మృతి చెందాయి. పిల్ల ఏనుగు వయసు ఆరు నెలలని అంచనా. తల్లి ఏనుగుకు 35 ఏళ్ల వయసు ఉంటుందని భావిస్తున్నారు. ఏనుగు వెనుక భాగంలో దీర్ఘకాలంగా పుండు ఉన్నట్లు తెలిసింది. మరో సంఘటనలో ఇక్కడికి సమీపంలోనే నీటిని తాగేందుకు వచ్చిన ఏనుగు మడుగులో ఇరుక్కుని మృతి చెందినట్లు స్థానిక అటవీ అధికారులు తెలిపారు.



పెరుగుతున్న పూచీకత్తు రుణాలు

- **రూ.38,752 కోట్లకు చేరిక**
- **మిషన్ భగీరథకు అత్యధికం**
- **ఈ ఏడాది కొత్త కార్పొరేషన్లకూ ఈ నిధులు**
- **రూ.80 వేల కోట్ల వరకు అవకాశం ఉంటుందన్న ఆర్థికశాఖ వర్గాలు**

ఈనాడు – హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ వెలుపల వివిధ కార్పొరేషన్ల ద్వారా సమకూర్చుకుంటున్న రుణాల పరిమాణం పెరుగుతోంది. ప్రభుత్వ పూచీకత్తుతో తీసుకున్న రుణాలు ఈ ఏడాది జనవరి ఆఖరు నాటికి రూ.38,752 కోట్లకు చేరాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటికి రాష్ట్ర పూచీకత్తు రుణం రూ.16,876 కోట్లు కాగా నాలుగేళ్లలో మరో రూ.21,876 కోట్లకు పూచీకత్తు ఇచ్చింది. ఈ నిధుల్లో ఎక్కువగా మిషన్ భగీరథకే ప్రాధాన్యమిచ్చింది. ఈ పథకానికి బ్యాంకులు, నాబార్డ్ సహా ఇతర సంస్థల నుంచి రూ.16,413 కోట్ల రుణం తీసుకుంది. ఈ ఏడాది గొర్రెల పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు రూ.2,050 కోట్లను తీసుకుంది. తాజాగా కాళేశ్వరం సహా మరికొన్ని సాగునీటి ప్రాజెక్టులకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో బాటు పట్టణాభివృద్ధికి బడ్జెట్ వెలుపల నుంచి పెద్ద మొత్తంలో నిధులను సమకూర్చుకోనుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుత రాష్ట్ర ఆర్థికస్థితి నేపథ్యంలో రూ.80 వేలకోట్ల వరకూ పూచీకత్తు ఇచ్చేందుకు అవకాశం ఉందని ఆర్థికశాఖ వర్గాలు స్పష్టం చేశాయి.

ప్రభుత్వ పూచీకత్తు రుణాల వివరాలు

సంస్థ	రుణం రూ.కోట్లలో
మిషన్‌భగీరథ	16,413
నీటిపారుదలశాఖ	7,031
గొర్రెలు అభివృద్ధి సహకార సంస్థ	2,050
పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్	3,360
హౌసింగ్ కార్పొరేషన్	3,021
హైదరాబాద్ జలమండలి	3,399
టీఎస్‌ఐఐసీ	725
టీఎస్‌ఆర్టీసీ	740
రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ	600
ఉద్యాన అభివృద్ధి కార్పొరేషన్	321

పూచీకత్తు నిధులు ఏడాది వారీగా

సంవత్సరం	రూ.కోట్లలో
2014 జూన్ 2 నాటికి	16,876
2015 జనవరి 1	18,262
2016 జనవరి 1	27,615
2017 జనవరి 1	31,453
2018 జనవరి 1	38,752

పెద్దపల్లి జిల్లాలో గోదావరి యాజమాన్య బోర్డు అధికారులు

- **కాళేశ్వరం ఎత్తిపోతల పనుల పరిశీలన**

ధర్మారం, న్యూస్‌టుడే: గోదావరి నదీ యాజమాన్య బోర్డు అధికారుల బృందం శుక్రవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఆరో ప్యాకేజి పనులను పరిశీలించింది. బోర్డు సభ్యుడు పి.ఎస్.కుతియాల్ నేతృత్వంలో ఈఈ బి.సదాశివ్, ఏఈలు సీహెచ్.శ్రీదేవి, టీఎన్‌వీ లక్ష్మి గోదావరిలో నీటి లభ్యత, నీటిని మళ్లించుకునేందుకు చేపట్టిన నిర్మాణాలను సమగ్రంగా పరిశీలించారు. గురువారం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, పంప్‌హౌజ్‌లను సందర్శించిన అధికారులు శుక్రవారం సుందిళ్ల బ్యారేజీ, గోలివాడ పంప్‌హౌజ్‌లను పరిశీలించారు. అంతర్గాం మండలం వేంనూరు వద్ద గోదావరిలో నీటిని పరిశీలించిన అనంతరం ధర్మారం మండలం నందిమేడారంలోని పంప్‌హౌజ్‌కు చేరుకున్నారు. అప్రోచ్ కాలువ, గ్రావిటీ కాలువ, సొరంగాలు పరిశీలించారు. పంపుల బిగింపు పనులు, సొరంగాల లైనింగ్, సర్జ్‌పూల్ తదితర నిర్మాణాలను చూశారు. తర్వాత కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపురానికి చేరుకుని ఎనిమిదో ప్యాకేజీ పనులను సందర్శించారు. వారికి కాళేశ్వరం ఎత్తిపోతల ఎస్ఈ పాక వెంకటరాములు పనులపై వివరించారు. ఏఈలు ఉపేందర్, నర్సింగరావు వెంట ఉన్నారు.



పెద్దపల్లి జిల్లా నందిమేడారం పంప్ హౌజ్‌లో అధికారుల బృందం

ముషారఫ్ పాస్‌పోర్టు తాత్కాలిక రద్దుకు ఆదేశించిన పాక్ కోర్టు

ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ పాలకుడు పర్వేజ్ ముషారఫ్ పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డులను తాత్కాలికంగా రద్దు చేయాలని ఆ దేశంలోని ఓ ప్రత్యేక కోర్టు ఆదేశించింది. 2007లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించినందుకుగానూ ముషారఫ్‌పై నమోదైన తీవ్ర దేశద్రోహం కేసును ఈ కోర్టు విచారిస్తోంది. దుబాయ్‌లో ఉన్న ముషారఫ్‌ను అరెస్టు చేయాలని. . ఆయన ఆస్తులన్నింటినీ జప్తు చేయాలని గత వారం ఆదేశాలు ఇచ్చింది. ఇటు ముషారఫ్ అరెస్టు కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదంటూ కోర్టు తాజాగా అసంతృప్తి వ్యక్తం చేసింది. యూఏఈ, పాకిస్థాన్‌ల మధ్య నేరస్థుల అప్పగింత కోసం ఉన్న ఒప్పందాన్ని వినియోగించుకోవాలని.. ఇంటర్‌పోల్‌కు అవసరమైన అభ్యర్థనను చేయాలని సూచించింది. మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో హత్య కేసు సహా పాకిస్థాన్‌లో నమోదైన పలు క్రిమినల్ కేసుల్లో ముషారఫ్ నిందితుడిగా ఉన్నారు.

వరంగల్ నిట్‌లో ఐదుగురు విద్యార్థుల బహిష్కరణ

- **మరో ఇద్దరిపై రెండేళ్ల వేటు**

నిట్ క్యాంపస్, న్యూస్‌టుడే: వరంగల్ జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ఐటీ) క్యాంపస్‌లో ఈనెల 11వ తేదీన రాత్రి నిర్వహించిన వసంతోత్సవం ముగింపు సభ సమయంలో జైప్రీత్‌సింగ్ అనే విద్యార్థిపై దాడి చేసిన వారిలో ఐదుగురిని బహిష్కరిస్తూ నిట్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. మరో ఇద్దరిపై రెండేళ్లపాటు సస్పెన్షన్ విధించారు. నిట్‌లో విద్యార్థి వర్గాల మధ్య జరిగిన దాడి సంఘటనపై నిట్ విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ ఆచార్య ఎల్ఆర్‌జీ రెడ్డి అధ్యక్షతన ఆరుగురు ఆచార్యులతో విచారణ కమిటీని నియమించారు. ఈ కమిటీ సంఘటన పూర్వాపరాలపై సమగ్ర విచారణ నిర్వహించి నిట్ సంచాలకుడికి నివేదిక అందించింది. విచారణ నివేదికలో పేర్కొన్న విధంగా రవికాంత్ యాదవ్ (ఎంఎస్సీ, అప్లైడ్ మ్యాథ్స్), రోహిత్‌కుమార్ (ఎంఎస్సీ, ఇంజినీరింగ్ టెక్ ఫిజిక్స్)లపై రెండేళ్ల పాటు సస్పెన్షన్ విధించారు. ధీరజ్‌కుమార్, అమిత్ యాదవ్ (ఎంఎస్సీ, ఫిజిక్స్), పంకజ్‌కుమార్, అలీవారిష్, నితీష్‌కుమార్ (ఎంఎస్సీ, కెమిస్ట్రీ)లను కళాశాల నుంచి బహిష్కరిస్తూ నిట్ రిజిస్ట్రార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ పలు సిఫారసులు చేయడంతో ఉన్నత స్థాయిలోనూ డీన్‌లు, విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులపై బహిష్కరణ వేటు విధించారు.



మాంగల్యధారణ..సంప్రదాయాల ఆరాధన



ఆదిలాబాద్ జిల్లా గిరిజన గూడేల్లో నిర్వహించే గోండుల పెళ్లివేడుకలలో వారి సంప్రదాయ పద్ధతులు చాలా వినూత్నంగా ఉంటాయి. మిట్ట మధ్యాహ్నం సమయంలో పెంటకుప్పల(గోవర్ధన బోటాన్)పై వధూవరులను నిల్చోబెట్టి అక్షింతలు వేస్తారు. అనంతరం వరుడి తరపు వాళ్లు వధువు కాళ్లు కడిగిన తర్వాతే పెళ్లి మండపంలోకి వస్తారు. ఈ మండపాన్ని 12 దూలాలతో ఏర్పాటు చేస్తారు. ఈ పెళ్లి పందిరిలోనే మాంగల్యధారణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం తుమ్మగూడలో నిర్వహించిన ఓ పెళ్లి వేడుకలోని దృశ్యాలివి. తరతరాల నుంచి వస్తున్న సంప్రదాయాన్ని గోండులు ఆరాధిస్తూ వాటిని నేటికి కొనసాగిస్తున్నారు.

– ఈనాడు, ఆదిలాబాద్

సమాధిని ముందే కట్టుకున్నారు..

తాము చనిపోయిన తర్వాత తమ కుమారులు సమాధి కడతారో లేదోనన్న ఆలోచనతో ఆ వృద్ధ దంపతులు ఏకంగా వారి విగ్రహాలతో కూడిన సమాధులను నిర్మించుకున్నారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం డోంగ్లీ గ్రామానికి చెందిన సోపన్‌రావు, అంజన్‌బాయ్ దంపతులకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కుమార్తెలకు పెళ్లిళ్లు చేసి, ఉన్న ఆస్తిని కుమారులకు పంచి ఇచ్చారు. తమ వద్ద కొంత డబ్బు ఉంచుకొని గ్రామశివారులో గట్టున స్థలం కొని అందులో సమాధికి నిర్మాణం, విగ్రహాలు తదితర అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. తాము చనిపోయిన తర్వాత ఇక్కడే సమాధి చేయాలని కుమారులకు చెప్పుకున్నారు. వివిధ రకాల చెట్లను పెంచుతూ నిత్యం అక్కడికి వచ్చి కాసేపు గడిపి వెళ్తుంటారు.

– ఈనాడు, నిజామాబాద్



పాక్ ధ్రువీకరించకపోవడంతో ఇంకా నిర్బంధంలోనే కొనసాగింపు!

- కేంద్రం వెల్లడి

దిల్లీ: పాకిస్థాన్ దేశస్తులుగా భావిస్తున్న 56 మంది వ్యక్తులు ఇంకా నిర్బంధంలోనే కొనసాగుతున్నట్లు కేంద్రప్రభుత్వం శుక్రవారం సుప్రీంకోర్టుకు వివరించింది. వారి జాతీయతకు సంబంధించి పాకిస్థాన్ నుంచి ఎలాంటి ధ్రువీకరణలు అందకపోవడంతో ఆ 56 మందిని వెనక్కి తిప్పిపంపలేదని తెలియబరచింది. పాక్ నుంచి ధ్రువీకరణ రాకపోవడం మూలంగానే వారి నిర్బంధం కొనసాగుతూనే ఉన్నట్లు కేంద్రం తన అఫిడవిట్‌లో వివరించింది. వారందరికీ కూడా దౌత్యసాయం అందచేస్తున్నట్లు తెలిపింది.

బిమల్ గురుంగ్‌కు నిరాశ!

తనపై దాఖలైన కేసుల విషయంలో పశ్చిమబెంగాల్ పోలీసుల ఒత్తిడుల నుంచి రక్షణ కల్పించాలంటూ గూర్ఖా జనముక్తి మోర్చా(జీజెఎం) మాజీ నాయకుడు బిమల్ గురుంగ్ చేసుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఏ విధమైన సహాయం, వెసులుబాట్లకు గురుంగ్ అర్హుడు కాదని జస్టిస్.ఏకె.సిక్రీతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది.

'అది కార్యనిర్వాహక విధి'

దేశ సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు అనేది పూర్తిగా కార్యనిర్వాహక నిధి అని కేంద్రం హోంశాఖ శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలియచేసింది. ఇద్దరు రోహింగ్యా ముస్లింలు దాఖలు చేసిన అభ్యర్థనలపై కోర్టు ఇలా స్పందించింది. శరణార్థులను ప్రవేశించనీయకుండా వారిపై పేలుడు పదార్థాలు ప్రయోగించకుండా సరిహద్దు భద్రతా దళా(బీఎస్ఎఫ్)న్ని నిలువరించాలంటూ పిటిషనర్లు కోర్టును అభ్యర్థించారు. దీనిపై కేంద్ర హోంశాఖ స్పందిస్తూ సార్వభౌమాధికార దేశంలో సరిహద్దులను కాపాడే విధి మొత్తం కార్యనిర్వాహకపరమైనదేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కోర్టు ఎలాంటి సూచనలు జారీ చేయరాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

అవినీతి ఆరోపణలపై విచారణ ఎదుర్కోనున్న జాకబ్ జుమా

జోహాన్స్‌బర్గ్: అవినీతి, నగదు అక్రమ చెలామణీ అభియోగాలపై దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమా విచారణ ఎదుర్కోనున్నారు. జాతీయ విచారణ ప్రాధికార సంస్థ అధిపతి షాన్ అబ్రహమ్స్ ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన చేశారు. జుమా దేశ ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పుడు 1990ల్లో ఆయుధాలకు సంబంధించి కుదిరిన ఓ ఒప్పందంలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయని షాన్ తెలిపారు. 75 ఏళ్ల జుమా సొంత పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం కారణంగా దేశాధ్యక్ష పదవి నుంచి గత నెల్లో దిగిపోయిన సంగతి గమనార్హం.



ఈనాడు

వాయు నాణ్యతకు పరిణత వ్యూహం

తరతమ భేదాలతో దేశ పౌరులందరినీ అపర గరళకంఠులుగా మార్చేస్తున్న వాయుకాలుష్యాన్ని ప్రణాళికాబద్ధంగా కట్టడి చేసేందుకంటూ కేంద్రప్రభుత్వం జాతీయ బహుముఖ కార్యాచరణ వ్యూహాన్ని ప్రకటించింది. పరిశ్రమలు, నివాస ప్రాంతాలతో పాటు రవాణా, వ్యవసాయ, విద్యుత్ రంగాల్ని ప్రధాన కాలుష్య కారకాలుగా గుర్తించిన కేంద్రం- వచ్చే మూడేళ్లలో వంద నగరాల్లో 35 శాతం మేర కశ్మల నియంత్రణను లక్షిస్తోంది. తరవాతి అయిదేళ్లలో 50 శాతందాకా వాయుకాలుష్యాన్ని అదుపు చేస్తామంటోంది. ఆ జాబితాలో ముంబయి, కోల్‌కతా, వారణాసి, ఆగ్రాలతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎనిమిది నగరాల్నీ చేర్చారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 684 పర్యవేక్షణ కేంద్రాలను వెయ్యికి విస్తరిస్తామని, వాయు నాణ్యత సూచీల పరిధిని పెంపొందిస్తామంటున్న కేంద్రం- ఎప్పటికప్పుడు సమాచార మార్పిడి, విశ్లేషణలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తామంటోంది. అంతకంతకు తీవ్రరిస్తున్న వాయుకాలుష్య ఉత్పాతం దృష్ట్యా, దీటైన కార్యాచరణ వడివడిగా పట్టాలకు ఎక్కాల్సిన తరుణమిది! ఉపగ్రహ సమాచారం ప్రకారం, 2005-13 సంవత్సరాల మధ్య గాలిలోని అతిసూక్ష్మ ధూళికణాల(పీఎం 2.5)ను ఐరోపా సంఘం (ఈయూ) 20 శాతందాకా తగ్గించగలిగింది. 2010-15 మధ్య ఆ ధూళికణాల రాశిని చైనా 17 శాతం, అమెరికా 15 శాతంమేర నియంత్రించగా- అదే కాలావధిలో దేశీయంగా 13 శాతం వరకు పీఎం 2.5 ధూళికణాలు అధికంగా పోగుపడ్డాయన్న యథార్థం, జాతి నెత్తిన ఉరుముతున్న పెనుముప్పును ప్రస్ఫుటీకరిస్తోంది. తాజాగా వెలుగుచూసిన జాతీయ వాయుశుద్ధి కార్యక్రమ లక్ష్యాలతో పోలిస్తే, దేశంలో కాలుష్య సమస్య ఎన్నో రెట్లు తీవ్రతరమైనది. వంద నగరాలకే ఉద్దేశించిన పరిమిత పరిధి ప్రణాళికలతో- వాయుకాలుష్యం తోకముడిచే అవకాశం మృగ్యం. ఇది జాతి యావత్తు ఏకతాటిపై పోరాడి గెలిచి తీరాల్సిన యుద్ధం!

నాలుగేళ్ల క్రితం ప్రధాని లీ ఖె చాంగ్ చొరవతో పొరుగున జన చైనా, కాలుష్యంపై సమరభేరి మోగించింది. పుష్కర కాలంలో అమెరికా సాధించగలిగిన సత్ఫలితాలను చైనా ఈ నాలుగు సంవత్సరాల్లోనే నమోదు చేసినట్లు షికాగో విశ్వవిద్యాలయ తాజా అధ్యయనం ప్రశంసిస్తోంది. అక్కడి ప్రధాన నగరాల్లో సగటున 32 శాతం దాకా కాలుష్యం దిగిరావడమే కాదు, ప్రజల ఆయుర్దాయం దాదాపు రెండున్నరేళ్లు పెరిగినట్లు అది సాధికారికంగా ధ్రువీకరిస్తోంది. రాజధాని బీజింగ్ నగరం (35 శాతం), షీ జాజ్వాంగ్ (39), బావొడింగ్ (38) జాతీయ సగటుకన్నా మిన్నగా రాణించాయి. అమెరికా కార్యదక్షతను తలదన్నే రీతిలో ఇంత ధాటిగా కాలుష్య నియంత్రణ చైనాలో స్వల్ప వ్యవధిలోనే ఎలా సాధ్యపడింది? బొగ్గుతో నడిచే కొత్త కర్మాగారాల నిర్మాణాన్ని నిషేధించారు. ఇప్పటికే ఉన్నవాటి నుంచి ఉద్గారాల స్థాయీప్రమాణాల్ని అదుపు చేశారు. రోడ్ల మీదకొచ్చే వాహనాల సంఖ్యను భారీగా కుదించారు. కొన్ని ఉక్కు పరిశ్రమల్ని, బొగ్గు గనుల్ని మూసేశారు. వాయుకాలుష్య భూతం కోరలు పెరికే క్రమంలో ఒక్క బీజింగ్ నగరంలోనే ఏడున్నర లక్షల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించినట్లు అంచనా. మూడేళ్లలో వంద నగరాల కాలుష్యాన్ని 35 శాతందాకా తెగ్గోయాలన్న లక్ష్యం సాకారమయ్యేందుకు భారత్ సన్నద్ధత ఆ స్థాయిలో పదునుతేలాలి! చారిత్రక ఆర్థిక మాంద్యం నేపథ్యంలో లోగడ అమెరికా నెలకొల్పిన వాయుకాలుష్య నియంత్రణ రికార్డును- పటిష్ఠ వ్యూహరచన, పకడ్బందీ కార్యాచరణలతో ఇప్పుడు చైనా ధీమాగా అధిగమించగలిగింది. పర్యావరణ సూచీల్లో భారత్ సైతం స్థిరమైన మెరుగుదల సాధించాలీ అంటే- కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సాకల్య క్షాళన సహా మరెన్నో చర్యల క్రతువును చురుకెత్తించాలి!

బోస్టన్ (అమెరికా) ప్రధాన కేంద్రంగా పనిచేసే ఆరోగ్య ప్రభావాల సంస్థ 175 దేశాలపై విస్తృత పరిశోధన చేపట్టి- భారత్, చైనాల్లోనే వాయుకాలుష్య దుష్ప్రభావాలు అత్యధికమని నిరుడీ రోజుల్లో నిగ్గుతేల్చింది. ఆరు నెలల క్రితం లాన్సెట్ అధ్యయన నివేదిక చైనా (15.8 లక్షలు)ను మించి భారత్‌లో (18.1 లక్షలు) వాయుకాలుష్య మరణాలు నమోదైనట్లు వెల్లడించిన వివరాలు గగ్గోలు పుట్టించాయి. తనవంతుగా చైనా పటిష్ఠ వ్యూహాలతో రాణిస్తుండగా, ప్రపంచంలోనే అత్యధిక వాయుకాలుష్య మరణాలకు నెలవన్న దుష్కీర్తి భారత్‌ను కుంగదీసేదే. వాస్తవానికి దేశంలో మూడొంతులకు పైగా నగరాలు, పట్టణాల్లో వాయునాణ్యతకు తూట్లుపడ్డట్లు ఆ మధ్య కేంద్ర కాలుష్య నియంత్రణ మండలే ధ్రువీకరించింది. వాయు కాలుష్య మరణాల్లో మూడొంతుల దాకా గ్రామీణ భారతంలోనే సంభవిస్తున్నాయి. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా మొత్తం నాలుగు వేలకుగాను కేవలం 300 నగరాలకే వాయు నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థ పరిమితమైంది. కొత్తగా 67 నగరాలు, యాభై గ్రామ ప్రాంతాలను ఆ పరిధిలో చేరుస్తామంటున్నారు. గాలిలో ఆర్సెనిక్, నికెల్, సీసం శాతాలు పెచ్చరిల్లి తిరుపతి, వరంగల్, కర్నూలు, కరీంనగర్ వంటిచోట్ల శ్వాసకోశ వ్యాధులు ముమ్మరిస్తున్నాయి. అవినీతిలో మునకలేస్తున్న కాలుష్య నియంత్రణ మండళ్ల పుణ్యమా అని పారిశ్రామిక ఉద్గారాలు విజృంభిస్తుండగా- మరోవైపు అదుపులేని వాహన కాలుష్యం, నిర్మాణ కార్యకలాపాల్లాంటివి సంక్షోభ సృష్టికి శాయశక్తులా పాటుపడుతున్నాయి. పరిశుభ్రతను, పర్యావరణ పరిరక్షణను సంస్కృతిగా అలవరచిన ఆస్ట్రేలియా, బార్బడోస్, జోర్డాన్, కెనడా ప్రభృత దేశాలు వాయునాణ్యతకు మారుపేరై వర్ధిల్లుతున్నాయి. అదే పద్ధతిలో ఇక్కడా పటుతర ప్రజారవాణా వ్యవస్థను తీర్చిదిద్ది, పర్యావరణ చట్ట నిబంధనావళి తు.చ. తప్పక అమలుకు నోచుకునే వాతావరణం ఏర్పరచాలి. పౌరసమాజంలో ఉమ్మడి బాధ్యత, పర్యావరణ స్పృహ ఇనుమడింపజేసే చేతన కార్యక్రమాలూ జోరందుకోవాలి. హడలెత్తిస్తున్న వాయుగండం నుంచి జాతికి సాంత్వన దక్కేదప్పుడే!

ప్రత్యర్థులపై పుతిన్ ఉక్కు పిడికిలి



'ఈ ఎన్నికల్లో వ్లాదిమిర్ పుతిన్ విజయం ఖాయం...'- ఈ మాటలు అన్నది ఆయన అంతేవాసులో, అభిమానులో కాదు. అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్‌ను ఎదుర్కొంటున్న మహిళా అభ్యర్థి కసేనియా సబ్చాక్ వ్యాఖ్యలివి. రష్యన్ ఆల్ పీపుల్స్ యూనియన్ నాయకుడు సెర్గీ బబ్బూరిన్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ రష్యా తరఫున మ్యాగ్జిమ్ సురాకిన్, లిబరల్ డెమొక్రటిక్ పార్టీ నుంచి వ్లాదిమిర్ జిరినొవ్‌స్కీ, కన్జర్వేటివ్ పార్టీ ఆఫ్ గ్రోత్ అభ్యర్థి బోరిస్ టిటోవ్, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు పావెల్ గ్రుడినిన్, యబ్లోక్ పార్టీ తరఫున గ్రిగోరీ యవిన్‌స్కీ పోటీలో ఉన్నప్పటికీ, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుతిన్‌ను నిలువరించే శక్తి వీరిలో ఎవరికీ లేదు. ఆయనకు గట్టి పోటీ ఇవ్వగల, ప్రజాభిమానం గల ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నావల్నీని అనర్హత పేరుతో ఎన్నికల సంఘం నిషేధించడంతోనే ఎన్నికలు ఏకపక్షంగా మారిపోయాయి. అంతర్జాతీయ సమాజం ముఖ్యంగా అమెరికా, ఐరోపా దేశాలు, ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని రిపబ్లిక్కులు ఈసారి రష్యా ఎన్నికలను ఆసక్తిగా గమనిస్తున్నాయి. రష్యా రాజ్యాంగం ప్రకారం ఈ నెల 18న జరిగే తొలి దఫా ఎన్నికల్లో ఎవరికీ మెజారిటీ దక్కని పక్షంలో, మూడు వారాల అనంతరం రెండో దఫా పోలింగ్ నిర్వహిస్తారు. 1996లో బోరిస్ ఎల్సిన్ హయాములోనే రెండోదఫా ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ఈసారి అలాంటి పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఎంతమాత్రం లేదు. 1952 అక్టోబరులో జన్మించిన పుతిన్ న్యాయశాస్త్రం అభ్యసించారు. తరవాత సోవియట్ సీక్రెట్ సర్వీస్ (కేజీబీ)లో చేరారు. అనంతరం ఆయన దృష్టి రాజకీయాల వైపు మళ్లింది. అంచెలంచెలుగా అత్యున్నత స్థానానికి చేరుకున్నారు. అధికారంపై పట్టు సాధించారు. రష్యా అంటే తానే అన్న అభిప్రాయాన్ని కలిగించడంలో కృతకృత్యులయ్యారు. గత 18 సంవత్సరాలుగా రష్యాలో పుతిన్ ఏకచ్ఛత్రాధిపత్యం నడుస్తోంది. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో ఆయన మాటకు ఎదురు లేదు. పెద్దగా ప్రశ్నించేవారూ లేరు. ఎదురాడినవారి గొంతు నొక్కేయడంలో పుతిన్ సిద్ధహస్తుడు. ప్రధానిగా పనిచేసిన మెద్వెదెవ్ పూర్తిగా ఆయన కనుసన్నల్లో మెలగేవారు. మెద్వెదెవ్‌ను అడ్డం పెట్టుకుని కథ నడిపేవారు.

అంతర్జాతీయ శక్తిగా...

గతంలో సోవియట్ యూనియన్ పేరు చెప్పగానే జోసెఫ్ స్టాలిన్, కృశ్చేవ్, లియొనిద్ బ్రెజ్నెవ్ వంటి ఉద్దండులు గుర్తుకు వచ్చేవారు. పాలనలో వారు తమదైన ముద్ర వేశారు. అంతర్జాతీయ శక్తిగా దేశాన్ని తీర్చిదిద్దడంలో అవిరళ కృషి చేశారు. ఇటు దేశీయంగా, అటు అంతర్జాతీయంగా బలమైన నాయకులుగా గుర్తింపు పొందారు. 90వ దశకంలో సోవియట్ యూనియన్ పతనం అనంతరం రష్యాను కొద్దికాలం బోరిస్ ఎల్సిన్ పాలించినప్పటికీ దేశంపై ఎంతమాత్రం ప్రభావం చూపలేకపోయారు. ఆయన తరవాత అధికార పగ్గాలు అందుకున్న వ్లాదిమిర్ పుతిన్ అప్పటికే అంతర్జాతీయంగా బలహీనమైన దేశాన్ని ముందుకు నడిపించడంలో విజయవంతమయ్యారు. 2000 సంవత్సరం నుంచి అధ్యక్షుడు, ప్రధాని పదవుల్లో ఆయన ఏదో ఒకదాన్ని చేపట్టి పట్టుకొనసాగిస్తున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే మరో ఆరేళ్ల దాకా అంటే 2024 వరకు పదవిలో కొనసాగుతారు. స్టాలిన్ తరవాత సుదీర్ఘ కాలం పదవిలో కొనసాగిన నేతగా చరిత్ర సృష్టిస్తారు. గతంలో జోసెఫ్ స్టాలిన్ 1924 జనవరి నుంచి 1953 మార్చి వరకు దేశాన్ని పాలించారు. అంతర్జాతీయంగా కూడా ఎక్కువకాలం పాలించిన నాయకుడిగా పుతిన్ గుర్తింపు పొందుతారు. గతంలో మాల్దీవుల్లో అబ్దుల్ గయూమ్, జింబాబ్వే (ఒకప్పటి రొడీషియా)లో రాబర్ట్ ముగాబే, క్యూబాలో ఫిడెల్ క్యాస్ట్రో సుదీర్ఘకాలం పాలించి చరిత్రలో నిలిచిపోయారు. తాజాగా చైనా అధినేత షి జిన్‌పింగ్ శాశ్వత పాలకుడిగా కొనసాగేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేశారు. ఇప్పుడు తాజా ఎన్నికల్లో గెలిచిన అనంతరం 2024 దాకా పదవిలో కొనసాగి, ఆపైనా ఏదో ఒక మంత్రాంగం ద్వారా అధికారంలో కొనసాగడానికి పుతిన్ ప్రయత్నించే అవకాశాన్ని తోసిపుచ్చలేం!

ప్రతిపక్ష నాయకుడైన 41 సంవత్సరాల అలెక్సీ నావల్నీ బలమైన నాయకుడే. ఆయన న్యాయవాది. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు 2016 నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రజల్లోకి వెళ్లి, అవినీతి వ్యతిరేక పోరాటం ద్వారా పేరు తెచ్చుకున్నారు. రష్యా రాజ్యాంగం ప్రకారం ఒక నాయకుడు ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఎన్నికల సంఘం వద్ద ముందుగా తన పేరు నమోదు చేసుకోవాలి. ఇందుకు కనీసం 500 మంది ఓటర్ల మద్దతు ప్రకటించాలి. ప్రోగ్రెస్ పార్టీ నాయకుడైన నావల్నీకి ప్రజలు పెద్దయెత్తున మద్దతుగా నిలిచారు. పాత కేసులను సాకుగా చూపి ఎన్నికల సంఘం ఆయన అభ్యర్థిత్వాన్ని తిరస్కరించింది. ఈ నిర్ణ



రేపే రష్యా అధ్యక్ష ఎన్నికలు

యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానంలో నావల్నీ సవాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఇదంతా తనను ఎన్నికల బరి నుంచి తప్పించడానికి పుతిన్ పన్నిన పన్నాగమని ఆయన ఆరోపిస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్‌కు 69.7 శాతం ఓట్లు లభిస్తాయని ఎన్నికల సర్వేలు చెబుతున్నాయి. ఇతర అభ్యర్థులైన గ్రుడిన్‌కు 7.1, వ్లాదిమిర్ జిరినొవ్‌స్కీకి 5.6 శాతం ఓట్లు రావచ్చన్నది సర్వేల విశ్లేషణ. జిరినొవ్‌స్కీ ఆరోసారి ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఆయన అజెండా పెద్దదే. అందరికీ ఇళ్లు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం, గతంలో సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రిపబ్లిక్కులను మళ్లీ రష్యాలో విలీనం చేయడం ఆయన లక్ష్యాలు. ఇవి ఎంతవరకు సాధ్యమన్న విషయమై ఆయనకే స్పష్టత లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇతర అభ్యర్థుల ఎన్నికల ప్రణాళికలు కూడా భారీగానే ఉన్నాయి. పుతిన్ హయాములో అంతర్గతంగా దేశ పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ, అంతర్జాతీయంగా రష్యా ప్రతిష్ఠను కాపాడారన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. ప్రపంచ వ్యవహారాల్లో అగ్రరాజ్యం అమెరికా పెత్తందారీ పోకడను అడ్డుకున్నారన్న అభిప్రాయంతో ప్రజలు ఉన్నారు. ముఖ్యంగా సిరియా విషయంలో అమెరికా దూకుడుకు పగ్గాలు వేశారని, ఐరాస భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వ దేశంగా వీటో నిబంధనను ఉపయోగించుకుని రష్యా ఉనికిని బలంగా చాటారని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఒకప్పటి సోవియట్ యూనియన్ రిపబ్లిక్ దేశమైన ఉక్రెయిన్ నుంచి 2014 మార్చిలో క్రిమియాను స్వాధీనం చేసుకోవడంలో ధైర్యంగా వ్యవహరించారన్న అభిప్రాయం ప్రజల్లో చొచ్చుకుపోయింది. 70 శాతం ప్రజలు ఈ విషయంలో పుతిన్‌ను అభినందిస్తున్నారని ఇటీవలి సర్వేలో వెల్లడైంది. క్రిమియాను స్వాధీనం చేసుకుని ఈ మార్చితో నాలుగేళ్లయిన సందర్భంగా పుతిన్ అక్కడకు వెళ్లినప్పుడు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఉత్పత్తి, ఐటీ వంటి రంగాల్లో దేశం వెనకబడి ఉన్నప్పటికీ, ఆయుధాల ఎగుమతిలో ఇప్పటికీ తన పట్టును నిలబెట్టుకుంటోంది. ఆయుధాల విక్రయం ద్వారా మంచి ఆదాయాన్ని దేశం పొందుతోంది. నేటికీ భారత్‌కు అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారు రష్యానే కావడం గమనార్హం. భారత్‌లోని కూడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు అవసరమైన సాంకేతిక సాయాన్ని రష్యా అందిస్తోంది. చైనా వంటి కమ్యూనిస్టు దేశాన్ని కూడగట్టుకుని అమెరికా ప్రభావానికి అడ్డుకట్ట వేసేందుకు పుతిన్ ప్రయత్నిస్తూనే ఉన్నారు. అమెరికాతో బంధం బలపడుతున్నప్పటికీ, రష్యాను పూర్తిగా దూరం చేసుకునే స్థితిలో భారత్ లేదు. ఇది ఒకరకంగా పుతిన్‌కు సానుకూల పరిణామమే. ఇరుగుపొరుగున గల సోవియట్ యూనియన్ రిపబ్లిక్ దేశాలకు అమెరికా అండగా ఉన్నప్పటికీ, పుతిన్ లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నారు. పశ్చిమ దేశాలతో రష్యా సంబంధాలు సజావుగా లేవు. ముఖ్యంగా అమెరికా, బ్రిటన్ వంటి దేశాలతో దెబ్బతిన్నాయి. అమెరికా ఎన్నికల్లో పుతిన్ జోక్యం చేసుకున్నారన్న ఆరోపణలు వివాదాన్ని రగిలించాయి. తాజాగా అనుచిత చర్యలకు పాల్పడ్డారంటూ బ్రిటన్ 23మంది రష్యా దౌత్యవేత్తలపై వేటు వేసింది. ఇందుకు ప్రతిగా రష్యా సైతం బ్రిటన్ దౌత్యవేత్తలపైనా వేటు వేస్తామని రష్యా విదేశాంగమంత్రి లావ్రోవ్ హెచ్చరించారు. మరోపక్క అమెరికా కూడా రష్యాపై ఆంక్షలను విధించింది. 2016 అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం, సైబర్ దాడులు వంటి వ్యవహారాల్లో మాస్కో పాత్రపై వాషింగ్టన్ ఆగ్రహంగా ఉంది.

సంస్కరణలతో మద్దతు

పుతిన్ హయాములో రష్యా పరిస్థితి అంత గొప్పగా లేనప్పటికీ, మరీ అంత అధ్వానంగా లేదన్న అభిప్రాయం ఉంది. అధికారంలోకి రాగానే సరళీకృత ఆర్థిక విధానాలు అవలంబించడం ద్వారా ఆర్థిక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి బాటలు పరచారు. రష్యా ప్రస్తుతం ప్రపంచంలో ఆరో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. అమెరికా, చైనా, జపాన్‌లు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఏడాది దేశ జీడీపీ 1.7 శాతం. 2019లో అది 1.8 శాతానికి పెరగవచ్చని అంచనా. భూ సంస్కరణలను అమలుచేయడం ద్వారా పల్లెల్లో కొంతవరకు ప్రజల మద్దతును పుతిన్ పొందగలిగారు. గత నెలలో కనీస వేతనాలు పెంచడం ద్వారా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. రష్యా ఎన్నికల తీరుపై పశ్చిమ దేశాల పరిశీలకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఎన్నికల యంత్రాంగాన్ని ప్రభుత్వం తన గుప్పిట్లో పెట్టుకుని వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు, రాజకీయ ప్రత్యర్థులను ఇరుకున పెట్టడం వంటి చర్యలకు లెక్కేలేదు. నావల్నీని ఎన్నికలకు దూరంగా పెట్టడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. నావల్నీ అనుచరులు సైతం వేధింపులకు గురవుతున్నారు. అధికార యంత్రాంగం రాజకీయ ప్రత్యర్థులను నిర్బంధిస్తోందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సైతం ఆరోపించింది. సభలు, సమావేశాలపై నిషేధాలు, పోలీసు అధికారాల దుర్వినియోగం, ఏకపక్ష అరెస్టులు, విచారణలో పక్షపాతం, భారీ జరిమానాలు, ఎక్కువ కాలం నిర్బంధించడం వంటి అనుచిత చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆమ్నెస్టీ ఆరోపిస్తోంది. ఇవేమీ పుతిన్ విజయాన్ని అడ్డుకునే పరిస్థితి లేదు. దేశీయ పరిస్థితులను పక్కనపెడితే అంతర్జాతీయంగా పుతిన్ వేసిన అడుగులు ఎన్నికల్లో కలిసి వస్తాయన్నది విశ్లేషకుల అంచనా!

– గోపరాజు మల్లపరాజు

ఉమ్మడి జాబితాలో సేద్య విపణి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత, వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రైతుల బతుకులు మాత్రం ఎంతకీ మారడం లేదు. వారు పండించిన వాటిని మధ్యవర్తులు, దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొన్న సాగుదారులు, ఏటా మద్దతు ధర రూపంలో ప్రభుత్వం పెంచే కొద్దిపాటి సొమ్ముకు ఎదురుచూస్తున్నారు. వాటి కోసం రోడ్డెక్కి, ధర్నాల వంటి ఆందోళన కార్యక్రమాలకు దిగుతున్నారు. ఈ పరిస్థితికి కారకులెవరు, రైతుల ఆదాయం పెరిగేది ఎప్పుడు వంటి ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు లేవు. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 1950-51లో 55 శాతం ఉండేది. అది ప్రస్తుతం 16 శాతానికి పడిపోయింది. దీనికి పలు కారణాలున్నాయి. వాటిలో ప్రధానమైనవి మూడు. అవి: వ్యవసాయ పరపతి విధానంలో లోటుపాట్లు, పరిశోధనల లేమి, సేద్యం ఉత్పత్తుల విపణిలో అవకతవకలు.

ఎవరైనా వ్యవస్థాపకుడు తనకు కావాల్సిన పెట్టుబడుల్ని సమకూర్చుకోవడానికి ఎన్నో అవకాశాలు ఉన్న దేశం ఇది. రైతులకు గల ఒకే ఒక్క అవకాశం బ్యాంకు! వారు పరపతి కోసం దానిమీదనే ఆధారపడాల్సి వస్తోంది. వ్యవస్థాపకులకు భారీమొత్తాల్లో అప్పులిచ్చే బ్యాంకులకు- రైతులకు కొద్దిపాటి రుణాలివ్వాలన్నా, లెక్కలేనన్ని విధివిధానాలు గుర్తుకొస్తాయి. చేసేది లేక వారు వడ్డీవ్యాపారుల్ని ఆశ్రయించి, అధిక వడ్డీలకు పెట్టుబడి సమకూర్చుకుంటున్నారు. ప్రకృతి దయతలిస్తే, పంట చేతికొస్తుంది. ఆ తరవాత విపణిలో దళారుల బెడద వల్ల, కనీస మద్దతు ధర కూడా లభించని పరిస్థితి ఎదురవుతోంది. కొన్ని సందర్భాల్లో దళారులే ఎక్కువ వడ్డీకి ఆశపడి రైతులకు రుణాలిస్తున్నారు. రైతు పండించిన దాన్ని తక్కువ ధరకే కొని, ఆ వడ్డీ భారాన్ని వారి మీదే వేస్తున్నారు. దిక్కుతోచక, గత్యంతరం లేక ఆత్మహత్యకు పాల్పడిన రైతులెందరో ఉన్నారు. కడుపు మండిన మరెందరో రోడ్లమీదకు చేరి పోరాట బాట పడుతున్నారు. మహారాష్ట్రలో రైతుల 'మహా పాదయాత్ర' ఈ కోవలోకే వస్తుంది. రైతులకు మెరుగైన రీతిలో పరపతి అందించేందుకు మునుపటి ప్రభుత్వాలు కొన్ని నిర్ణయాలు తీసుకున్నా, అవి సరైన ప్రభావం చూపలేకపోయాయి. పాలకులు తరచుగా వాడే పదం 'రుణ మాఫీ'. అటువంటి పథకాలతో రైతులకు కేవలం తాత్కాలిక ఊరట లభిస్తుంది. ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రణాళికలు చేపట్టి, నూతన సంస్కరణలు తేవాలి. కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి కృషితో దేశవ్యాప్తంగా భూమి పట్టాల ద్వారా రైతుల్ని గుర్తించాలి. ఆ సమాచారాన్ని డిజిటలీకరణ చేయాలి. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రత్యేకంగా 'రైతు పరపతి బ్యాంకు' ఏర్పాటు కావాలి. వారికి బీమాతో కూడిన పెట్టుబడి మొత్తాలు అందజేయాలి. అదే బ్యాంకు ద్వారా, వ్యవసాయరంగంతో సాంకేతికతను జోడించాల్సి ఉంది.

ప్రస్తుతం అమలవుతున్న వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విధానమూ పలు సమస్యలకు దారితీస్తోంది. ఇది రాష్ట్రాల పరిధికి సంబంధించిన అంశం



'రైతు ఆదాయం రెట్టింపు' మార్గం

కావడంతో, కేంద్రప్రభుత్వ జోక్యం ఉండదు. దేశంలో సంప్రదాయ పద్ధతి ప్రకారం, రైతు తన పంటను స్థానిక మార్కెట్ కమిటీ ద్వారా అక్కడి వ్యాపారులకే అమ్ముకోవాలి. అందువల్ల రైతులు విస్తృతమైన మార్కెట్ అవకాశాల్ని కోల్పోతున్నారు. మార్కెటింగ్ వ్యవస్థలో ఎన్నో లోపాలున్నాయి. దళారులు 'సిండికేటు'గా మారి ధర నిర్ణయిస్తున్నారు. ఆర్థికపరమైన పారదర్శకత లేకపోవడం మరో ప్రధాన సమస్య. అవసరమైన పరిశోధనలు జరగడం లేదు. ఇప్పటివరకు జరిగిన సంబంధిత పరిశోధనలు, సంస్కరణలు; లేదా అందిపుచ్చుకున్న సాంకేతికత- అధిక దిగుబడిమీదనే దృష్టిపెట్టాయి. అంతే తప్ప రైతు పండించిన వాటిని సరైన విధంగా మార్కెటింగ్ చేసుకొని, దాన్ని దేశంలో ఎక్కడైనా సాధ్యమైనంత ఎక్కువ ధరకు అమ్ముకొనే పద్ధతిపై చూపు సారించలేకపోయాయి. ఇందులో ప్రభుత్వాల లోపమూ ఉంది. మార్కెటింగ్‌ను అవి వ్యవసాయ రంగంలో కేవలం ఒక భాగంగా చూపుతున్నాయి. దానిమీద కోర్సులు, పరిశోధనల్ని సంబంధిత విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితం చేశాయి. అలా కాక, వ్యవసాయ విపణిని ఒక విభాగంగా రూపొందించి అన్ని విశ్వవిద్యాలయాలకూ అవకాశం ఇచ్చి ఉంటే ఎన్నో పరిశోధనలు జరిగి ఉండేవి. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించాలి. నిపుణులు, విద్యావేత్తలతో చర్చించి వ్యవసాయ విపణిని అన్ని విశ్వవిద్యాలయాల్లోని వాణిజ్య విభాగాలకూ అనుసంధానించాలి. ఆ రంగంలో నూతన పరిశోధనల్ని విస్తృతపరచాలి. ఆర్థిక వ్యవస్థలో కలిగే మార్పులపై ఎప్పటికప్పుడు అధ్యయనాలు సాగేలా చేయాలి. 'గ్రామీణ వాణిజ్య కేంద్రాల' ఏర్పాటు ఇప్పటికీ కేంద్రం పరిశీలనలోనే ఉంది. ఇది ఆచరణకొస్తే, రైతులకు మార్కెటింగ్ అవకాశాలు పెరుగుతాయి. వ్యవసాయ ఉత్పత్తుల విపణి అంశాన్ని ఉమ్మడి జాబితాలో చేర్చాల్సిన అవసరముంది. అప్పుడే రైతుల ఆదాయాలు పెరుగుతాయి.

కేంద్రం వ్యవసాయ విపణి విధానంలో సాంకేతికతను జోడిస్తోంది. కార్పొరేట్ తరహాలో ఎలక్ట్రానిక్ మార్కెటింగ్ విధానాన్ని 'ఇ-నామ్' పేరిట 2016 ఏప్రిల్ 14న ప్రవేశపెట్టింది. ఈ పద్ధతి ప్రకారం, రైతులు తమ ఉత్పత్తుల్ని సాంకేతిక సహకారంతో దేశంలోని ఏ వ్యాపారికైనా వస్తువు నాణ్యతను బట్టి ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చు. ఇదే విధానాన్ని 14 రాష్ట్రాల్లోని 479 మార్కెట్లలో అమలుచేస్తున్నారు. 'రైతుల ఆదాయం రెట్టింపు' విషయంలో కేంద్రప్రభుత్వం ఈ పథకంపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. రైతులకు మెరుగైన పరపతి, విపణి ప్రయోజనాల దృష్ట్యా ఉభయ తెలుగు రాష్ట్రాలూ ఇటీవల కొన్ని చర్యలు చేపట్టాయి. భూదస్త్రాల ప్రక్షాళన, రైతులకు నిర్ణీత మొత్తంలో వ్యవసాయ పరపతి మంజూరు, సమన్వయ సమితుల ఏర్పాటు వంటివి సాగుదారుల ఆదాయాన్ని ఎంతో కొంత పెంచగలవని ఆశించవచ్చు!

– డాక్టర్ రామకృష్ణ బండారు

ఈనాడు లేఖలు

బియ్యం పంపిణీలో లోపాలెన్నో!

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో, రేషన్ కార్డుదారులకు నిత్యావసరాల సరఫరా సక్రమంగా జరగడం లేదు. తెలుపు రంగు కార్డులు గల వినియోగదారులకు నామమాత్ర ధరలతో నిర్ణీత పరిమాణంలో బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. ఊరూవాడా దుకాణాల ద్వారా రూపాయికి కిలో వంతున అందజేస్తామనడంతో, కష్టాలు తీరాయని పేద ప్రజలు ఎంతో ఆనందించారు. కాలక్రమంలో పలు రకాల ఇబ్బందులు ఎదురయ్యాయి. వాటిలో కొన్ని ఇప్పటికీ కొనసాగుతున్నాయి. వేలిముద్ర (బయోమెట్రిక్) ఆధారంగా వస్తుసరఫరా చేపట్టాలన్న నిర్ణయం తిరుగులేనిదే. దాని అమలులోనే ఎన్నో లోటుపాట్లు చోటుచేసుకుంటున్నాయి. అనేక చోట్ల యంత్రాలు మొరాయిస్తున్నాయి. ఈ పరిస్థితుల్ని సంబంధిత పౌరసరఫరాల శాఖ చక్కదిద్దాలి. సాంకేతిక, నిర్వహణపరమైన జాగ్రత్తలన్నీ తీసుకోవాల్సిన అవసరముంది.

- తవుటు రాంచంద్రం, జగిత్యాల

పరీక్షల తీరు మారాలి

వివిధ పరీక్షల నిబంధనల్లో మార్పుచేర్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉన్నత పాఠశాల మొదలు విశ్వవిద్యాలయ స్థాయి వరకు కొన్ని పరీక్షలకు సంబంధించిన నియమాల తీరుతెన్నులు అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్నాయి. వైద్యవిద్యలో ఇటీవల స్నాతకోత్తర (పీజీ) కోర్సు తుది పరీక్షల నిర్వహణ రీతి దీనికి ఉదాహరణ. విద్యార్థులు థియరీ, ప్రాక్టికల్స్ అన్నింటిలోనూ ఒకేమారు ఉత్తీర్ణత సాధించి తీరాలని; ఎందులో పాస్ మార్కులు రాకపోయినా, వారు తిరిగి అన్ని పరీక్షలూ రాయాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఏడాది అంతా కష్టపడి చదివినా, పరీక్షల సమయంలో అనారోగ్యమో ఇతరత్రా ఏవైనా అవాంతరాలో ఎదురైతే, ఆ అభ్యర్థుల పరిస్థితి ఏమిటన్నది అధికారులు ఆలోచించాలి. ఆ మేరకు వెసులుబాటు కలిగిస్తే బాగుంటుంది.

- అలాజ్‌పూర్ లక్ష్మీనారాయణ, సిద్దిపేట

క్షమాగుణం

క్షమ, ప్రేమ అనే రెండు గుణాలూ మానవతా విలువలకు ప్రతీకలు. ఓర్పు, సహనం అనే పదాల కంటే- 'క్షమ' ఉన్నతమైనది. ప్రేమించడం, క్షమించడం చేతగానివారికి జీవన విలువలు, మాధుర్యం అంటే ఏమిటో తెలియనట్లే! శిక్షలో కన్నా క్షమలోనే దైవత్వం కనిపిస్తుంది. క్షమ సత్యం, క్షమ ధర్మం, క్షమే ఉత్కృష్టమైనదని రామాయణం ప్రబోధిస్తుంది.

రావణ వధ అనంతరం శ్రీరాముడు, తన విజయవార్త తెలియజేయాల్సిందిగా హనుమంతుణ్ని సీతాదేవి వద్దకు పంపుతాడు. అందుకు విభీషణుడి అనుమతి తీసుకుంటాడు. అశోకవనంలోకి ప్రవేశించిన హనుమ, అక్కడ దీనురాలై ఉన్న ఆమెకు సమాచారం అందించి ఆనందపరుస్తాడు.

అప్పటివరకు సీతను భయపెట్టి వేధించింది చాలక, నానారకాల హింసలకూ గురిచేసిన రాక్షస కాంతల్ని వధిస్తానంటాడు హనుమ. అందుకు సీతాదేవి అనుమతి కోరతాడు. అదే సందర్భంలో రామాయణ కర్త వాల్మీకి మహర్షి- ఆమె నోటివెంట క్షమ గొప్పదనాన్ని చెప్పిస్తాడు. క్షమ అనేది ఈ లోకంలో అన్నింటికన్నా దివ్యత్వం కలిగి ఉంటుంది. క్షమించడం నేర్చుకున్న మనిషికి, తన జీవితంలో దేనికీ బాధపడే అవసరం రాదు. దైవత్వ భావమే క్షమ- అని సీత తేటతెల్లం చేస్తుంది.

ఒక మనిషి అడవిలో నుంచి వెళుతున్నప్పుడు, పులి వెంటపడింది. ప్రాణభయంతో అతడు ఆ పక్కనే ఉన్న చెట్టునెక్కాడు. దాని కిందకు చేరిన అది, తల పైకెత్తి ఆశగా చూస్తోంది. అతడు పైకి కొమ్మల్లోకి వెళ్లి చూస్తే, అక్కడ ఎలుగుబంటి కనిపించింది. భయంతో వణికిపోయాడు. ఆ ఎలుగు అతడితో 'నువ్వు నాకు అతిథివి. నిన్నేమీ చేయను. పులి వెళ్లేదాకా ఇక్కడే ఈ చెట్టుపైనే ఉండు' అని ఊరడించింది. ఒక వంక భయం, మరో వంక అలసట కారణంగా అతడు ఆ చెట్టుకొమ్మల మధ్యనే నిద్రపోయాడు.

నిద్రిస్తున్న ఆ మనిషిని అదను చూసి కిందికి తోసేయాలని ఎలుగును కోరింది పులి. అది సమ్మతించలేదు. కొంతసేపటికి ఎలుగు నిద్రలోకి జారుకుంది. మనిషి నిద్ర లేచాడు. అప్పుడు ఆ మనిషితో పులి 'ఎలుగును కిందికి నెట్టు. దాన్ని తిని వెళతాను. నా ఆకలి తీరుతుంది. నువ్వు వెళ్లిపోవచ్చు' అని సలహా ఇచ్చింది. అతడు కాసేపు ఆలోచించి, ఆ ఎలుగుబంటిని కిందికి నెట్టేశాడు. అది వెంటనే



కిందపడలేదు. ఓ కొమ్మ పట్టుకొని తిరిగి చెట్టెక్కింది.

పులి ఎలుగుతో 'మనిషి ఎంత నమ్మరానివాడో చూశావా? కాపాడిన నిన్నే కిందికి నెట్టేశాడు. నీకు అపకారం చేసిన అతణ్ని కిందికి తోసెయ్. నా ఆకలి తీర్చుకుంటా' అంది. దానికి ఆ ఎలుగుబంటి 'ఈ లోకంలో క్షమించడాన్ని మించిన గొప్పదనం లేదు. నాకు అపకారం చేసినా, అతణ్ని క్షమిస్తున్నాను. కిందికి నెట్టను' అని తేల్చిచెప్పింది. అంతటి మహత్తరమైనది క్షమ. హనుమకు సీత ఈ కథంతా చెబుతుంది. తనను ఎంతగా బాధించినప్పటికీ, ఆ రాక్షస స్త్రీలను క్షమించానంటుంది.

అంతర్యామి

తప్పులు చేయడం మానవ సహజం. అలా చేయనివాడు ఈ లోకంలోనే ఉండడు. చేసిన దానికి పశ్చాత్తాపం పొందే అవకాశం, తిరిగి అటువంటిదేదీ చేయని స్థితిని క్షమ కల్పిస్తుంది. నిత్యజీవితంలో మనిషికి ఎన్నో బాధలు, నష్టాలు సంభవిస్తాయి. కుటుంబసభ్యుల మధ్యనా పొరపొచ్చాలు వస్తాయి. అన్ని పరిస్థితుల్ని, వ్యక్తుల తీరుతెన్నులను అతడు అర్థంచేసుకోవాలి. క్షమాగుణంతో సర్దుబాటు చేసుకోగలిగితే, అంతటా సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయి.

పగ, ప్రతీకారం అనేవి మనిషిని చంపగల ఆయుధాలు. క్షమ అనేది అతణ్ని బతికించగల అమృతం. మనిషికి అది దేవుడు ప్రసాదించిన వరం!

– రావులపాటి వెంకట రామారావు

పల్లె మాయమవుతోంది!

■ రకరకాల కారణాలతో ఊరొదిలేస్తున్న జనం ■ పుట్టుకొస్తున్న కొత్త పల్లెలు ■ మూఢవిశ్వాసాలతో గ్రామాల తరలింపు
■ ఆధిపత్య పోరాటాలూ కారణమే ■ ఇప్పటికే 600 గ్రామాలు అంతర్ధానం ■ గ్రామాల లెక్కల్లో గందరగోళం

పిల్లా సాయికుమార్
ఈనాడు ప్రతినిధి

తెలంగాణలో కొన్ని పల్లెలు మాయమైపోతున్నాయి. ఉన్న ఊరు వదిలి.. మరో చోటికి తరలి.. కొత్త గ్రామాల్ని సృష్టించేసుకుంటున్నారు. మూఢనమ్మకాలు కొందరిని తరలిస్తుంటే.. ఆధిపత్య పోరాటాలు మరి కొందరిని తరిమేస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు, ఉపరితల గనులు వంటి వాటి వల్ల తప్పనిసరిగా తరలి వెళ్లాల్సిన వాటితో పాటు.. మూఢనమ్మకాలతోనూ గ్రామాలు ఖాళీ అవుతుండటమే ఆందోళనకర పరిణామం. ఈ క్రమంలో ఇప్పటికే రెవెన్యూ రికార్డుల్లోని 600 గ్రామాలు మనుగడలో లేకుండా పోయాయి. రికార్డులకు, వాస్తవ పరిస్థితికి పొంతన కుదరకపోవడంతో రాష్ట్రంలో పల్లెల సంఖ్య ఎంతనేదీ స్పష్టత లేకుండా పోయింది. దీంతో గ్రామాల కచ్చితమైన వివరాలు చెప్పాలంటూ కేంద్రం అడగాల్సిన పరిస్థితి తలెత్తింది. 'ఈనాడు' ప్రతినిధి కొన్ని జిల్లాల్లో పర్యటించినప్పుడు.. ఇటీవలే ఖాళీగా మారిన కొన్ని గ్రామాలు కనిపించాయి. తెలంగాణలో గ్రామాల సంఖ్య ఎంతంటే ఒక్కో శాఖ ఒక్కో లెక్కను చెబుతుంటాయి. రాష్ట్ర అర్థ,గణాంక శాఖ లెక్క ప్రకారం.. రెవెన్యూ గ్రామాలు 10,434 ఉండగా భూపరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ మాత్రం ఆ సంఖ్యను 11,214గా చెబుతారు. ఇంకా 10,995 అనీ, 10,128 అనీ ఇలా.. ఒక్కో శాఖ ఒక్కో తీరుగా పేర్కొంటున్నాయి.

అక్కడ దేవుడు మాత్రమే మిగిలాడు

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం బండగూడ ఒక గోండు గిరిజనుల పల్లె. మొన్నటిదాకా 30 పక్కా ఇళ్లతో.. పచ్చటి పంట పొలాల మధ్య కళకళలాడుతుండేది. ఇప్పుడక్కడ మొండి గోడలు మాత్రమే మిగిలాయి. గ్రామస్థులంతా కలిసి ఒక పొడవాటి శిలను దేవుడిగా కొలుస్తూ రేకులతో కట్టుకున్న గుడి మాత్రమే మిగిలి ఉంది. ఆ పల్లెవాసులు అక్కడికి రెండు కిలోమీటర్ల దూరంలోని రాజంపేట అనే గ్రామానికి తరలిపోయి అక్కడే కొత్తగా ఇళ్లు కట్టుకొని జీవిస్తున్నారు. బండగూడలో ఉన్నప్పుడు అక్కడి పెందూరు లచ్చుభాయి అనే మహిళ భర్త, మరిది, బావ కొన్ని రోజుల వ్యవధిలో మృతి చెందగా, నెలల వ్యవధిలో మరో నలుగురు చనిపోయారు. కొంతమంది మతిస్థిమితం లేనట్లుగా ప్రవర్తించారు. అంతే.. పల్లెలో దుష్టశక్తులు ఉన్నట్లు పెద్దలు తీర్మానించేశారు. అంతాకలిసి తరలిపోయారు. బండగూడ చుట్టూ గ్రామస్థుల వ్యవసాయ భూములున్నా కొంతమంది వాటిలో సాగుకు సైతం ముందుకు రావటం లేదు.

కొత్త పల్లెలు ఇలా పుట్టుకొస్తున్నాయి..

మూఢనమ్మకాలకు తోడు ఆధిపత్య పోరాటాల్లో భాగంగా.. గ్రామంలోని సగం మంది తరలిపోయి కొత్త పల్లెల్ని ఏర్పాటు చేసుకొంటున్న ఘటనలూ చోటు చేసుకొంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని అర్జున కొలంగూడ గ్రామంలో ఒకరు పూనకంతో ఏదో చెప్పటంతో రెండు వర్గాల మధ్య వివాదానికి దారి తీసింది. దీంతో ఒక వర్గానికి చెందిన 25 కుటుంబాలవారు తమ ఇళ్ల పైకప్పుల్ని కూల్చివేసి.. అక్కడికి కిలోమీటర్ దూరంలో జంగుగూడ అనే కొత్త గ్రామాన్ని ఇటీవలే ఏర్పాటు చేసుకొన్నారు. పాత ఊరిలో బోరు ఉన్నా.. వేరే చోటికి వెళ్లి నీరు తెచ్చుకొంటున్నారు. ఇదే జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని రాంపూర్ పంచాయతీ సున్‌రావుగూడకు పటేలుగా ఎవరు ఉండాలనే విషయంలో అన్నదమ్ముల మధ్య రగిలిన వివాదం.. కొత్త పల్లె పుట్టుకకు దారితీసింది. కొండనీడ పడటం అరిష్టమంటూ కొన్ని పల్లెలు వేరే చోటికి మారుతున్నాయి.





బండగూడలో మిగిలింది ఈ దేవుడే

లేని గ్రామానికి రైతు సమన్వయ కమిటీ

గ్రామాలు అంతర్ధానమైనా రికార్డుల్లో మాత్రం వాటి పేర్లు ఉంటుండంతో వాటికి కొన్ని ప్రభుత్వ పథకాలు మంజూరవుతున్నాయి. కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని ఫకీర్‌పేట ఎప్పుడో మాయమైంది. రికార్డుల్లో అది రెవెన్యూ గ్రామంగా కొనసాగుతుండటంతో ఒక వీఆర్వో పోస్టు కూడా ఉంది. గ్రామానికి తాజాగా రైతు సమన్వయ కమిటీ ఏర్పాటుకు ఉత్తర్వులు వెలువడ్డాయి. భూపాలపల్లి జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండ్రేడు గ్రామం లేకున్నా అక్కడి భూములు మాత్రం దాని పరిధిలోనే ఉన్నట్లుగా రికార్డుల్లో రాస్తుంటారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని కాసన్నపల్లిదీ ఇదే పరిస్థితి. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంపై కొండనీడ పడుతోందనే మూఢనమ్మకంతో చాలా ఏళ్ల క్రితమే అక్కడి వారంతా తరలిపోగా గ్రామం పేరును మాత్రం సమీప ప్రాంతాలవారు ప్రస్తావిస్తూనే ఉంటారు. కానీ.. ఇప్పుడక్కడ ఒకప్పటి ఆలయం మాత్రమే మిగిలి ఉంది.

పొదల్ని తొలగించటంతో దెయ్యం మాయమైంది..

ప్రజల్ని చైతన్య పరిచే కార్యక్రమాలు చేపడితే కొంత మేర ఫలితాలు ఉంటాయని నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని కిసిగూడలో రుజువైంది. గ్రామంలో దెయ్యం తిరుగుతోందంటూ ఇటీవల స్థానికులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేసి గ్రామం నుంచి వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారు. ఆ సమయంలో అధికారులు, సేవా సంస్థల నిర్వాహకులు కలిసి గ్రామంలోని పొదలను తొలగించి పరిసరాలను శుభ్రపర్చటంతో దెయ్యం మాయమైంది. రాళ్లు కొట్టి జీవించే కార్మికులుండే ఈ గ్రామంలో మగవారు చనిపోతుండటం, ఊరిలోకి రెండుసార్లు కొండచిలువలు రావటంతో దుష్టశక్తులు ఉన్నాయని గ్రామస్థులు భ్రమించారు. మరోవైపు.. అమావాస్య వంటి రోజుల్లో పల్లెను విడిచిపెట్టి దూరంగా కొండలపై గడిపి వచ్చే మూఢనమ్మకం ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో కొనసాగుతోంది. నల్గొండ జిల్లా చందంపేట గిరిజన తండాల్లో మూఢనమ్మకాలను పారదోలేందుకు హైదరాబాద్‌లోని షీ టీం నేతృత్వంలో కళాజాత బృందాలు అప్పుడప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించాల్సిన అవసరముంది.

చనిపోవడం వల్లే



మా ఊరిలో 8 మంది చనిపోవటం వల్లే అంతాకలిసి బండగూడను వదిలివేయాల్సి వచ్చింది. మాకు మంచి వైద్యం అంది ఎవరూ చనిపోకుండా ఉన్నట్లైతే ఊరిని ఎందుకు విడిచిపెడతాం? అక్కడి నుంచి వచ్చాక మా ఆరోగ్యాలు బాగున్నాయి. అందువల్లే పాత ఊరు పొలాలవైపు కూడా కొంతమంది వెళ్లటం లేదు.

-లచ్చుభాయి, రాజంపేట, సిరికొండ మండలం, ఆదిలాబాద్ జిల్లా

ప్రభుత్వ లెక్కల ప్రకారం జనంలేని గ్రామాల సంఖ్య ఇదీ

జిల్లా	గ్రామాలు
జయశంకర్ భూపాలపల్లి	131
మంచిర్యాల	39
నిర్మల్	34
నిజామాబాద్	33
భద్రాద్రి కొత్తగూడెం	32
కామారెడ్డి	32
ఆదిలాబాద్	31
కుమరంభీం	31
మహబూబ్‌నగర్	24
నల్గొండ	16



కొత్త గ్రామం జంగుగూడలో ఏర్పాట్లు

సవరణ బడ్జెట్‌లో కొన్ని ప్రాజెక్టులకు కోత

- నీటిపారుదల రంగానికి కేటాయింపుల్లో రూ.4,950 కోట్ల తగ్గుదల
- కాళేశ్వరానికి మాత్రం పెరుగుదల

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవరించిన బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి సంబంధించి కొన్ని ప్రాజెక్టులకు భారీగా కోతపడింది. ఈ రంగానికి కేటాయించిన బడ్జెట్‌లో సుమారు రూ.4,950 కోట్ల మేర తగ్గించగా, దీనికి తగ్గట్లుగా సుమారు 15కు పైగా ప్రాజెక్టులకు సవరించిన బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి మాత్రం సవరించిన బడ్జెట్‌లో రూ. రెండు వేల కోట్లు అదనంగా పెరిగింది.

2017-18 బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.25 వేల కోట్లు కేటాయించగా, ఇందులో ప్రగతి పద్దు కింద రూ. 23,675.43 కోట్లు కేటాయించింది. మిగిలింది నిర్వహణ వ్యయం. సత్వర సాగునీటి ప్రయోజనం(ఏఐబీపీ), ఆర్ఐడీఎఫ్, ప్రపంచబ్యాంకు నుంచి వచ్చే రుణం పోనూ, రాష్ట్ర ప్రణాళిక నిధుల నుంచి రూ.22,350.99 కోట్లు కేటాయించింది. గురువారం ప్రవేశపెట్టిన 2018-19 బడ్జెట్‌లో 2017-18 కేటాయింపులకు సవరించిన బడ్జెట్‌ను కూడా వెల్లడించింది. దీని ప్రకారం నీటిపారుదల శాఖకు రూ.4959.54 కోట్లు తగ్గిపోయింది. దీనికి తగ్గట్లుగా ఎక్కువ ప్రాజెక్టులకు కేటాయింపులు తగ్గిపోయాయి. ఈ ప్రాజెక్టులకు పెండింగ్ బిల్లులు ఉన్నా, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచే చెల్లించే అవకాశం ఉంది. 2017-18లో అత్యధికంగా కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ.6256.57 కోట్లు కేటాయించి, దీనిని రూ. 8300 కోట్లకు పెంచారు. తర్వాత పాలమూరు-రంగారెడ్డికి రూ.నాలుగువేల కోట్లు కేటాయించగా, దీనికి భారీగా కోత పెట్టారు. రూ.1660.45 కోట్లకు తగ్గించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు భారీగా తగ్గించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికే రూ.వెయ్యికోట్ల నుంచి రూ.300 కోట్లకు చేరింది. నెట్టెంపాడులో రూ.235 కోట్ల నుంచి రూ.70 కోట్లకు వచ్చింది. ఎంఎఆర్‌పీ, ఎల్లంపల్లి, దేవాదుల, ప్రాణహిత, కంతనపల్లి, లోయర్‌పెన్‌గంగ, సీతారామ, దిండి ఎత్తిపోతల తదితర పథకాలకు భారీగా తగ్గించారు. బడ్జెట్ కేటాయింపుల నుంచి ఈ ఏడాది సుమారు రూ.11 వేల కోట్లు మాత్రమే చెల్లించారు. మొత్తమ్మీద రూ.20,050 కోట్లు చెల్లించినా, ఇందులో రూ.9103 కోట్లు కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి బ్యాంకులు ఇచ్చిన రుణం. ఈ నెలాఖరులోగా రాష్ట్ర ఖజానా నుంచి బ్యాంకులకు మార్జిన్ మనీ కింద, పెండింగ్ బిల్లులు కొంత మేర చెల్లించినా మరో రూ. రెండువేల కోట్లకు మించదు. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి సవరించిన బడ్జెట్ మేరకు కూడా ఖర్చు చేసే అవకాశం కనిపించడం లేదు.

బ్యాంకుల నుంచి మరింత రుణం

వచ్చే ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల నుంచి ఇంకా ఎక్కువ రుణం తీసుకొనే అవకాశం ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రెండు విడతలుగా రూ.22 వేల కోట్ల రుణం తీసుకొనేందుకు బ్యాంకులతో ఒప్పందం చేసుకోగా, ఇప్పటి వరకు రూ.తొమ్మిది వేల కోట్లు తీసుకొన్నారు. ఈ నెలాఖరులోగా కొంత, మిగిలిన మొత్తం వచ్చే ఏడాదిలోగా తీసుకోనున్నారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి, ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్ వరకు నీటిని మళ్లించే పనులకు ఈ రుణం నీటిపారుదల శాఖ తీసుకొంది. దేవాదుల, తుపాకులగూడెం, సీతారామ ఎత్తిపోతల, వరద కాలువ పథకాలకు కలిపి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్యాంకుల నుంచి రుణం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ నాలుగు ప్రాజెక్టుల పనులు పూర్తి కావడానికి సుమారు రూ.20వేల కోట్లు అవసరమవుతాయి. ఇందులో బ్యాంకుల నుంచి ఎంత రుణం తీసుకోవాలన్నది ఇంకా నిర్ణయం కాలేదు. అయితే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో ఇతర పనులకు కూడా బ్యాంకుల నుంచి రుణం తీసుకోవాలని నిర్ణయించినట్లు నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించిన సంప్రదింపులు బ్యాంకులతో జరుగుతున్నాయి. మల్లన్నసాగర్ దిగువన రిజర్వాయర్లు, కాలువల పనులకు, కాళేశ్వరంలో భాగంగానే నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో నీటిని సరఫరా చేసే పనులకు కూడా రుణం తీసుకోనుంది. బ్యాంకులు రుణం ఇచ్చే ప్రాజెక్టులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో 20 శాతం మార్జిన్‌మనీ, భూసేకరణ, పునరావాసానికి మాత్రమే బడ్జెట్ నుంచి ఖర్చు చేసే అవకాశం ఉంది.

ఈడీ కేసుల్లో కోర్టుకు హాజరైన జగన్

ఈనాడు, హైదరాబాద్: అక్రమాస్తుల వ్యవహారంలో ఇందూటెక్ జోన్, పెన్నా సిమెంట్స్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాఖలు చేసిన కేసులో నిందితులు శుక్రవారం ఈడీ ప్రత్యేక హోదా ఉన్న సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. ఇందూటెక్ జోన్, పెన్నా సిమెంట్స్‌కు సంబంధించి ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదులు(అభియోగ పత్రాలను) కోర్టు విచారణకు స్వీకరించి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నిందితులైన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, వి.విజయసాయిరెడ్డి, ఇందూ శ్యాంప్రసాద్‌రెడ్డి, నిమ్మగడ్డ ప్రసాద్, పెన్నా గ్రూపు ఛైర్మన్ పుత్తంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఏఎస్ అధికారి బి.పి.ఆచార్య హాజరయ్యారు. ఇండియా సిమెంట్స్‌కు సంబంధించిన కేసులో గ్రూపు ఛైర్మన్ ఎన్.శ్రీనివాసన్, ఆదిత్యనాథ్‌దాస్ తదితరులు హాజరయ్యారు. సీబీఐ నమోదు చేసిన కేసుల్లో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి, మాజీ గనులశాఖ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్ హాజరయ్యారు. శుక్రవారం సీబీఐ కోర్టు న్యాయమూర్తి సెలవులో ఉన్నందున తదుపరి విచారణను ఈనెల 23వ తేదీకి వేశారు.



ఒకదానికొకటి సంభాషిస్తున్నట్లు, సముద్రకెరటాలకు ఎదురేగుతున్నట్లు కనువిందు చేస్తున్న ఈ కొంగలు తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో కనిపించాయి. సముద్ర తీరంలో హొయలుపోతూ, మధ్యమధ్యలో కాసేపు ఆగి అక్కడ చేపలు పట్టుకుంటూ ఇలా విన్యాసాలు చేశాయి.

-ఈనాడు, కాకినాడ

ఖాతాదారుల సొమ్ముతో.. వడ్డీ వ్యాపారం

- వడ్డీ వసూలుకు జీతగాళ్ల నియామకం
- తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్యాషియర్ బాగోతం
- సగం ఖాతాలో జమ చేస్తూ మిగిలింది దారి మళ్లించినట్టు గుర్తింపు
- సీబీఐ దర్యాప్తులో వెలుగులోకి

ఈనాడు, హైదరాబాద్: ఖాతాదారుల నుంచి దోచుకున్న సొమ్ముతో వడ్డీ వ్యాపారం. నెలనెలా వడ్డీలు వసూలు చేసేందుకు వేతనంతో పనిచేసే మనుషులు. ఇదీ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్యాషియర్ జైపాల్‌రెడ్డి బాగోతం. పదేళ్ల కాలంలో ఆ బ్యాంకు ఖాతాదారులకు సంబంధించిన రూ.9 కోట్లు కొల్లగొట్టిన ఉదంతం ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై సీబీఐ.. జైపాల్‌రెడ్డితోపాటు పది మంది బ్యాంకు సిబ్బందిపై కేసులు నమోదు చేసింది. విచారణలో దోపిడీకి చెందిన అనేక ఆసక్తికర అంశాలను కనుగొన్న దర్యాప్తు అధికారులు.. ఖాతాదారుల నుంచి దోచుకున్న సొమ్మును తిరిగి వారికి ఇప్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.

సగానికి సగమే జమ

ఖాతాదారులు రూ.రెండు వేలు జమ చేస్తే క్యాషియర్ జైపాల్‌రెడ్డి వాస్తవంగా వారి ఖాతాలో రూ. వెయ్యి మాత్రమే జమ చేసేవాడు. రసీదు మాత్రం రూ.రెండు వేలకే ఇచ్చేవాడు. దీర్ఘకాలంగా ఇక్కడ పని చేయడం వల్ల కొద్దిమంది ఎంపిక చేసిన ఖాతాదారులను లక్ష్యంగా చేసుకొని దోపిడీకి పాల్పడేవాడు. 2006-17 మధ్య కాలంలో ఇలా 146 మంది ఖాతాదారులకు చెందిన దాదాపు రూ.8.94 కోట్లు కొల్లగొట్టాడు. తన ఖాతాలో నగదు తక్కువగా ఉందని జనవరి నెలలో రైతు రామిరెడ్డి ఫిర్యాదు చేయడంతో జైపాల్‌రెడ్డి బాగోతం బయటపడింది. దీనిపై దర్యాప్తు ఆరంభించిన సీబీఐ.. ఇలా దోచుకున్న సొమ్ముతో జైపాల్‌రెడ్డి చుట్టుపక్కల గ్రామాల్లో వడ్డీ వ్యాపారం చేసేవాడని గుర్తించింది. ఇందుకోసం రామచంద్రరావు అనే వ్యక్తిని ఉద్యోగిగా నియమించుకున్నాడని, అతనికి నెలకు రూ.14 వేల జీతం కూడా ఇచ్చేవాడని తేల్చింది.

ఆస్తులూ కూడబెట్టాడు

దోచుకున్న సొత్తుతో ఆయన అనేక ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టుకున్నట్లు కూడా గుర్తించిన దర్యాప్తు బృందాలు.. తమకున్న సమాచారం మేరకు మొత్తం 11 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పలు ఆస్తి పత్రాలు, వడ్డీ వ్యాపారానికి చెందిన దస్తావేజులు స్వాధీనం చేసుకోవడంతోపాటు.. దాదాపు రూ.2 కోట్ల వరకూ వడ్డీలకు పలువురికి అప్పుగా ఇచ్చినట్లు కూడా గుర్తించాయని సమాచారం. ఇతను దోచుకున్నదంతా ఖాతాదారుల సొమ్మే కాబట్టి.. వివిధ రూపాల్లో పెట్టుబడిగా ఉన్న ఆ సొమ్మును రాబట్టి ఖాతాదారులకు ఇప్పించేందుకు సీబీఐ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక పోలీసులు, ఖాతాదారులు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు, స్టేట్ బ్యాంక్ ఉద్యోగులతో ఒక కమిటీ వేశారు. దోచుకున్న సొత్తుతో జైపాల్‌రెడ్డి కూడబెట్టుకున్న ఆస్తులను కనుగొనడం, చట్టబద్ధంగా వాటిని విక్రయించి బాధితులకు ఇవ్వడం కమిటీ బాధ్యతగా సీబీఐ వర్గాలు పేర్కొంటున్నాయి.

దక్షిణాదిపై ఎన్నాళ్లీ అక్కసు

- రూపాయి చెల్లిస్తే .. కేంద్రం నుంచి వస్తోంది 47 పైసలే
- యూపీకి మాత్రం రూ.1.79 వెళుతోంది
- కర్ణాటక సీఎం విమర్శలు

ఈనాడు, బెంగళూరు: దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం తాత్సార ధోరణితో వ్యవహరిస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విమర్శించారు. పరిపాలనలో రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి కల్పించాల్సిన తరుణం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఫేస్‌బుక్‌లో ఆయన మాట్లాడుతూ "మనది వివిధ రాష్ట్రాల సమాహారంతో ఏర్పాటైన సమాఖ్య వ్యవస్థ అనే వాస్తవాన్ని కేంద్రం విస్మరిస్తోంది. దక్షిణాది రాష్ట్రాలు ఉత్తరాదిని ఆర్థికంగా ఆదుకుంటున్నా, కేంద్రం దక్షిణాది రాష్ట్రాల్ని ఏ విధంగానూ ప్రోత్సహించటం లేదు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు కేంద్రం నుంచి లభిస్తున్న ఆర్థిక సాయం కంటే చాలా ఎక్కువ మొత్తాన్ని ఈ రాష్ట్రాలు పన్ను రూపేణా చెల్లిస్తున్నాయి. కర్ణాటక నుంచి కేంద్రానికి జమ అయ్యే ప్రతి రూపాయికి ప్రతిగా 47 పైసలే అందుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌కు రూ.1.79 దక్కుతోంది. జనాభా ప్రాతిపదికన నిధుల్ని కేంద్రం ఇంకా ఎంతకాలం కేటాయిస్తూ పోతుంది? వియత్నాం మిరియాల్ని శ్రీలంక ద్వారా దిగుమతికి ఒప్పందం కుదుర్చుకోవడంతో కర్ణాటక, కేరళలోని మిరియాల రైతుల బతుకులు బజారుపాలయ్యాయి. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతికి ఇస్తున్నంత ప్రాధాన్యం ఎగుమతికి ఇవ్వటం లేదు. రైతుల సంక్షోభానికి ఇది ప్రముఖ కారణం." అని సిద్ధరామయ్య డిమాండ్ చేశారు.

సీఎం కాన్వాయ్‌కి అడ్డువచ్చిన వ్యక్తిపై కేసు నమోదు

రసూల్‌పురా, న్యూస్‌టుడే: తాగిన మైకంలో సీఎం కాన్వాయ్‌కి అడ్డువచ్చిన వ్యక్తిని కార్ఖానా పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. మియాపూర్‌కు చెందిన బాలాజీ(30) జేబీఎస్ వద్ద ఓ హోటల్లో పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం 4.30 నిముషాల ప్రాంతంలో సీఎం కాన్వాయ్ ఫాంహౌస్ నుంచి కార్ఖానా మీదుగా వెళ్తుండగా పైలట్ వాహనానికి అడ్డువచ్చాడు. కాన్వాయ్‌లో మొదటి వాహనం కొద్దిగా నెమ్మదించగా అక్కడే ఉన్న ఎస్సై కేశవులు, ట్రాఫిక్ ఏఎస్సైలు వెంటనే అతడిని పక్కకు తప్పించారు. అనంతరం అతన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై మహంకాళి ఏసీపీ వినోద్‌కుమార్‌ను వివరణ కోరగా కాన్వాయ్‌కు అడ్డువెళ్లేలోపే తమ సిబ్బంది అతడిని పక్కకు తప్పించారని తెలిపారు.

15 శాతం అన్‌రిజర్వ్‌డ్ కోటా లేనట్లే!

- ఏ విభాగంలో డిప్లొమా చేసినా కోరుకున్న డిగ్రీలో చేరొచ్చు
- పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో మార్పులు!

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో పీజీ వైద్యవిద్య ప్రవేశాల్లో ఈ ఏడాది నుంచి కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. 15 శాతం అన్‌రిజర్వ్‌డ్ సీట్ల కోటాను ఎత్తేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇన్‌సర్వీస్ వైద్యులు ఏ విభాగంలో డిప్లొమా చేస్తే అదే విభాగంలోనే పీజీ డిగ్రీ చేయాలనే నిబంధనలోనూ వెసులుబాటు తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ఏడాది ప్రవేశాల్లోనే మార్పులకు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వైద్యవిద్య సీట్ల భర్తీలో 85 శాతం సీట్లు స్థానిక విద్యార్థులకు.. 15 శాతం సీట్లను అన్‌రిజర్వ్‌డ్ కోటా కింద ఇరు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులతో భర్తీ చేస్తున్నారు. తాజాగా అఖిల భారత వైద్యవిద్య సీట్ల కూటమిలో రెండు తెలుగు రాష్ట్రాలు చేరాయి. దీంతో రాష్ట్రాలు తమ వద్దనున్న మొత్తం సీట్లలో 50 శాతం సీట్లను ఆ కూటమికి ఇవ్వాల్సి వస్తుంది. ఈ మేరకు తెలంగాణ నుంచి సుమారు 360 సీట్లు అఖిల భారత సీట్ల కూటమిలో చేరగా.. తెలంగాణ విద్యార్థులు ఆ కూటమిలోని సుమారు 8 వేల పీజీ సీట్లను దక్కించుకోవడానికి పోటీలో నిలిచే అవకాశం ఉంది. దీంతో తెలంగాణలో 15 శాతం అన్‌రిజర్వ్‌డ్ కోటాను ఎత్తేయాలని సూత్రప్రాయంగా నిర్ణయానికొచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే ప్రభుత్వ వైద్యంలో పనిచేస్తున్న వైద్యులు పీజీలో చేరడంలో ప్రస్తుతమున్న రిజర్వేషన్ విధానాన్ని కూడా రద్దు చేసి.. గ్రామీణ, మారుమూల, పట్టణ ప్రాంతాల్లో పనిచేసిన వారికి ప్రాంతాన్ని బట్టి కొన్ని చొప్పున మార్కులను జతపర్చాలని కూడా యోచిస్తున్నారు. ఈ విధానం కూడా ఏపీలో అమల్లో ఉండటంతో రెండింటిపైనా ఇరు రాష్ట్రాల వైద్యఆరోగ్య శాఖ, ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. ఇందులో భాగంగానే న్యాయపరమైన చిక్కులు ఎదురవకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. న్యాయశాఖ నుంచి సమాచారమొచ్చిన అనంతరం పీజీ వైద్యవిద్య ప్రవేశాలపై ఉత్తర్వులు వెలువడతాయని రాష్ట్ర వైద్యవర్గాలు తెలిపాయి.

తితిదే ఆన్‌లైన్ సేవల రుసుం తగ్గింపు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను వినియోగించుకునే భక్తులకు సేవా రుసుం తగ్గించేందుకు దేవస్థానం చర్యలు తీసుకుంది. ఆర్జిత సేవలు, వసతి, ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఈ-హుండీ, ఈ- డొనేషన్ తదితర సేవలకు తగ్గింపు ఛార్జీలు వర్తిస్తాయి. ఆన్‌లైన్ సేవల సేవా రుసుం భారం అధికంగా ఉన్నట్లు భక్తుల నుంచి తరచూ సూచనలు, ఫిర్యాదులు అందాయి. దీనిపై తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులతో సంప్రదింపులు జరపడంతో సానుకూల స్పందన లభించింది. క్రెడిట్ కార్డు చెల్లింపులపై సేవా రుసుం 1.5 నుంచి 0.5 శాతానికి తగ్గింది. డెబిట్ కార్డు ద్వారా అయితే రూ.2 వేల వరకు ఎలాంటి రుసుం లేకుండా మినహాయింపు వర్తిస్తుంది. రూ.2 వేల పైబడి చెల్లింపులపై 1 శాతం నుంచి 0.5 శాతానికి తగ్గింది. నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపులపై ఇప్పటి దాకా రూ.1000కి రూ.16 వసూలు చేస్తుండగా ఇకపై రూ.7 మాత్రమే వసూలు చేయనున్నాయి. ఈ తగ్గింపు వసూళ్లు ఈనెల 14 నుంచే అమల్లోకి వచ్చాయి.

ఘాట్‌లో బ్యాటరీ బస్సు ప్రయోగం విజయవంతం



ఈనాడు, తిరుపతి: తిరుమల పరిధిలోని శేషాచల కొండలను కాలుష్యరహితంగా తీర్చిదిద్దే ప్రక్రియలో మొదటి అడుగుపడింది. శుక్రవారం బ్యాటరీతో నడిచే ఎలక్ట్రికల్ బస్సును అధికారులు ప్రయోగాత్మకంగా పరిశీలించారు. అనంతరం ఘాట్ రోడ్డు మీదుగా తిరుమల వరకు విజయవంతంగా నడిపారు. తితిదే చరిత్రలోనే ఎలక్ట్రికల్ బస్సు తిరుమలకు చేరుకోవడం ఇదే తొలిసారి. రూ.3 కోట్లతో కొనుగోలు చేసిన ఈ బస్సు సేవలు నేటి(శనివారం) నుంచి శ్రీవారి భక్తులకు అందుబాటులోకి రానున్నాయి.

అలిపిరి తనిఖీ కేంద్రంలో.. నకిలీ తుపాకీ స్వాధీనం

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి సమీపంలోని అలిపిరి తనిఖీ కేంద్రంలో గురువారం అర్ధరాత్రి ఒక వ్యక్తి నుంచి నకిలీ తుపాకి, చాకును తితిదే నిఘా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి నుంచి తిరుమలకు నడిచి వెళ్లే మార్గంలోని లగేజీ తనిఖీ కేంద్రం వద్ద కర్ణాటకకు చెందిన సుబ్రమణి అనే వ్యక్తి సంచిలో ఈ నకిలీ తుపాకిని గుర్తించి తిరుమల టూటౌన్ పోలీసులకు అప్పగించారు.

అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామి భారత్

వాషింగ్టన్: భారత్, అమెరికా మధ్య సంబంధాలు సమీప భవిష్యత్తులో మరింత బలపడతాయని 'అమెరికా పసిఫిక్ కమాండ్' కమాండర్ అడ్మిరల్ హ్యారీ హారిస్ విశ్వాసం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యం అమెరికాకు 'అతిపెద్ద వ్యూహాత్మక అవకాశం'గా భారత్‌ను ఆయన అభివర్ణించారు. సెనేట్ సాయుధ సర్వీసుల కమిటీతో సమావేశంలో హ్యారీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రకటన
[illegible] I.S.O.P.No.1280/2016 [illegible]
[illegible] M.V. [illegible] 91776 51008 [illegible] 02-04-2018 [illegible]
[illegible]-03-2018
Sd/- [illegible]

శ్రీరామ నవమికి ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలంలో ఈ నెల 18 నుంచి వచ్చే నెల 1 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ఘనంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ నెల 26న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం, ఆ తర్వాత రోజు పట్టాభిషేకం నిర్వహిస్తున్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ అధ్యక్షతన శుక్రవారం ఆలయంలో సమీక్ష నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ప్రముఖులకు, సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. గోడపత్రికలద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రసాదాలు, తలంబ్రాలు భక్తులకు అందేలా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ఈవో ప్రభాకర శ్రీనివాస్‌ను ఆదేశించారు. పారిశుద్ధ్యానికి, పూల మొక్కలను పెంచేందుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యేలు సున్నం రాజయ్య, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జడ్పీ ఛైర్‌పర్సన్ కవిత పాల్గొన్నారు.

'ఈ-వేలం' ద్వారా లీజులు

- గనులు,ఇసుక అక్రమాలను ఉపేక్షించం
- సమీక్షలో మంత్రి కేటీఆర్



శుక్రవారం హైదరాబాద్‌లో గనుల శాఖ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి కేటీఆర్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: రాష్ట్రంలోని గనులు, ఇసుక రేవు(రీచ్)లను ఈ-వేలం ద్వారా లీజుకు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గనులశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అక్రమ మైనింగ్‌ను ఉపేక్షించేది లేదన్నారు. ఎంతటి వారైనా ఒత్తిడికి గురికాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గతేడాది వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయాల పరిధిలో 354 తనిఖీలు నిర్వహించి, 74 ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సరైన కార్యకలాపాలు నిర్వహించని 477 లీజులను రద్దు చేశామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఈ-పాలసీని చట్టరూపంలోకి తీసుకువస్తామన్నారు. గనులశాఖలో జియోఫెన్సింగ్, జియోట్యాగింగ్, ఉపగ్రహచిత్రాలు, డ్రోన్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతం చేయాలన్నారు. త్వరలో తీసుకురానున్న మైనింగ్ పాలసీలో అత్యుత్తమ విధానాలు చేర్చాలని సూచించారు. సున్నపురాయి గనులకు అంతర్జాతీయస్థాయిలో వేలం నిర్వహించాలన్నారు. పర్యావరణ సమతుల్యత కోసం రాతి ఇసుక (రాక్ సాండ్) వినియోగాన్ని పెంచాలన్నారు. సాగునీటి, ఆర్‌అండ్‌బీ శాఖలు చేపట్టే నిర్మాణాల్లో దీని వినియోగంపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టీఎస్ఎండీసీ సైతం రాతి ఇసుక క్రషర్ల ఏర్పాటును పరిశీలించాలని, ఒక్క ఫోన్‌తో ఎవరికైనా ఇసుక ధర తెలిసే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

లక్ష్యాన్ని చేరిన గనుల శాఖ: ఈ ఆర్థిక సంవత్సరానికి గనులశాఖ ఆదాయం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుందని మంత్రి తెలిపారు. రూ.3,166 కోట్లకు గాను మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా ఫిబ్రవరి నెలాఖరు నాటికి సుమారు రూ.3,500 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఇసుక అక్రమాలపై ఉక్కుపాదం మోపడంతోనే ఇది సాధ్యమైందన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ విషయంపై త్వరలోనే కేంద్ర గనుల, స్టీల్ శాఖ మంత్రులను కలవాలని నిర్ణయించారు. గనులశాఖ డైరెక్టర్ సుశీల్‌కుమార్, టీఎస్ఎండీసీ ఎండీ మల్సూర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటానికే సర్కారు పరిమితం

కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత జీవన్‌రెడ్డి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన తెరాస సర్కారు.. బడ్జెట్‌లో ప్రచార ఆర్భాటానికే పరిమితమైందని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత జీవన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలపై ఎక్కడ నిలదీస్తారోనన్న భయంతోనే.. తమ పార్టీ సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. ఏపీకి ప్రత్యేకహోదా ఇవ్వకపోవడంతో ఎన్డీఏ ప్రభుత్వంపై తెదేపా అవిశ్వాస తీర్మానం పెట్టిందని... దీనికి తెరాస ఎంపీలు మద్దతు తెలిపితే విభజన చట్టంలోని హామీలైన ఎయిమ్స్, బయ్యారం ఉక్కు కర్మాగారం వంటివి చర్చకొస్తాయన్నారు. కానీ గిరిజనులు, ముస్లింల రిజర్వేషన్ల కోసం ఆందోళన చేస్తూ అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు రాకుండా సభకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇదంతా ప్రధాని మోదీ ఆడిస్తున్న నాటకంలో భాగమని విమర్శించారు.

మోదీతో తెరాస చీకటి ఒప్పందం: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌టుడే: ప్రధాని మోదీతో తెరాస చీకటి ఒప్పందం కుదుర్చుకున్నట్లు పార్లమెంటు సాక్షిగా బట్టబయలైందని కాంగ్రెస్‌నేత, ఎమ్మెల్యే ఎ.రేవంత్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. పార్లమెంటులో తెదేపా, వైకాపా మోదీపై పెట్టిన అవిశ్వాసం చర్చకు రాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించారన్నారు. మోదీకి, భాజపాకు వ్యతిరేకంగా కొత్త కూటమి తయారు చేస్తున్నానని ప్రకటించిన కేసీఆర్..అవిశ్వాసానికి ఎందుకు మద్దతు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

సీసీ కెమెరాల వీడియో ఫుటేజీ ఇవ్వండి

స.హ.చట్టం కింద దరఖాస్తు చేసుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఈ నెల 12వ తేదీకి సంబంధించి సమాచార హక్కు చట్టం ప్రకారం శాసనసభలో అమర్చిన అన్ని సీసీ కెమెరాల వీడియో ఫుటేజీని డీవీడీ రూపంలో 48 గంటల్లో పంపించాలని శాసనసభ సభ్యత్వాన్ని కోల్పోయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం శాసనసభ కార్యదర్శి కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ అంశంపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి సభాపతికి దరఖాస్తు చేసిన విషయం తెలిసిందే. ఒకవేళ 48 గంటల్లో సమాచార హక్కు చట్టం కింద వివరాలు ఇవ్వకుంటే... సంబంధిత అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునే బాధ్యత గలిగిన అధికారి వివరాలను తెలియజేయాలని అందులో కోరారు.

ఏఐసీసీ ప్లీనరీకి తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణ కాంగ్రెస్ నేతలు దిల్లీ బాట పట్టారు. ఈ నెల 18 వరకు దిల్లీలో జరగనున్న ఏఐసీసీ ప్లీనరీ సమవేశాల్లో పాల్గొనేందుకు టీపీసీసీ ముఖ్యనాయకులతో పాటు ఏఐసీసీలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలు దిల్లీ వెళ్లారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క, సీఎల్పీ నేత జానారెడ్డి, మండలిలో విపక్షనేత షబ్బీర్‌అలీ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు శుక్రవారం ఉదయమే వెళ్లారు. మరికొంత మంది శనివారం వెళ్లనున్నారు. శాసనసభ సభ్యత్వం కోల్పోయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్ కూడా ప్లీనరీకి హాజరుకానున్నారు.

మధ్యమానేరు నిర్వాసితులకు న్యాయం చేయాలి

ముఖ్యమంత్రికి తెదేపా తెలంగాణ అధ్యక్షుడు రమణ లేఖ

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: మధ్యమానేరు ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రాజన్నసిరిసిల్ల జిల్లా మానువాడ గ్రామ నిర్వాసితులకు న్యాయం చేయాలని తెదేపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమణ శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. 'అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం చేసింది. తెలంగాణ ఏర్పడ్డాక అధికారులు, మంత్రులు వచ్చి హామీ ఇచ్చారే కానీ బాధితులకు న్యాయం చేయలేదు. దీంతో అప్పుల పాలైన గ్రామస్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు'అని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే పరిహారం చెల్లించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

మోదీ గాలి బలంగానే ఉంది

- తెరాసకు కమలమే ప్రత్యామ్నాయం
- పదాధికారుల భేటీలో భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్. చిత్రంలో రాంచందర్‌రావు, లక్ష్మణ్

ఈనాడు, హైదరాబాద్: ఉప ఎన్నికల ఫలితాలతో నిరాశపడొద్దని, దేశవ్యాప్తంగా నరేంద్రమోదీ గాలి బలంగా ఉందని.. కేంద్రంలో 2019లోనూ ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకునే పరిస్థితి లేదని, సంస్థాగతం బలోపేతంపై ప్రత్యేక దృష్టిపెడితే భాజపాయే ప్రత్యామ్నాయం అవుతుందని చెప్పారు. శుక్రవారమిక్కడ భాజపా కార్యాలయంలో రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో స్థానిక పరిస్థితులు, అతివిశ్వాసం కారణంగానే భాజపా ఓడిపోయిందని, పార్టీ భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు పునరావృతమవ్వకుండా చూసుకుంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఒక్కో బూత్ పరిధిలో పార్టీపరంగా ఆరు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల ఆరోగ్యం, రైతుల కోసం కేంద్రం తీసుకువచ్చిన పథకాల్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

తెదేపా వీడినా భాజపా బలం తగ్గదు

తెదేపా వెళ్లిపోవాలని భాజపా కోరుకోలేదని, చంద్రబాబే ఎన్డీయే నుంచి వెళ్లారని, ఏపీలో పరిస్థితులు ఆయనకు వ్యతిరేకంగా ఉన్నాయని సమావేశంలో అరుణ్‌సింగ్ పేర్కొన్నట్లు సమాచారం. తాజా పరిణామంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో భాజపా స్వతహాగా ఎదిగేందుకు అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించినట్లు తెలియవచ్చింది. ఎన్డీయేలో చాలా పార్టీలున్నాయి. ఒకపార్టీ వెళ్లినా ఇబ్బందిలేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం. సమావేశంలో పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కె.లక్ష్మణ్, శాసనసభాపక్షనేత జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి పాల్గొన్నారు. తర్వాత ఓబీసీ మోర్చా నేతలతో, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులతో అరుణ్‌సింగ్ విడివిడిగా సమావేశమయ్యారు.

రాష్ట్రం అప్పు రూ.2 లక్షల కోట్లు దాటింది

- కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ నిరూపించగలరా?
- భాజపా శాసనసభాపక్ష నేత జి.కిషన్‌రెడ్డి సవాలు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: వివిధ కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న దానితో కలిపి రాష్ట్రం అప్పు రూ.2లక్షల కోట్లు దాటిందని భాజపా శాసనసభాపక్ష నేత జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది నిజం కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ నిరూపించగలరా? అని సవాలు విసిరారు. అసెంబ్లీ మీడియాహాలులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం చేసిన అప్పులతో ఒక్కో కుటుంబంపై రూ.2,53,432 రుణభారం పడుతోందన్నారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు తెచ్చారని.. వీటిని ఏవిధంగా చెల్లిస్తారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కొత్త జిల్లాల ప్రకారం ఇంకా 12 జిల్లాల రైతులకు రుణమాఫీ జరగకున్నా.. రాష్ట్రంలో మాఫీ ప్రక్రియ పూర్తయిందని ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ బడ్జెట్ ప్రసంగంలో ఎలా చెబుతారని ప్రశ్నించారు. సుమారు రూ.32వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని.. వీటిని బడ్జెట్‌లో ఎందుకు ప్రస్తావించలేదో సమాధానం చెప్పాలన్నారు. రుణాలు, కేంద్రప్రభుత్వ నిధుల కోసం తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఆరోపించారు. కాగ్ నివేదికలో ఇవన్నీ బయటకు వస్తాయన్నారు. రాష్ట్ర జనాభాలో 28శాతం నివాసముంటున్న హైదరాబాద్‌కు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడగాలే తప్ప.. జగన్, పవన్‌కళ్యాణ్‌తో కుమ్మక్కయ్యారని తమ పార్టీపై ఆరోపణలు చేయడం తగదన్నారు. చిన్న పార్టీలు, మూడోఫ్రంట్ వల్ల దేశంలో అస్థిరత వస్తుందన్నారు.

అంకెలు చూసి నమ్మే పరిస్థితి లేదు: తమ్మినేని

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: ప్రజలు బడ్జెట్ అంకెలనుచూసి ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారమిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బడ్జెట్ కేటాయింపులకు ఖర్చుకు పొంతనే ఉండటం లేదని విమర్శించారు. బడ్జెట్‌ను అన్ని పక్షాలు వ్యతిరేకిస్తున్నందున కేటాయింపులు, ఖర్చుల తీరుతెన్నులపై ప్రజలకు వాస్తవాలు వివరిస్తూ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బీఎల్ఎఫ్)కు ఆదరణ పెరుగుతోందని.. వచ్చే ఎన్నికల్లో 119స్థానాల్లో పోటీచేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో పొత్తులపై స్పందిస్తూ.. కాంగ్రెస్, భాజపా, తెరాస మినహా ఎవరితోనైనా కలిసి పనిచేస్తామని చెప్పారు.

19న జిగ్నేష్ మేవాని రాక.. ఈ నెల 19న గుజరాత్ ఎమ్మెల్యే, సామాజిక ఉద్యమకారుడు జిగ్నేష్ మేవాని హైదరాబాద్ రానున్నట్లు తమ్మినేని తెలిపారు. గోల్కొండ కూడలిలో బీఎల్ఎఫ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాజన పాదయాత్ర వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే సభలో పాల్గొంటారని చెప్పారు.

తెరాస ప్రస్థానంలో అన్నీ విధ్వంసాలే: మంద కృష్ణ మాదిగ

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: ఇరవైనాలుగేళ్ల ఉద్యమ యాత్రలో తాము ఏనాడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని, అదే తెరాస పదమూడేళ్ల ప్రస్థానంలో అన్నీ విధ్వంసాలేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అసెంబ్లీ సాక్షిగా తమను అణచివేస్తానని సీఎం కేసీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. కేసీఆర్, వైఎస్, ముద్రగడ ఇలా అందరూ నిరాహార దీక్షలు చేసినవారేనని, వారి ఆరోగ్యం క్షీణించిన తర్వాతే అరెస్టు చేశారని, తాను దీక్షకు కూర్చున్న అయిదు నిమిషాలకే అరెస్టు చేయడంలో అంతర్యమేంటో ప్రజలు గుర్తించారన్నారు. అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సాధిస్తామని మాట్లాడారని, అది ఆయన అబద్ధాలకు పరాకాష్టగా వర్ణించారు. దిల్లీలో పోరుకు సిద్ధమవుతున్నామని కృష్ణ మాదిగ తెలిపారు. ఈ నెల 17న అన్నిపార్టీల పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలు అందజేస్తామని, 20న అక్కడే దీక్షలు, ధర్నాలు చేపడతామన్నారు. 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ముగిసేవరకు దిల్లీలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

నిరంతర విద్యుత్తుపై పునరాలోచించాలి

- తెఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం



శుక్రవారం సూర్యాపేటలో వేరుసెనగ రైతుల సమస్యలు తెలుసుకుంటున్న కోదండరాం, యోగేంద్రయాదవ్

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొనసాగుతున్న 24 గంటల విద్యుత్తుతో భూగర్భజలాలు పూర్తిస్థాయిలో తగ్గి వరి పంట ఎండిపోతుందని.. ఈ నేపథ్యంలో నిరంతర విద్యుత్తుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని తెలంగాణ రాజకీయ ఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం అన్నారు. వరి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరుతూ ఐకాస, స్వరాజ్ అభియాన్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎంఎస్పీ సత్యాగ్రహం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను స్వరాజ్ అభియాన్ పార్టీ వ్యవస్థాపకులు, జైకిసాన్ ఆందోళన కన్వీనర్ యోగేంద్రయాదవ్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు కందులు, వేరుసెనగ రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ విచిత్రంగా ఉందని, కార్పొరేషన్ల పేరుతో తీసుకు వస్తున్న అప్పులకు వడ్డీ చెల్లించేందుకే ఒక బడ్జెట్ సరిపోతుందని అన్నారు. యోగేంద్రయాదవ్ మాట్లాడుతూ.. దేశంలో పంటలకు మద్దతు ధర ఇవ్వకపోవడంతో 32 వేల కోట్లు రూపాయలు రైతులు నష్టపోయారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అనంతరం కోదాడలో 'వ్యవసాయ సంక్షోభంపై రైతాంగ సమాలోచన' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో వారు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యు (భూసేకరణ) శాఖ :: ఫారం - 7

ఫైల్ నెం.ఎఫ్/106/2015 తేది: 22.02.2018

KAVERI SEED 475.90 (493.75) 27686
KCP LTD 115.30 (117.20) 15596
KNR CONSTRUC 293.70 (294.70) 20256
LANCO INDUS 333.45 (343.40) 22232
LANCO INFRAT 1.21 (1.16) 2603960
LAURUS LABS 525.70 (533.75) 12369
LOKESH MACH 58.70 (59.05) 12384
MADHUCON PRO 24.20 (24.50) 35820
MIC ELECTRON 6.11 (6.12) 65497
MOLD-TEK.TEC 53.35 (54.95) 67947
MOLDTK PLA 317.40 (327.10) 4556
NAGARJAGRICH 42.80 (44.35) 18550
NATCO PHARMA 792.05 (786.85) 40667
NAVA BH VENT 138.35 (139.60) 19855
NCC 122.50 (126.45) 226504
NCL IND 224.75 (229.35) 58487
NEULAND LAB 722.55 (702.05) 17438
NIHAR INFO 14.10 (13.48) 390
PANYAM CEMEN 42.90 (44.35) 9743
PENNER IND 54.65 (55.90) 49462
PIONEER DIST 189.85 (187.45) 1444
PITTI LAMIN 86.35 (87.60) 19765
POKARNA 192.60 (194.75) 19205
PRAJAY ENGS 12.71 (12.59) 21789
PRISM CEMENT 115.40 (115.90) 88869
PRUDENTL PHA 4.22 (3.94) 642304
RAIN INDUSTR 386.50 (390.35) 283843
RAM INFORMAT 41.40 (41.65) 5300
SAMKRG PIST 292.90 (290.10) 1063
SATVAH. ISPA 19.55 (19.70) 10591
SMS PHARMA 77.40 (79.65) 8357
SPHERE GLOBA 34.85 (36.60) 7595
SREE RAYAL A 55.15 (56.55) 124158
SRINIVASA SH 56.65 (58.20) 11649
STEEL EXCHAN 26.85 (26.30) 84111
SUJANA METAL 1.27 (1.26) 16624
SUJANA UNIVE 0.70 (0.69) 192609
SUVEN PHARMA 178.70 (183.05) 23446
TAJ GVK HOTE 158.15 (161.15) 692
TANLA 35 (34.70) 146683
TERA SOFTWAR 47.10 (49.40) 8448
VICEROY HOTE 15.60 (15.20) 84759
VIJAY TEXTIL 44.50 (44.95) 529
VIMTA LABS 199 (201.45) 2834
VISTA PHARMA 41.85 (42.30) 150903
VIVIMED LABS 77.80 (78.75) 108060
YBRANT DIGIT 5.12 (5.15) 322095
ZENTECH 124.70 (129.55) 26988

జియో.. ఈశా వల్లే



● 2011లో అంకురార్పణ చేసింది తనే

● నవ యువతకు ప్రతీక ఆకాశ్: ముకేశ్ అంబానీ

లండన్: జియో సంచనలం అంతా ఇంతా కాదు. వచ్చిన రెండేళ్లలోనే భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ డేటా వినియోగ దేశంగా నిలిపింది. అయితే జియో పుట్టుకకు కారణం తన కుమార్తె ఈశా అంబానీయేనని రిలయన్స్ ఇండస్ట్రీస్ ముకేశ్ అంబానీ పేర్కొన్నారు. 'డ్రైవర్స్ ఆఫ్ ఛేంజ్' అవార్డును అందుకున్న సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భారత మొబైల్ ఫోన్ మార్కెట్లోకి దూసుకురావడం కోసం జియో ఏకంగా 31 బిలియన్ డాలర్ల పెట్టుబడులను పెట్టింది. 2016లో కార్యకలాపాలు ప్రారంభించిన జియో ఉచిత కాల్ సేవలు, చౌక రేట్లకే అధిక వేగం గల డేటాను అందించి ఇతర కంపెనీలకు గట్టిపోటీదారుగా మారింది. కార్లు, ఇళ్లు, వ్యాపార సంస్థల్లోనూ కొత్త తరం డేటా సేవలను అందించడానికి ఈ కంపెనీ సిద్ధమవుతోంది. మనకున్న యువ నైపుణ్యం కారణంగా 2028 కల్లా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని అంబానీ జోస్యం చెప్పారు. ఆ కార్యక్రమంలో ఆయన ఏం మాట్లాడారంటే..

'జియో ఆలోచన 2011లో నా కుమార్తె ద్వారా వచ్చింది. అప్పుడు తను యేల్ యూనివర్సిటీలో విద్యార్థిగా ఉంది. సెలవులకు ఇంటికి వచ్చింది. తనకు సంబంధించిన ప్రాజెక్టు వర్క్ ఏదో పూర్తి చేయాలని చూస్తోంది. అయితే ఇంటర్నెట్ సహకరించడం లేదు. 'నాన్నా.. మన ఇంట్లో ఇంటర్నెట్ వేగం అస్సలు లేదు' అని నాతో చెప్పింది. పక్కనే ఉన్న ఆకాశ్(ఈశా కవల సోదరుడు) మాట్లాడుతూ 'మనమింకా పాత ప్రపంచంలోనే ఉన్నాం. వాయిస్ కాల్స్‌కు డబ్బులు కడతున్నాం. కొత్త ప్రపంచంలో ప్రతిదీ డిజిటలే'నని నాతో అన్నాడు. అప్పుడే జియో ఆవిర్భావానికి అడుగు పడింది. ఈశా, ఆకాశ్‌లు భారత యువ తరానికి చెందినవారు. చాలా సృజన ఉన్న వాళ్లు. విజయకాంక్ష ఉన్నోళ్లు. ప్రపంచంలో అత్యుత్తమంగా ఉండడానికి ఆతృతగా ఉన్న వాళ్లు. ఈ యువ భారతీయులు నన్ను బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ గురించి చెప్పి ఒప్పించారు. భారత్ సాంకేతికత విషయంలో వెనకబడి ఉండకూడదన్నారు. ఆ సమయంలో భారత్‌లో నెట్ అనుసంధానం చాలా తక్కువగా ఉండేది. డేటా కొరత ఉండడమే కాదు.. దాని ధర చాలా ఎక్కువగా ఉండేది. చాలామంది భారతీయులకు అది అందనంత ఎత్తులో ఉండేది. కానీ.. జియో వచ్చాక దేశంలో ప్రతీ ఒక్కరికి అందుబాటులోకి తీసుకొచ్చాం. సెప్టెంబరు 2016లో జియోను ప్రారంభించాం. ఇప్పటికే అది భారత్‌లో ఓ గొప్ప మార్పుగా అవతరించింది. అమెరికా 1జీ మొబైల్ నెట్‌వర్క్, ఐరోపా 2జీ, చైనా 3జీతో ముందడుగు వేయగా.. జియో ప్రపంచంలోనే అతిపెద్ద 4జీ ఎల్‌టీఈ నెట్‌వర్క్‌గా మారింది. 2019 కల్లా 4జీలో భారత్‌ను అగ్రగామిగా నిలబెడతాం. భారత్ వ్యాప్తంగా 2జీ నెట్‌వర్క్‌ను తీసుకురావడానికి 25 ఏళ్లు పట్టింది. కానీ జియో కేవలం మూడేళ్లలో 4జీ ఎల్‌టీఈ నెట్‌వర్క్‌ను నిర్మించింది. 5జీకి కూడా ఇపుడు సిద్ధంగా ఉంది.'



ఈనాడు బిజినెస్



మారుతీ.. పోటీ కాలం!

● యుటిలిటీ విభాగంలో కంపెనీల హోరాహోరీ

● త్వరలో హ్యుందాయ్ క్రెటా, రెనో డస్టర్ కొత్త మోడళ్లు

● ఆకర్షణీయ ధరలతో టాటా మోటార్స్ జోరు

ముంబయి: దేశీయ వాహన విభాగంలో తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్న మారుతీ సుజుకీకి ప్రత్యర్థి సంస్థల నుంచి పోటీ తీవ్రతరమవుతోంది. ముఖ్యంగా యుటిలిటీ వాహన విభాగంలో అగ్రస్థానం కోసం మారుతీతో కంపెనీలు హోరాహోరీగా పోటీపడుతున్నాయి. ఇతర వాహన సంస్థలు కొత్త మోడళ్లు, ఆకర్షణీయ ధరల రూపంలో వినియోగదారులను ఆకట్టుకునే యత్నం చేస్తున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం (2018-19)లో కాంపాక్ట్ యుటిలిటీ వాహన విభాగంలో పోటీ తీవ్రతరం కానుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మార్కెట్ వాటా పెంచుకోవడమే లక్ష్యంగా.. హ్యుందాయ్ మోటార్ ఇండియా కాంపాక్ట్ యుటిలిటీ మోడల్ క్రెటాలో కొత్త వెర్షన్‌ను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇక రెనో నిస్సాన్ సైతం కొత్త డస్టర్ వెర్షన్‌పై దృష్టి సారించింది.

నెక్సాన్ రాకతో..: ఆకర్షణీయమైన ధరలు, సరికొత్త ఫీచర్లతో నెక్సాన్, హెక్సా మోడళ్లను టాటా మోటార్స్ తీసుకురావడంతో మార్కెట్ వాటా కోసం కంపెనీల మధ్య పోటీ మరింత వేడెక్కింది. గత సెప్టెంబరులో యుటిలిటీ వాహనం నెక్సాన్‌ను విడుదల చేయకముందు టాటా మోటార్స్ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో అంతంతమాత్రంగానే ఉంది. అయితే నెక్సాన్ రాకతో యుటిలిటీ విభాగంలో టాటా మార్కెట్ వాటా 2.37% నుంచి 5.32 శాతానికి పెరిగింది.



ఇక 2017 మార్చిలో క్రాస్ఓవర్ డబ్ల్యూఆర్- వీని విడుదల చేసిన తర్వాత హోండాకార్స్ మార్కెట్ వాటా సైతం 3.2 % నుంచి 6.6 శాతానికి చేరడం గమనార్హం. నవంబరులో రెనో కాప్చర్‌ను విడుదల చేసినప్పటికీ.. అమ్మకాలు మందకొడిగా ఉండటంతో మార్కెట్ వాటా స్వల్పంగా తగ్గింది. హ్యుందాయ్ మార్కెట్ వాటా సైతం 1% తగ్గి 11.9 శాతానికి చేరింది. మారుతీ వాటా తగ్గినప్పటికీ.. ఒకప్పుడు ఈ విభాగాన్ని ఏలిన మహీంద్రా అగ్రస్థానానికి చేరినట్లు కాదని విశ్లేషకులు చెబుతున్నారు. 2017-18 ఏప్రిల్- ఫిబ్రవరిలో మారుతీ మార్కెట్ వాటా 27.8% కాగా.. మహీంద్రా మొత్తం మార్కెట్ వాటా 25% దరిదాపుల్లో ఉంది.

ఈ ఏడాది మారుతీదే: ఏప్రిల్- ఫిబ్రవరిలో మహీంద్రా 2,09,322 యుటిలిటీ వాహనాలు విక్రయించగా.. మారుతీ 2,30,995 వాహనాలు అమ్మింది. ఇంకా ఒక నెల అమ్మకాలు మిగిలిఉండటంతో.. 2017-18 యుటిలిటీ విభాగంలో అగ్రస్థానాన్ని మహీంద్రా నుంచి మారుతీ సుజుకీ దక్కించుకోనుంది. విటారా బ్రెజా ఇందుకు దన్నుగా నిలిచిందని ఇండ్‌రా విశ్లేషకుడు రిచా బులానీ అంటున్నారు. గత మేలో దాదాపు 31 శాతంగా ఉన్న మారుతీ వాటా.. ఫిబ్రవరికి 28 శాతానికి చేరింది. టాటా, మహీంద్రా కొత్త మోడళ్లతో మారుతీ సుజుకీ మార్కెట్ వాటాపై ప్రభావం పడుతోందని చెబుతున్నారు. గతంలో హ్యాచ్‌బ్యాక్ వినియోగదారులు... ఇప్పుడు పెద్ద కార్ల వైపు అడుగులు వేస్తున్నారని వెల్లడించారు. కాగా 2018-19లో మహీంద్రా మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని అన్నారు.

ఎస్9, ఎస్9+ పై ఎయిర్‌టెల్ ఆఫర్లు

దిల్లీ: శామ్‌సంగ్ తాజాగా విపణిలోకి విడుదల చేసిన గెలాక్సీ ఎస్9, ఎస్9+ స్మార్ట్‌ఫోన్లను సులభ వాయిదాల్లో, తమ నెలవారీ పథకాలతో కలిపి (బండిల్డ్) కొనుగోలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు భారతీ ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఎస్9 ధర రూ.57,900 (64 జీబీ), రూ.65,900 (256 జీబీ) కాగా, ఎస్9+ ధర రూ.64,900 (64 జీబీ), రూ.72,900 (256 జీబీ) అని సంస్థ ప్రకటించింది. ఎయిర్‌టెల్ ఖాతాదారులు మోడల్‌ను బట్టి రూ.9,900-17,900 ముందస్తుగా చెల్లించి, అనంతరం 24 నెలల పాటు రూ.2,499-2799 వరకు చెల్లిస్తూ, ఈ ఫోన్లు పొందొచ్చు. నెలవారీ వాయిదాల్లో అపరిమిత కాలింగ్, 80 జీబీ డేటా, ఇతర కంటెంట్ కూడా కలిపే ఉంటుంది. ఎయిర్‌టెల్ వెబ్‌సైట్‌లో ఆర్డరు ఇస్తే, ఇంటికే సరఫరా చేస్తారు.

రూ.9 లక్షల వరకు పెరగనున్న ఆడి ధరలు

ఏప్రిల్ 1 నుంచి వర్తింపు

దిల్లీ: వచ్చే నెల 1 నుంచి ఆడి కార్లు ప్రియం కానున్నాయి. అన్ని రకాల మోడళ్లను రూ.1 లక్ష నుంచి రూ.9 లక్షల వరకు పెరగనున్నాయి. బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకం పెంపును కొనుగోలుదార్లకు బదిలీ చేసే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆడి ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. భారత్‌లో రూ.35.35 లక్షల నుంచి రూ.2.63 కోట్ల ధరల శ్రేణిలో ఎస్‌యూవీ క్యూ3 నుంచి ఆర్8 వరకు వివిధ రకాల మోడళ్లను కంపెనీ విక్రయిస్తోంది. 'బడ్జెట్లో కస్టమ్స్ సుంకాన్ని పెంచడంతో పాటు సాంఘిక సంక్షేమ సర్‌ఛార్జిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఈ భారాన్ని సాధ్యమైనంత మేర మేమే భరించేందుకు ప్రయత్నించాం. అది కుదరలేదు. దీంతో ధరల పెంపు రూపంలో ఆ భారాన్ని వినియోగదారులకు బదిలీ చేయక తప్పలేద'ని ఆడి ఇండియా అధిపతి రహిల్ అన్సారీ తెలిపారు.

26న విపణిలోకి ఒపో 'ఎఫ్7'

దిల్లీ: ఒపో తన సెల్ఫీ (స్వీయచిత్ర) ఎక్స్‌పర్ట్ శ్రేణిలో మరో కొత్త స్మార్ట్‌ఫోనును అందుబాటులోకి తేనుంది. 'ఎఫ్7'గా వ్యవహరించే దీనిని ఈ నెల 26న భారత విపణిలో విడుదల చేయనుంది. ఆ తర్వాత ఆగ్నేయాసియా విపణుల్లో ప్రవేశపెట్టనుంది. 'ఏఐ సెల్ఫీ, కవర్ షాట్, ఏఆర్ (ఆగ్యుమెంటెడ్ రియాల్టీ) స్టికర్లు లాంటి కొత్త ప్రత్యేకతలతో స్వీయచిత్ర అనుభూతిని మరో ఎత్తుకు ఎఫ్7 తీసుకెళ్తుంది. తద్వారా భారతీయ యువత హృదయాల్లో సెల్ఫీ ఎక్స్‌పర్ట్‌గా మా స్థానం మరింత బలోపేతం అవుతుంద'ని ఒపో ఒక ప్రకటనలో తెలిపింది. 6.2 అంగుళాలు, ఫుల్ హెచ్‌డీతో కూడిన పూర్తి తెర ఎఫ్7 స్మార్ట్‌ఫోనుకు ఉన్న మరో ప్రత్యేకత.



మార్చితో ముగిసే ప్రస్తుత త్రైమాసికంలో మరోసారి ప్యాసింజరు వాహన విభాగంలో ధరల పెంపు ఉండొచ్చని టాటా మోటార్స్ అంటోంది. ముడి పదార్థాలు ముఖ్యంగా ఉక్కు ధరలు పెరుగుతూనే ఉన్నాయని.. దీనిని దృష్టిలో పెట్టుకోవాల్సి వస్తోందని ఆ కంపెనీ ప్యాసింజరు వాహన వ్యాపార అధ్యక్షుడు మయాంక్ పరీఖ్ అంటున్నారు. జనవరిలో ఈ కంపెనీ రూ.25,000 వరకు ధరలను పెంచిన సంగతి తెలిసిందే. కొత్త వాహనాలు, 2020 లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, వినియోగదార్ల ధోరణులు, కొత్త ప్రచార వ్యూహాలు తదితరాలపై పరీఖ్ వార్తాసంస్థ కోజెన్సిస్‌కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆ విశేషాలు..

కారు కొనే వయసు తగ్గుతోంది

● ఇపుడు 35 ఏళ్ల లోపునకు చేరింది

● త్వరలో ధరలు పెంచుతాం

● ముడి పదార్థాల వ్యయాలే కారణం

● ఇండిగో, ఇండికాల ఉత్పత్తి తగ్గించాం

● 2020 కల్లా 95 శాతం మార్కెట్‌పై కన్ను

ఇంటర్వ్యూ | టాటా మోటార్స్ అధ్యక్షుడు మయాంక్ పరీఖ్

గత రెండు మూడేళ్లుగా టాటా మోటార్స్ చాలా మారుతూ వచ్చింది. వినియోగదార్లతో మమేకమవుతున్నాం. 2020 కల్లా 95 శాతం మార్కెట్‌ను ఆకట్టుకోవాలన్నది మా లక్ష్యం. ఆ సమయానికి ఎవరైనా కారు కొనాలనుకుంటే.. మా గురించే ఆలోచించాలి. ఏప్రిల్ 2016లో టియాగో విడుదలతో కంపెనీ దేశీయ ప్రయాణికుల వాహనాల వ్యాపారం దశ మారింది. ఏప్రిల్-జనవరి (2015-16)లో విక్రయాల వృద్ధి 2 శాతంగా ఉండగా 2016-17 కల్లా 18 శాతం వృద్ధితో 125,446 వాహనాలను విక్రయించింది. ఆ తర్వాత టిగోర్, హెక్సా, నెక్సాన్ వంటి విడుదలతో ఏప్రిల్-జనవరి(2017-18)లో మొత్తం వాహన విక్రయాలు 15% పెరిగి 149,284కు చేరాయి. ఆ తర్వాత రేంజ్ రోవర్ ప్లాట్‌ఫాంలోని హెచ్‌5ఎక్స్ ఎస్‌యూవీ, 45ఎక్స్ హ్యాచ్‌బ్యాక్ మోడళ్లను వాణిజ్యీకరించడం మా తదుపరి అడుగు.

అదే మా లక్ష్యం

ఈ ఏడాది పరిశ్రమ 7.9 శాతం వృద్ధి చెందగా.. మేం 18-19% రాణించాం. గత 20 నెలలుగా పరిశ్రమ కంటే మిన్నగా మా పనితీరు ఉంది. వచ్చే ఏడాది పరిశ్రమ 8 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని సియామ్ అంటోంది. మేం అంతకంటే ఎక్కువగా రాణించే అవకాశం ఉంది. ఇందు కోసం మేం రెండు వ్యూహాలను రచించుకున్నాం. ఒకటి అన్ని విభాగాల్లోనూ మా ఉత్పత్తులను విస్తరించడం. రెండోది 2020 కల్లా 95 శాతం వాటాను దక్కించుకోవడం. ఏదైనా వాహనం కొనుగోలు చేసే ముందు మూడు దశలుంటాయి. అనుమానం, పరిశీలన, నిర్ధరణ. ఇవి దాటాకే కొనుగోలుకు వస్తారు. కానీ టాటా మోటార్స్ విషయంలో మూడేళ్ల కిందట తొలి అడుగును అధిగమించడమే కష్టంగా ఉండేది. ఇపుడు మేం పరిశీలన స్థాయికి వచ్చాం. ఇక ఆ తదుపరి స్థాయికి వెళ్లాలన్నది మా లక్ష్యం.

పెరుగుతున్న ముడి పదార్థాల వ్యయాల వల్ల ధరల పెంపు గురించి ఆలోచిస్తున్నాం. జనవరిలో కొద్దిగా పెంచాం. కానీ ముడి పదార్థాల్లో ప్రధానమైన ఉక్కు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో మేం త్వరలో ధరలు పెంచాలనుకుంటున్నాం. విద్యుత్ వాహనాలకు మా సంస్థ సుముఖంగానే ఉంది. అయితే అధిక ధరలు, ఛార్జింగ్ వసతుల కొరత అనేవి సమస్యలుగా ఉన్నాయి. వాటిని అధిగమిస్తే మరిన్ని విద్యుత్ వాహనాలను తీసుకొస్తాం.

భోం చేసే సమయంలోనే విక్రయం పూర్తి

మేం మొదటి లేదా రెండో స్థానంలో ఉన్నామా లేదా అన్నది పట్టించుకోం. భారతీయులకు అత్యంత ఇష్టమైన కార్ల కంపెనీగా పేరుండాలని మేం భావిస్తాం. ఒక కొనుగోలుదారు మూడు కార్లను ఎంచుకుంటే.. అందులో ఒకటి మాదుండాలి. సాధారణంగా కార్ల విక్రయాలు డైనింగ్ టేబుల్‌పై జరుగుతాయి. ఎందుకంటే ఓ కుటుంబం భోజనం చేసే సమయంలోనే తమకు ఏ కారు కావాలో నిర్ణయించుకుంటుంది. కేవలం లావాదేవీ మాత్రమే షాపులో జరుగుతుంది. 2020 కల్లా కళాశాల నుంచి బయటకు వచ్చే విద్యార్థికి నచ్చేవిధంగా డిజైన్, భాషను మా సంస్థ మార్చుకుంటోంది.

కొత్త పంథా అనుసరిస్తాం

ప్రీమియం ఎస్‌యూవీ విక్రయాలకు ప్రత్యేకంగా ఆలోచిస్తున్నాం. వర్చువల్ రియాల్టీ సాయంతో వచ్చే కొద్ది నెలల్లో మూడు స్టేషన్లను మూడు పెద్ద నగరాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. మరొక విషయం ఏమిటంటే.. వినియోగదార్లు మా వద్దకు రాకపోయినా.. మేమే వినియోగదార్ల వద్దకు వెళ్లానుకుంటున్నాం. అంటే షాపింగ్ మాళ్లు, సినిమా హాళ్లలో వర్చువల్ రియాల్టీ ద్వారా విక్రయాలు చేస్తాం. ప్రస్తుతమున్న సంప్రదాయ పద్ధతిని మూసివేయాలని నేను అనను కానీ.. మార్చాల్సిన అవసరం అయితే ఉంది. భవిష్యత్‌లో మీ మొబైళ్ల ద్వారా డీలర్‌షిప్‌లు చేసుకునే వీలుంటుంది. కనీసం 80% ప్రక్రియను మొబైల్ ద్వారానే పూర్తి చేయాలి.

వినియోగదార్ల ధోరణి మారింది

1991 సమయంలో ఒక కుటుంబం తొలుత పిల్లలను చదివించి.. ఒక ఇల్లు కొని.. పిల్లల పెళ్లిళ్లు చేశాక కారు గురించి ఆలోచించేది. అంటే కారు కొనే సగటు వయసు 55 ఏళ్లుగా ఉండేది. కానీ ఇపుడు అది 35 ఏళ్ల కిందకు వచ్చింది. అందులో 30 ఏళ్ల లోపు వాళ్లు ఇంకా ఎక్కువ. ప్రతీ ఏడాదీ ఈ సగటు వయసు తగ్గుతూనే ఉంది. ఇది చాలా పెద్ద ధోరణి. అందుకే మేం మా వినియోగదార్లను బట్టే మా వ్యూహాలను మార్చుకున్నాం.

ఏప్రిల్‌లో నెక్సాన్ ఏఎమ్‌టీ

నెక్సాన్ ఏఎమ్‌టీని ఏప్రిల్‌లో తీసుకువస్తాం. ఆ తర్వాత నెక్సాన్ ఏరో వస్తుంది. ఇక జయేమ్ ఆటోమోటివ్స్‌తో కలిసి సంయుక్త సంస్థ ద్వారా టిగోర్ జేటీపీ, టియాగో జేటీపీలను ఏప్రిల్-జూన్‌లో విడుదల చేస్తాం. ఇక హెచ్‌5ఎక్స్‌పై పరీక్షలు నడుస్తున్నాయి. ఏప్రిల్ కల్లా అది రావొచ్చు. ఆ సమయానికి విక్రయాలు చేపడతాం. ఇది భారత్‌లో ఎస్‌యూవీకున్న నిర్వచనాన్ని మారుస్తుంది. ఇక 45ఎక్స్ వాణిజ్య ఉత్పత్తిని 18-20 నెలల్లో ప్రారంభిస్తాం. ఈ రెండు ఎస్‌యూవీల ఉత్పత్తి పుణెలోని ప్లాంటులో జరుగుతుంది. ఇండిగో, ఇండికాల ఉత్పత్తి చాలా తక్కువ చేశాం. అవి వాటి జీవితకాలంలో చరమాంకాన్ని చేరుకున్నాయనుకుంటున్నాం.



సరికొత్తగా సుజుకీ 'ఇంట్రూడర్'

ధర రూ.1,06,896

దిల్లీ: సుజుకీ మోటర్ సైకిల్ ఇండియా 'ఇంట్రూడర్' బైకులో నవీకరించిన వేరియంట్‌ను (అడ్వాన్స్‌డ్ వెర్షన్) తీసుకొచ్చింది. ధర రూ.1,06,896. ఇంట్రూడర్‌ను గత నవంబరులో సుజుకీ తీసుకొచ్చింది. 'విడుదల చేసినప్పటి నుంచి ఇంట్రూడర్ బైకుకు అనూహ్య స్పందన లభించింది. ఇప్పటికే సుమారు 15,000 వరకు విక్రయించాం. లక్ష్యానికి మించి 25 శాతం అధికంగా అమ్మకాలు నమోదు చేశామ'ని సుజుకీ మోటర్ సైకిల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (విక్రయాలు, మార్కెటింగ్) సజీవ్ రాజశేఖరణ్ తెలిపారు. ఇంట్రూడర్ నవీకరించిన వేరియంట్‌లో ఆరు సెన్సార్లతో కూడిన ఇంధన ఇంజెక్షన్ సాంకేతికను సుజుకీ పొందుపరిచింది.

సీజీఎస్‌టీ రిఫండ్ క్లెయిమ్‌ల పరిష్కారం

ఈనాడు, హైదరాబాద్ : వస్తు,సేవల పన్ను (జీఎస్‌టీ) ఎగుమతులకు సంబంధించిన జీఎస్టీని వెనక్కి చెల్లించే పరిష్కారాల (రిఫండ్ క్లెయిమ్‌ల)పై సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్, కస్టమ్స్ (సీబీఈసీ) వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోందని సీజీఎస్‌టీ చీఫ్ కమిషనర్ బంకీ బెహారీ అగర్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 15న ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమం మార్చి 29 వరకూ ఉంటుందన్నారు. ఎగుమతులకు సంబంధించి జీఎస్‌టీని వెనక్కి తీసుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎగుమతిదారులు ఐజీఎస్‌టీ, ఐటీసీ క్లెయిమ్‌లను పరిష్కరించుకోవాలన్నారు. హైదరాబాద్ కస్టమ్స్, హైదరాబాద్, మేడ్చల్, సికింద్రాబాద్, రంగారెడ్డి జీఎస్‌టీల పరిధిలో దీనికి సంబంధించి ప్రత్యేక నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. సీజీఎస్‌టీ ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్‌ల పరిష్కారానికి ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం 29వ తేదీ వరకు ఉంటుందని, పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలని సీజీఎస్‌టీ మేడ్చల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

మొత్తం పరిశ్రమపై రుద్దొద్దు

● బ్యాంకులు 'ఎక్కువ' జాగ్రత్త పడుతున్నాయ్

● తాత్కాలికంగా రుణాలు తగ్గుతాయ్

● బ్యాంకుల సంఘానికి లేఖ రాశాం

● నీరవ్ మోదీ మోసంపై జీజేసీ ఛైర్మన్ ఖండేల్‌వాల్

ఈనాడు – హైదరాబాద్

ఒక్క నగల వ్యాపారి (నీరవ్ మోదీ) చేసిన మోసానికి మొత్తం పరిశ్రమను తప్పుపట్టడం సరికాదని.. నీరవ్ మోదీ మోసం వెలుగు చూసిన తర్వాత బ్యాంకులు అవసరానికి మించి జాగ్రత్త పడుతున్నాయని అఖిల భారత జెమ్స్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (జీజేసీ) ఛైర్మన్ నితిన్ ఖండేల్‌వాల్ అన్నారు. అయితే.. బంగారు ఆభరణాలు, విలువైన రాళ్ల పరిశ్రమపై ఈ మోసం ప్రభావం ప్రత్యేకంగా లేదన్నారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన నితిన్ 'ఈనాడు'తో మాట్లాడారు. దేశంలోని నగల వ్యాపారులు బ్యాంకుల నుంచి ఏడాదికి రూ.65,000 కోట్ల రుణాలు తీసుకుంటున్నారని, తాజా పరిణామం వల్ల బ్యాంకులు ఇచ్చే రుణాలపై తాత్కాలికంగా ప్రభావం ఉండగలదని రుణాలు 20-25 శాతం వరకూ తగ్గొచ్చని చెప్పారు. 'నగల డిజైనర్, ఫైర్‌స్టార్ డైమండ్ అధిపతి నీరవ్ మోదీ మోసపూరిత లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్స్ (ఎల్ఓయూ) ద్వారా పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.



12,968 కోట్ల వరకూ మోసం చేసినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. ఇది ఒక వ్యాపారికి, ఒక బ్యాంకుకు చెందిన ఒక శాఖకు మధ్య మోసపూరితంగా జరిగిన లావాదేవీ. దీని ఆధారంగా మొత్తం పరిశ్రమ తప్పుపట్టడం సరికాదు. బ్యాంకులు అవసరానికి మించి జాగ్రత్త పడుతున్నాయి. ప్రైవేటు బ్యాంకుల విషయంలో ఇది మరింత ఎక్కువగా ఉంది. బ్యాంకులు నగల వ్యాపారులకు రుణ పరిమితిని తగ్గిస్తున్నాయి. రుణాలు చెల్లించిన వారికి మళ్లీ రుణాలను ఇవ్వడం లేదు. ఆభరణాల వ్యాపారులు నిర్వహణ మూలధన నిధుల కొరత సమస్యను ఎదుర్కొనే అవకాశం ఉందని' ఖండేల్‌వాల్ అన్నారు.

6 లక్షల మంది నగల వ్యాపారులు..

దేశంలో 6 లక్షల మంది నగల వ్యాపారులు ఉన్నారని, కోటి మంది ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని వివరించారు. పరోక్షంగా 5 కోట్ల మందికి ఉపాధి లభిస్తోందని చెప్పారు. సమగ్రంగా బంగారు ఆభరణాలు, బంగారం, వజ్రాలు, విలువైన రాళ్ల పరిశ్రమ పరిమాణం రూ.4.5 లక్షల కోట్లు ఉంటుందన్నారు. జీజేసీలో 2,000 మంది జీవిత కాల సభ్యులు, 40 వేల మంది అసోసియేట్ సభ్యులు ఉన్నారని, మీడియాలో వచ్చిన వార్తలు ఆధారంగా నీరవ్ మోదీకి అసోసియేషన్ షోకాజ్ నోటీసులు జారీ చేసిందని చెప్పారు.

వాణిజ్య శాఖ దృష్టికి తీసుకెళతాం

నీరవ్ మోదీ కుంభకోణం తర్వాత పరిశ్రమ ఎదుర్కొంటున్న పరిణామాలపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)కు లేఖ రాసామని.. మరింత పారదర్శకతకు ఎటువంటి చర్చలు తీసుకోవాలో ఐబీఏతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని ఖండేల్‌వాలా అన్నారు. 'ఈ అంశాన్ని వాణిజ్య మంత్రిత్వ శాఖ దృష్టికి కూడా తీసుకువెళ్లనున్నాం. బ్యాంకులు కేవలం రుణాలు ఇచ్చి ఊరుకుంటే సరిపోదు. కంపెనీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి. సంస్థల టర్నోవరులో అసాధారణ మార్పు రావడం వంటి పరిణామాలు జరిగినప్పుడు కారణాలను తెలుసుకోవాలి. మోసాలకు అవకాశం ఉన్న అంశాలను బ్యాంకులతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. గతంలో సంఘటిత రంగంలో ఆభరణాల పరిశ్రమ 5 శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు 25 శాతానికి పెరిగింది. పరిశ్రమ కూడా మరింత పారదర్శకతను కోరుకుంటోంది. జీఎస్‌టీతో కొంత పారదర్శకత వచ్చిందన్నా'రు.

కరెంట్ ఖాతా లోటు పైకి

ముంబయి: డిసెంబరు త్రైమాసికంలో కరెంట్ ఖాతా లోటు(సీఏడీ) జీడీపీలో 2 శాతానికి చేరింది. విలువ పరంగా చెప్పాలంటే 13.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అంతక్రితం ఏడాది ఇది 8 బిలియన్ డాలర్లు లేదా జీడీపీలో 1.4 శాతంగా మాత్రమే ఉంది. అధిక వాణిజ్య లోటు కారణంగా కరెంట్ ఖాతా లోటు పెరిగిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు చెబుతున్నాయి. విదేశీ మారక ఆదాయం, వ్యయాలకు మధ్య అంతరాన్ని కరెంట్ ఖాతా లోటు అంటారన్న సంగతి తెలిసిందే. ఇది సెప్టెంబరు త్రైమాసికంలో 7.2 బిలియన్ డాలర్లు లేదా జీడీపీలో 1.1 శాతంగా ఉందని శుక్రవారం ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

తొమ్మిది నెలల్లోనూ..: ఏప్రిల్-డిసెంబరు 2017లో కరెంట్ ఖాతా లోటు అంతక్రితం ఏడాది ఇదేసమయంలో పోలిస్తే రెట్టింపై 0.7 శాతం నుంచి 1.9 శాతానికి చేరడం గమనార్హం. అదే సమయంలో వాణిజ్య లోటు 82.7 బిలియన్ డాలర్ల నుంచి 118.9 బిలియన్ డాలర్లకు చేరడం ఇందుకు కారణమైంది. ఏప్రిల్-డిసెంబరు 2017లో నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) 30.6 బిలియన్ డాలర్ల నుంచి 23.7 బిలియన్ డాలర్లకు తగ్గాయి. నికర పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు మాత్రం మూడో త్రైమాసికంలో 5.3 బిలియన్ డాలర్లుగా నమోదు కావడం విశేషం. అంతక్రితం ఏడాది ఇదే మూడు నెలల కాలంలో విక్రయాలు 11.3 బిలియన్ డాలర్లుగా ఉండడం గమనార్హం.

యూఎస్ విపణిలోకి డాక్టర్ రెడ్డీస్ అలర్జీ ఔషధం

ఈనాడు, హైదరాబాద్: డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ అమెరికా విపణిలోకి లెవోసిటిరిజైన్ డైహైడ్రోక్లోరైడ్ బిళ్లలను విడుదల చేసింది. కళ్లలో నీళ్లు రావడం, ముక్కు కారడం వంటి అలర్జీలకు ఈ ఔషధాన్ని వినియోగిస్తారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ ప్రాధికార సంస్థ (యూఎస్ఎఫ్‌డీఏ) అనుమతికి అనుగుణంగా 5ఎంజీ మోతాదు బిళ్లలను విక్రయించనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. యూసీబీ కంపెనీ జిజాల్ బ్రాండ్‌తో విక్రయిస్తున్న ఔషధానికి ఇది జనరిక్ ఔషధం. కాగా మెదక్ జిల్లా జిన్నారం మండలంలోని డాక్టర్ రెడ్డీస్ ఏపీఐ ప్లాంటుల తనిఖీల్లో యూఎస్ఎఫ్‌డీఏ ఇన్‌స్పెక్టర్లు ప్లాంటులో నాలుగు లోపాలను గుర్తించి ఫారమ్ 483ని జారీ చేశారు. నిర్ణీత సమయంలో లోపాలను సవరిస్తామని కంపెనీ వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వము రెవెన్యూ శాఖ
జిల్లా కలెక్టర్, సిద్దిపేట

[illegible]

ఫారము-VII

[illegible]

డిక్లరేషన్

[illegible]

1	2	3	4	5	6	7	8	9	10	11
గ్రా. గౌరవెల్లి, మం. అక్కన్నపేట, జి. సిద్దిపేట										
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
గ్రా. జనగాం, మం. అక్కన్నపేట, జి. సిద్దిపేట										
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
గ్రా. గండిపల్లి, మం. అక్కన్నపేట, జి. సిద్దిపేట										
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
		మొత్తం:	10.29							
		పూర్తి మొత్తం:	49.00							

[illegible]

సం/- [illegible] సం/- [illegible] సం/- జిల్లా కలెక్టర్, సిద్దిపేట

DIPR No. 1725/LA/PP/2017-18



శాకాపూర్ క్వారీకి సమీపంలోని తెలంగాణ భూభాగంలో ఉన్న మంజీర నదిలో ఇసుక తరలించిన ఆనవాళ్లు

చీకట్లో 'మహా'మాయ

- తెలంగాణ భూభాగంలో ఇసుక తవ్వకాలు
- కాపలాగా కిరాయి మూకలు
- శాకాపూర్ క్వారీ నిర్వాహకుల నిర్వాకం

ఈనాడు, నిజామాబాద్, న్యూస్‌టుడే, కోటగిరి: మంజీర నదిలో మహారాష్ట్ర క్వారీ నిర్వాహకులు మాయ చేస్తున్నారు. రాత్రి వేళల్లో తెలంగాణ సరిహద్దులో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. వందల సంఖ్యలో లారీల్లోకి ఇసుక నింపి తరలిస్తున్నారు. పగలు మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ మహారాష్ట్ర భూభాగంలోకి యంత్రాలను తరలించి అరకొరగా ఉన్న ఇసుక నిల్వలను తవ్వుతున్నట్లు నటిస్తున్నారు. మహారాష్ట్రలోని శాకాపూర్ క్వారీలో నాలుగైదేళ్లుగా తవ్వకాలు నిరంతరం జరగడంతో అక్కడ ఇసుక నిల్వలన్నీ అయిపోయాయి. సమీపంలోని తెలంగాణ భూభాగంలో ఇసుక పుష్కలంగా ఉండటంతో చీకటి పడగానే రాష్ట్రంలోకి ప్రవేశించి దందా సాగిస్తున్నారు. గతంలో నిజామాబాద్ జిల్లా కోటగిరి తహసీల్దార్, పోలీసులు మంజీరలోకి వెళ్లి ఇసుక తవ్వకాలను అడ్డుకున్నారు. రెండు పొక్లెయిన్లు, డోజరును స్వాధీనం చేసుకొన్నారు. కొంతకాలంపాటు విరామమిచ్చిన మహారాష్ట్ర శాకాపూర్ ఇసుక క్వారీని దక్కించుకొన్న నిర్వాహకులు మళ్లీ చెలరేగిపోయారు. పోలీసులు ఒక్క రోజు మాత్రం మంజీరలో పికెట్ ఏర్పాటు చేశారు. ఆ తరువాత తొలగించారు. ఇసుకాసురులు రాత్రి పూట కిరాయి మూకలను కాపలాగా ఉంచి మరీ ఇసుకను తరలిస్తున్నారు. కదలికలపై ఏమాత్రం అనుమానం వచ్చినా భౌతిక దాడులు చేసేందుకు కూడా వెనుకాడటం లేదు.

ఆ కార్మికుడికి రూ.12 వేల వేతనం ఇస్తాం..

- హైకోర్టుకు తెలిపిన టీఎస్ఎస్పీడీసీఎల్
- సంతృప్తి వ్యక్తం చేసిన కార్మికుడు
- కోర్టుధిక్కరణ వ్యాజ్యంపై విచారణ మూసివేత

ఈనాడు, హైదరాబాద్: విద్యుత్ ప్రమాదంలో కుడిచేయి పూర్తిగా కోల్పోయిన ఓ కార్మికుడికి ఆఫీసు సబార్డినేట్ పోస్టుకు నెలకు రూ.12 వేల వేతనం ఇవ్వనున్నట్లు టీఎస్ఎస్పీడీసీఎల్ అధికారులు హైకోర్టుకు నివేదించారు. దీనిపై కార్మికుడు సంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారులపై దాఖలైన కోర్టుధిక్కరణ వ్యాజ్యంపై విచారణను మూసివేస్తూ హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా రాచూర్ గ్రామానికి చెందిన పి.వెంకటేశ్వర్లు 2011లో ఓ గుత్తేదారు కింద పనిచేస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై కుడిచేయి కోల్పోయారు. హైకోర్టు ఆదేశించినా ఉద్యోగం ఇవ్వడంపై అధికారులు వెనుకాడటంతో వెంకటేశ్వర్లు కోర్టుధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేశారు. దీంతో 'ఆఫీసు సబార్డినేట్'గా నియమిస్తూ నెలకు రూ.5 వేలు వేతనంగా నిర్ణయించినట్లు విద్యుత్ పంపిణీ సంస్థ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వేతనంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తంచేయడంతో శుక్రవారంనాటి విచారణలో రూ.12వేల వేతనాన్ని నిర్ణయించినట్లు అధికారులు కోర్టుకు వెల్లడించారు.

గురుకులాల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదోతరగతిలో ప్రవేశానికి నిర్వహించనున్న టీజీసెట్-18 దరఖాస్తు గడువు ఈ నెల 20 వరకు పొడిగించినట్లు సెట్ కన్వీనర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శంషాబాద్ విమానాశ్రయంలో కలకలం

వైకాపా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేతిసంచిలో తూటాలు

శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోని శాసనసభ్యుడు సాయిప్రసాద్‌రెడ్డి వద్ద నాలుగు తూటాలు లభించడంతో శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో కలకలం రేగింది. ఆర్జీఐఏ ఠాణా పోలీసుల కథనం ప్రకారం.. వైకాపా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వ్యక్తిగత పనిమీద తాయ్ ఎయిర్‌లైన్స్ విమానంలో బ్యాంకాక్ వెళ్లేందుకు శుక్రవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చారు. సీఐఎస్ఎఫ్ భద్రతాధికారుల తనిఖీలో ఆయన చేతి సంచిలో నాలుగు పాయింట్ 32ఎంఎం తూటాలు లభించడంతో వాటిని స్వాధీనం చేసుకోవడంతోపాటు ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీసుల విచారణలో తూటాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉన్నట్లు తేలడంతో ఎమ్మెల్యేను వదిలిపెట్టారు. అనుమతులున్న ఆయుధాలను, తూటాలను విదేశాలకు తీసుకెళ్లాలంటే విమానాశ్రయ భద్రతాధికారులకు ధ్రువీకరణ పత్రాలను చూపించాలని, తద్వారా వారు వాటిని సామగ్రిలో పెట్టుకోవడానికి అనుమతిస్తారన్నారు. చేతి సంచిలో పెట్టుకోవడం నిబంధనలకు విరుద్ధమని ఆర్జీఐఏ పోలీసులు తెలిపారు.

ఇస్తాంబుల్‌లో 'హైదరాబాద్ వీక్'

ఈనాడు, హైదరాబాద్: విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షించే లక్ష్యంలో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ టర్కీపై దృష్టిపెట్టింది. ఆ దేశంలోని ఇస్తాంబుల్‌లో 'హైదరాబాద్ వీక్' కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనుంది. టర్కీ దేశ రాయబారి అద్నాన్ అల్తాయ్ అల్టినోర్స్‌కు ఈ విషయాన్ని రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో అద్నాన్ అల్తాయ్ అల్టినోర్స్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాల్ని ఆ దేశంలో పరిచయం చేసి అక్కడి నుంచి పర్యాటకులను ఆకర్షించడంకోసం 'హైదరాబాద్ వీక్' నిర్వహిస్తున్నట్లు బుర్రా వెంకటేశం తెలిపారు. టర్కీ కూడా ఆ దేశ పర్యాటక, సాంస్కృతిక సంప్రదాయాలపై హైదరాబాద్‌లో 'టర్కీస్ వీక్' నిర్వహించాలని నిర్ణయించింది.

ఇల్లెందు సబ్‌జైలు నుంచి ఖైదీ పరారీ

ఇల్లెందు, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు సబ్‌జైలు నుంచి శుక్రవారం ఓ ఖైదీ చాకచక్యంగా పరారయ్యాడు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాదారానికి చెందిన పూనెం రాజుకు దొంగతనాల కేసులో ఈ నెల 14న న్యాయమూర్తి మూడు నెలల జైలుశిక్ష విధించారు. శుక్రవారం రాజు జైలు వెనుక వైపు ఉన్న వంట గదిపైకి..అక్కడి నుంచి ఎత్తయిన కారాగారం ప్రహరీ గోడను ఎక్కాడు. ఈ గోడకు విద్యుత్తు తీగలతో రక్షణ ఏర్పాటు చేయడంతో రబ్బరు పాదరక్షలతో ఆ తీగలను తొక్కి ప్రహరీకి బయట వైపు వేసుకున్న పురికొసల తాడు సాయంతో గోడ దిగి తప్పించుకున్నాడు. ఆ తాడు సరిపోకపోవడంతో టవల్ చింపేసి దానికి ముడి వేసుకున్నాడు. ఈ హడావిడిలో పాదరక్షలు ప్రహరీ బయట వైపు వదిలేసి పారిపోయాడు. దీనిపై సబ్‌జైళ్ల జిల్లా అధికారి, జైళ్లశాఖ డీఎస్పీ రాంచందర్ విలేకరులతో మాట్లాడుతూ.. సబ్‌జైలు నుంచి ఖైదీ పారిపోవడానికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని తెలిపారు. రాజును గాలించేందుకు ప్రత్యేక బృందాన్ని పంపించామన్నారు. అధికారులు ఈ ఖైదీని ఖమ్మం జిల్లా జైలుకు తరలించేందుకు సిద్ధమవుతున్న క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుందని, పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



సబ్‌జైలు వెనుక వైపు ఖైదీ ఏర్పాటు చేసుకున్న తాడు

శాస్త్రవేత్తలూ.. ప్రజల చెంతకు రండి

- ఏడాదికి 100 గంటలు విద్యార్థుల కోసం వెచ్చించండి
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- ఇంఫాల్‌లో ప్రారంభమైన భారత వైజ్ఞానిక సదస్సు

ఇంఫాల్

దేశ ప్రజల సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారంలో శాస్త్రసాంకేతికతలు కీలకపాత్ర వహిస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి)లను దేశాభివృద్ధి కోసం సాగించే శోధనలుగా పునఃనిర్వచించుకోవాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. ప్రజాహితం కోసం శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను ప్రయోగశాలల నుంచి సమాజం మధ్యకు విస్తరించాలని పిలుపునిచ్చారు. ఇంఫాల్‌లో శుక్రవారం 105వ భారత వైజ్ఞానిక సదస్సు (ఇండియన్ సైన్స్ కాంగ్రెస్)ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. నూతన ఆవిష్కరణలు, శాస్త్రసాంకేతికతల వినియోగంలో మన దేశా



సైన్స్ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

నికి సుదీర్ఘమైన చరిత్ర ఉందని చెబుతూ "వైజ్ఞానిక రంగాల్లో అగ్రభాగాన ఉన్న దేశాల చెంత మన స్థానాన్ని పునరుద్ధరించుకోవాల్సి సమయమిది" అని అన్నారు. విద్య, వైద్యం, బ్యాంకింగ్ రంగాల్లో ప్రజలను మమేకం చేయటానికి సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్నవారిని చేరుకోవటమన్నది లక్ష్యంగా నిర్దేశించుకొని సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారంలో శాస్త్రవిజ్ఞానం దోహదపడాలని చెప్పారు. శాస్త్రవేత్తలు తాము సాధిస్తున్న విజయాలను సమాజానికి తెలియజేయటం ద్వారా వైజ్ఞానిక అంశాలపై యువతకు జిజ్ఞాస కలిగించవచ్చని అన్నారు. ప్రతి ఒక్క శాస్త్రవేత్త ఏడాదిలో 100 గంటలు 9-12 తరగతుల విద్యార్థులకు కేటాయించి వైజ్ఞానిక, సాంకేతిక అంశాలపై వారితో చర్చించాలన్నది తన వ్యక్తిగతంగా అభ్యర్థిస్తునగా పేర్కొన్నారు. "పరిశోధనా సంస్థలు, ప్రయోగశాలల ద్వారాలను మన చిన్నారుల కోసం తెరచిఉంచాలి. పాఠశాల విద్యార్థులకు చేరువయ్యేందుకు ఒక యంత్రాంగాన్ని అభివృద్ధిపరచుకోవాలని శాస్త్రవేత్తలకు సూచిస్తున్నా" అని మోదీ అన్నారు.

శాస్త్రవేత్తలకు సవాల్..

విద్యుత్ తయారీలో శిలాజేతర ఇంధనాల వాటాను 2030కల్లా 40శాతానికి పెంచాలనే పట్టుదలతో కేంద్ర ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ వెల్లడించారు. "ప్రస్తుతం విపణిలో అందుబాటులో ఉన్న సోలార్ మాడ్యుల్స్ సామర్థ్యం 17-18శాతం మాత్రమే. వీటికన్నా ఎంతో మెరుగైన సామర్థ్యంతో పనిచేసే సోలార్ మాడ్యుల్స్‌ను మన దేశంలోనే అదే ధరకు తయారుచేసే సవాల్‌ను మన శాస్త్రవేత్తలు స్వీకరించగలరా" అని ప్రశ్నించారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ మరణం విషయాన్ని ప్రస్తావిస్తూ...వైజ్ఞానిక విషయాలపైకి ప్రజల దృష్టిని మళ్లించేలా చేసిన గొప్ప ప్రేరకుడని అన్నారు. కృష్ణబిలాలపై పరిశోధనలు కన్నా ఈ అంశమే ఆయనకు విశేష గుర్తింపు తెచ్చిందని తెలిపారు.

పశ్చిమ రాష్ట్రాలతో సమానంగా ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి

ఈశాన్య రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. వాటి వృద్ధితోనే దేశ అభివృద్ధికి సంపూర్ణత్వం సమకూరుతుందని తెలిపారు. దేశంలోని పశ్చిమ రాష్ట్రాలతో సమానంగా ఈశాన్య రాష్ట్రాలు వృద్ధిచెందాల్సి ఉందన్నారు. ఈ ప్రాంతంలోని మొత్తం 8 రాష్ట్రాలకు గాను ఏడు రాష్ట్రాలు రైల్వే మార్గంతో అనుసంధానమయ్యాయని మిగిలిన ఒక్క రాష్ట్ర రాజధాని కూడా త్వరలో భారత రైల్వే నెట్‌వర్క్ పరిధిలోకి వస్తుందన్నారు. శుక్రవారం ఆయన మణిపూర్‌లోని వివిధ ప్రాంతాల్లో పలు అభివృద్ధిపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీరేన్ సింగ్ ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని భాజపా ప్రభుత్వం 11నెలల్లోనే చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని భాజపా ప్రభుత్వం శాంతిభద్రతల సమస్యనూ పరిష్కరించ గలిగిందని వెల్లడించారు.

రాఫెల్ ఒప్పందంతో రూ. 36 వేల కోట్ల నష్టం: రాహుల్

దిల్లీ: భాజపా ప్రభుత్వం కుదుర్చుకున్న రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంతో దేశ ఖజానాకు రూ. 36 వేల కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ అసత్యాలు చెప్పినట్లు యుద్ధవిమానాల తయారీ సంస్థ, ఫ్రెంచి కంపెనీ డసాల్ట్ విడుదల చేసిన ధరలను బట్టి తెలుస్తోందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా యుద్ధవిమానాల కోసం భాజపా ప్రభుత్వం చెల్లించిన ధరను - యూపీఏ హయాంలో నిర్ణయించిన ధర, అలాగే ఖతర్ చెల్లించిన దాంతో పోలుస్తూ వివరించారు. ఒక్కో యుద్ధవిమానంపై రూ. 1100 కోట్లు అదనంగా చెల్లించినట్లు ఆరోపించారు. ఈ మొత్తం రక్షణ బడ్జెట్‌లో 10 శాతంగా తెలిపారు. మరోవైపు నిధుల కోసం సైన్యం ప్రభుత్వాన్ని ప్రాధేయపడాల్సి వస్తోందని విమర్శించారు.

కార్తి బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

దిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా అవినీతి కేసులో బెయిలు కోసం కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం తనయుడు కార్తి చిదంబరం చేసుకున్న వినతిపై దిల్లీ హైకోర్టు తీర్పు వాయిదా వేసింది. కార్తి పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఆయన బయటకొస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని సీబీఐ వాదించింది. ఇప్పటికే కొన్ని సాక్ష్యాలను నాశనం చేశారని సూచించింది. ఆయనకు బెయిలు మంజూరు చేయొద్దని విన్నవించింది. అయితే, కార్తిపై అవినీతి నిరోధక కేసేదీ నమోదు కాలేదని.. ప్రభుత్వోద్యోగులను సీబీఐ ప్రశ్నించలేదని ఆయన తరఫు న్యాయవాదులు వాదించారు. కాబట్టి బెయిలు మంజూరు చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు ఆలకించిన జస్టిస్ ఎస్.పి.గార్గ్.. తీర్పును వాయిదా వేశారు.

రాహుల్‌గాంధీ యువతంత్రం!

- పార్టీ పదవులన్నింట్లో యువతకు కోటా
- కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యూహం
- ఏఐసీసీ ప్లీనరీ ప్రారంభం

ఈనాడు, దిల్లీ: పార్టీ యంత్రాంగంలో నూతనోత్తేజాన్ని నింపేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చర్యలు చేపట్టనున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సహా అన్ని స్థాయిల్లోనూ యువతకు కోటాను ఆయన ప్రతిపాదించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ శుక్రవారం దిల్లీలో ప్రారంభమైంది. మూడు రోజుల పాటు కొనసాగే ప్లీనరీలో తొలిరోజు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆ పార్టీ శాసనసభా పక్షాల నేతలు పాల్గొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, పార్టీ అగ్రనేత సోనియాగాంధీ తదితరులు హాజరయ్యారు. ప్లీనరీలో ఆమోదించాల్సిన ముసాయిదా తీర్మానాలను సీనియర్ నేతలు శుక్రవారం రూపొందించారు. వీటిలో 2019 లోక్‌సభ ఎన్నికలకు అనుసరించాల్సిన రాజకీయ దార్శనిక పత్రం కూడా ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు ఇప్పటికే 65-75 ఏళ్ల వయో తరగతిలో ఉన్నారు. అందువల్ల మరింత మంది యువ నేతలకు సాధికారత కల్పించడం పార్టీకి అవసరమైంది. దీనికితోడు పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన రాహుల్ గాంధీని యువ నాయకుడిగా కాంగ్రెస్ తెరపైకి తెస్తోంది. ప్రస్తుతం దేశ జనాభాలో యువత వాటా 65 శాతంగా ఉంది. అలాగని సీనియర్లకు అవకాశాలను



కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న అగ్రనేత సోనియాగాంధీ, అధ్యక్షుడు రాహుల్, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మల్లికార్జున ఖర్గే

మూసేయడంలేదని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాహుల్ బృందం.. యువ, సీనియర్ల మేళవింపుగా ఉంటుందని తెలిపాయి. పార్టీ పట్ల దీర్ఘకాలంగా అంకితభావాన్ని ప్రదర్శిస్తున్న కార్యకర్తలకు కీలక హోదాలను కట్టబెట్టాలని కూడా రాహుల్ గాంధీ భావిస్తున్నారు. తమను పట్టించుకోవడం లేదని వారిలో గూడుకట్టుకున్న ఆవేదనను ఆయన తీవ్రంగా తీసుకున్నారని, అందువల్ల ఈ ప్లీనరీలో కార్యకర్తలపైనే ఆయన ఎక్కువ దృష్టిపెట్టే అవకాశం ఉందని కాంగ్రెస్ నేత ఒకరు చెప్పారు. సాధారణంగా కాంగ్రెస్ ప్లీనరీల్లో క్షేత్రస్థాయి కార్యకర్తలు.. ప్రసంగాలు వినడానికి, సీనియర్ నేతలు రూపొందించిన తీర్మానాలను ఆమోదించడానికే పరిమితమవుతుంటారు. "అయితే మండల, జిల్లా స్థాయి కార్యకర్తలకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్న రాహుల్ నిర్ణయానికి అనుగుణంగా.. ఈసారి ప్లీనరీలో వారికి మాట్లాడేందుకు అవకాశం దక్కనుంది. వారు సూచనలూ చేయవచ్చు. ఉపయోగపడతాయని భావిస్తే వాటిని అమలు చేస్తాం. రాహుల్ చేసే ప్రసంగంలో ఈ మేరకు సంకేతాలు ఉంటాయి" అని పార్టీ వర్గాలు తెలిపాయి. మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ పుస్తకాలను ప్రచురించాలని కాంగ్రెస్ భావిస్తోంది.

యూపీఏకూ నాయకత్వం..: ఈ ప్లీనరీలో రాహుల్ గాంధీ లాంఛనంగా పూర్తిస్థాయి అధ్యక్ష బాధ్యతలను చేపడతారు. సాధ్యమైనంత త్వరగా యూపీఏ ఛైర్‌పర్సన్ పదవిని కూడా ఆయనకు అప్పగించాలని సోనియా భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అధ్యక్షుడి రాజకీయ సామర్థ్యంపై లోగడ విమర్శలు గుప్పించిన శరద్ పవార్, మమతా బెనర్జీ వంటి పలువురు విపక్ష నేతలు ఇప్పుడు క్రమంగా తన వైఖరిని మార్చుకోవడం ఇక్కడ ప్రస్తావనార్హం. పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతిస్తోంది. విపక్షాల్లో ఆమోదయోగ్యుడైన నాయకుడిగా రాహుల్ స్థాయిని పెంచడానికి సోనియా ప్రయత్నిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఈ నెల 14న రాహుల్.. శరద్ పవార్‌తో భేటీ అయ్యారు. "దేశవ్యాప్తంగా భాజపా వ్యతిరేక పార్టీలను ఏకీకృతం చేస్తున్న కాంగ్రెస్ ప్రయత్నాలకు రాహుల్ నాయకత్వం వహించడాన్ని కాంగ్రెస్ ప్లీనరీ సమర్థించే అవకాశం ఉంది. ప్లీనరీ తర్వాత డీఎంకే నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రానున్న రోజుల్లో మమతా, అఖిలేశ్‌తోను భేటీ అవుతారు" అని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు చెప్పారు. వచ్చేనెలలోనే కాంగ్రెస్-ఎన్సీపీ మైత్రిని పునరుద్ధరించే అవకాశం ఉంది.

ప్రతిష్ఠను దెబ్బతీసిన పీఎన్‌బీ కుంభకోణం!

- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

దిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) కుంభకోణం మన వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసిందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక నిబద్ధమైన కార్పొరేట్ గవర్నెన్స్... మరింత పారదర్శకత, జవాబుదారితనం... తక్షణావసరాన్ని నొక్కి చెప్పిన పరిణామంగా పీఎన్‌బీ కుంభకోణాన్ని అభివర్ణించారు. ఒకరకంగా చెప్పాలంటే ఇది కనువిప్పు కలిగించిన వ్యవహారమని పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సదస్సులో ఆయన మాట్లాడారు. మనం ఇప్పుడు 'ఎల్.పి.జి'(లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్) శకంలో ఉన్నాం అని ఆయన పేర్కొన్నారు. విజయ్‌మాల్యా, నీరవ్ మోదీ తదితరులు వ్యవస్థనే



కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సదస్సుకు వస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

మోసం చేశారన్నారు.

సహనం పరీక్షించవద్దు: తన సహనాన్ని పరీక్షించవద్దని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శుక్రవారం రాజ్యసభలో ఆందోళన చేస్తున్న కొందరు సభ్యులను హెచ్చరించారు. తనదే కాదు... ఇప్పటికే, భ్రమలు తొలిగిపోయిన ప్రజల సహనానికీ పరీక్ష పెట్టవద్దన్నారు. శుక్రవారం రాజ్యసభ సమావేశం అయిన వెంటనే ఆయన మాట్లాడుతూ..., సభలో నిరసనలు కనుక ఇలాగే కొనసాగి, కార్యకలాపాలకు విఘాతం కలిగితే తీవ్ర చర్యలు తీసుకోక తప్పనిసరి పరిస్థితి తలెత్తుతుందనీ, అలాంటి స్థితి రానీయకండనీ అభ్యర్థించారు. బ్యాంకింగ్ రంగంలో అవకతవకలు, కావేరి సమస్య, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆవేదనలు వంటి ఎన్నో సమస్యలు ప్రజలను ఇబ్బందిపెడుతున్నాయన్నారు. సంబంధితులంతా వీటిపై చర్చించాలనుకుంటున్నారు. ఇలాంటి సమయంలో అనవసర ఆందోళనలు వద్దన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పీఎన్‌బీ కుంభకోణంలో సమాంతర దర్యాప్తు ఎలా సాధ్యం?

సుప్రీంకోర్టుకు కేంద్రం స్పష్టీకరణ

దిల్లీ: సంచలనాత్మక పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) కుంభకోణంలో సమాంతర దర్యాప్తు అవసరమే లేదన్న అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వం వ్యక్తం చేసింది. అదే విషయాన్ని అటార్నీ జనరల్ కె.కె.వేణుగోపాల్ శుక్రవారం చీఫ్‌జస్టిస్.దీపక్ మిశ్ర సారథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనానికి స్పష్టం చేశారు. కోర్టు ఆధ్వర్యంలో సమాంతర దర్యాప్తు.....పర్యవేక్షణ అనేవి ఎలా సాధ్యమని పేర్కొన్నారు. రూ.11వేల కోట్ల పైచిలుకు కుంభకోణం దర్యాప్తు ప్రగతి నివేదికను సీల్డు కవర్‌లో సమర్పించాలంటూ సీబీఐకి సుప్రీంకోర్టు సూచించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తు సంస్థలు విచారణ ప్రారంభించడానికంటే ముందే ప్రజాప్రయోజన వ్యాజ్యాల(పిల్)తో జనం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారన్నారు. అసలు ఇలాంటి వ్యాజ్యాలతో ఎవరైనా సరే కోర్టు ముందుకు రావడం, దర్యాప్తు ప్రగతి...పరిస్థితి గురించిన సమాచారం అందచేయాలనడం సమర్థనీయమేనా అని ప్రశ్నించారు. పీఎన్‌బీ కుంభకోణంపై స్వతంత్ర దర్యాప్తునకు అభ్యర్థిస్తూ వినీత్ ధండా అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను వేణుగోపాల్ తీవ్రంగా వ్యతిరేకించారు.

చంద్రబాబు భావన పళనికి లేకపోవటం బాధాకరం: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: భాజపా కూటమికి మద్దతిచ్చే విషయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్న భావన తమిళనాడు సీఎం పళనిస్వామికి లేదని డీఎంకే కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ విమర్శించారు. ఈరోడు జిల్లాలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ... మోదీ ఇచ్చిన ఏ హామీలనూ నెరవేర్చలేదని ఇప్పటికే చంద్రబాబు ఆరోపించారని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో ఆయన కేంద్రంలోని తమ మంత్రులతో రాజీనామాలు చేయించారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ కూటమికి మద్దతు ఇవ్వబోమని కూడా ప్రకటించారని తెలిపారు. ఈ భావన తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వానికి లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కావేరీ జలాల వ్యవహారంలో కేంద్రం తమిళనాడు రైతులు, ప్రజలను దగా చేస్తోందని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలు సమైక్యంగా 'ద్రావిడ దేశం' అనే డిమాండ్‌ను వినిపించడాన్ని డీఎంకే స్వాగతిస్తోందని పేర్కొన్నారు.

భాజపాకు కనీసం 110 స్థానాల మేర గండి!

వచ్చే లోక్‌సభ ఎన్నికలపై శివసేన జోస్యం

ముంబయి: శివసేన తన మిత్రపక్షం భాజపాపై మరోసారి విరుచుకుపడింది. గోరఖ్‌పూర్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా పరాజయాన్ని.. 'అహంకారానికి దక్కిన ఓటమి'గా అభివర్ణించింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత భాజపా బలం కనీసం 110 సీట్ల మేర తగ్గిపోతుందని చెప్పింది. మిత్రపక్షాలను వీడి, 'అబద్ధాల మార్గాన నడిచే' వారికి ఓటమి తప్పదని హెచ్చరించింది. "బుల్లి రాష్ట్రమైన త్రిపురను భాజపా గెల్చుకుంది. ఆ విజయోత్సాహాల్లో ఆ పార్టీ మునిగితేలుతుండగానే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రెండు లోక్‌సభ స్థానాల ఉప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. త్రిపుర విజయాన్ని అది మసకబార్చింది. ఈ ఫలితాలు భాజపా శిబిరంలో ఆందోళనలు సృష్టించాయి. ఆ పార్టీకి గట్టి పట్టున్న గోరఖ్‌పూర్, ఫూల్‌పుర్ స్థానాల్లో సమాజ్‌వాదీ పార్టీ విజయకేతనం ఎగురవేసింది" అని శివసేన తన పత్రిక 'సామ్నా'లో సంపాదకీయాన్ని రాసింది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 10 లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయని, వాటిలో 9 స్థానాల్లో భాజపా ఓటమిపాలైందని పేర్కొంది. "తొలుత భాజపాకు 282 మంది ఎంపీలు ఉండేవారు. ఇప్పుడు ఆ సంఖ్య 272కు పడిపోయింది" అని విమర్శించింది. 1991 నుంచి యోగి ఆదిత్యనాథ్.. ఎన్నడూ గోరఖ్‌పూర్ స్థానాన్ని కోల్పోలేదని పేర్కొంది. ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ భాజపా అక్కడ ఓడిపోయింది. బిహార్‌లో అరారియా లోక్‌సభ స్థానంలోను, జెహానాబాద్ అసెంబ్లీ స్థానంలో ఆర్జేడీ విజయం సాధించింది. దీన్నిబట్టి భాజపా ప్రభ తగ్గుతున్నట్లు స్పష్టమవుతోంది. "ఈ లెక్కన 2019లో భాజపాకు 280 సీట్లు రావని తెలిసిపోతోంది. వారి బలంలో కనీసం 100-110 స్థానాల మేర కోత పడుతుంది. మిత్రులను దూరం చేసుకొని, అసత్య మార్గాన నడిచేవారికి ఓటమి తప్పదు. పతనం ప్రారంభమయ్యాక.. ఏ చాణక్యుడూ దీన్ని ఆపలేడు" అని పేర్కొంది.

పంజాబ్ ఆప్ అధ్యక్ష పదవికి మాన్ రాజీనామా

- అకాలీదళ్ నేతకు కేజ్రీవాల్ క్షమాపణల నేపథ్యంలో పరిణామం
- కేజ్రీ తీరుతో స్వపక్ష నాయకుల్లో నిరాశ

చండీగఢ్: ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)లో కుదుపు! ఆ పార్టీ పంజాబ్ విభాగం అధ్యక్షుడు భగవంత్ మాన్ తన పదవికి రాజీనామా చేశారు. మాదకద్రవ్యాల రవాణాలో సంబంధాలున్నాయంటూ శిరోమణి అకాలీదళ్(ఎస్ఏడీ) నేత బిక్రమ్‌సింగ్ మజీఠియాపై చేసిన ఆరోపణలను ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ వెనక్కి తీసుకుని ....క్షమాపణ చెప్పిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. రాజీనామాను మాన్ ట్విటర్‌లో శుక్రవారం ప్రకటించారు. అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పటికీ.. పంజాబ్‌లో డ్రగ్ మాఫియా, అవినీతిపై 'ఆమ్ ఆద్మీ'గా తన పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. మాన్ సంగ్రూర్ ఎంపీగా ఉన్నారు. మజీఠియాకు కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పడం పట్ల పంజాబ్‌లో పలువురు ఆప్ నేతలు నిరాశ వ్యక్తం చేశారు. తమను సంప్రదించకుండానే కేజ్రీవాల్ ఆరోపణలను ఉపసంహరించుకోవడం తమను దిగ్భ్రాంతికి గురిచేసినట్లు పంజాబ్ ప్రతిపక్ష నేత సుఖ్‌పాల్ సింగ్ ఖైరా(ఆప్) వ్యాఖ్యానించారు. మజీఠియాకు మాదకద్రవ్యాల రవాణాతో సంబంధముందని చెప్పేందుకు తగినన్ని ఆధారాలున్నాయంటూ ప్రత్యేక కార్యదళం(ఎస్‌టీఎఫ్) హైకోర్టుకు నివేదించిన సంగతిని గుర్తుచేశారు. కేజ్రీ క్షమాపణ చెప్పడం పట్ల 'ఆప్' పంజాబ్ సహాధ్యక్షుడు అమన్ అరోరా, పార్టీ ఎమ్మెల్యే కన్వర్ సంధూ కూడా తీవ్ర నిరాశ వ్యక్తంచేశారు. మరోవైపు, కేజ్రీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన లోక్ ఇన్సాఫ్ పార్టీ.. ఆప్‌తో తమకున్న పొత్తును రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. మజీఠియాకు క్షమాపణ చెప్పడం ద్వారా పంజాబ్‌లో ఆప్‌ను కేజ్రీవాల్ హత్య చేశారని రాష్ట్ర కాంగ్రెస్ నేత నవజ్యోత్‌సింగ్ సిద్ధూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే..., 'ఆప్' పంజాబ్ విభాగం చీలిపోయే పరిస్థితి తలెత్తింది. పార్టీ నుంచి విడిపోయి ప్రత్యేకంగా మరో విభాగాన్ని ఏర్పాటు చేయాలన్న యోచనలో సంబంధిత నాయకత్వం పడింది.

కేజ్రీ ఏం చేశారు?: మాదకద్రవ్యాల వాణిజ్యంతో సంబంధముందంటూ ఎస్ఏడీనేత, పంజాబ్ మాజీ మంత్రి బిక్రమ్‌సింగ్ మజీఠియాపై కేజ్రీవాల్ ఇటీవల పలుమార్లు ఆరోపణలు గుప్పించారు. అయితే, అనూహ్యంగా సదరు ఆరోపణలను ఆయన గురువారం వెనక్కి తీసుకున్నారు. మజీఠియాకు ఓ లేఖలో క్షమాపణ చెప్పారు. తాను చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని గ్రహించానని తెలిపారు.

వాణిజ్య వాహనాల జీవిత కాలం 20 ఏళ్లే!

- 2000 సంవత్సరానికి ముందు కొనుగోలుచేసినవి 2020 ఏప్రిల్ 1 నుంచి రోడ్లపైకి రావటానికి వీల్లేదు
- కేంద్ర ప్రభుత్వం కొత్త విధానానికి పీఎంవో అంగీకారం

దిల్లీ: వాణిజ్య వాహనాల జీవిత కాలానికి 20 ఏళ్ల పరిమితిని కేంద్రప్రభుత్వం విధించనుంది. దీని ప్రకారం 2000 సంవత్సరానికి ముందు కొనుగోలు చేసిన ట్యాక్సీలు, ట్రక్కులు, బస్సులు వంటి వాహనాలకు సామర్థ్యం(ఫిట్‌నెస్)తో సంబంధంలేకుండానే వాటి రిజిస్ట్రేషన్లు 2020 మార్చి 31తో రద్దవుతాయి. అంటే 2020, ఏప్రిల్ 1వ తేదీ నుంచి వాటిని రహదారులపై నడపటానికి అనుమతించరు. ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ)లో జరిగిన అత్యున్నతస్థాయి అధికారుల భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నీతి ఆయోగ్, రవాణా, భారీ పరిశ్రమలు, ఆర్థిక, పర్యావరణ మంత్రిత్వశాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. వ్యక్తిగత వాహనాలకు మాత్రం ఎలాంటి కాలపరిమితి విధించలేదు. సామర్థ్యం బాగున్నంత కాలం వాటిని నడిపేందుకు వీలుంటుందని సమాచారం. 2020 సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఇరవై ఏళ్ల కాల పరిమితి ముగిసే వాణిజ్య వాహనాల సంఖ్య దాదాపు 7లక్షల వరకు ఉండవచ్చని కేంద్ర ప్రభుత్వ అంచనా. వీటి రిజిస్ట్రేషన్ల చెల్లుబాటు గడువు రెండేళ్లలో ముగుస్తున్నందున ఆ సమయంలో ఆ వాహనాలను తుక్కు కింద విక్రయించి వాటి స్థానంలో కొత్త వాహనాలను కొనుగోలుచేయదలిచే యజమానులకు పన్నుల్లో కొంత మినహాయింపునివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. పాత వాహనాల అమ్మకాలను జీఎస్టీ పరిధి నుంచి తప్పించాలనే ప్రతిపాదన ఉంది. పాతవాహనాన్ని విక్రయించి కొత్త వాహనాన్ని కొనుగోలు చేసే యజమానికి 10శాతం మేర జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలన్నది ఆ ప్రతిపాదన సారాంశం. దీనికి జీఎస్టీ మండలి ఆమోదం అవసరం. వాహనకాలుష్యాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకురాదలచిన కొత్త విధానంలో భాగంగా పాత వాహనాల తొలగింపు పథకాన్ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే.

2 వేల నోటు రద్దు యోచనేదీ లేదు: కేంద్రం

దిల్లీ: పెద్దనోట్ల రద్దు అనంతరం ప్రవేశపెట్టిన రూ. 2 వేల నోటును రద్దుచేసే ప్రతిపాదనేదీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. అలాగే 10 రూపాయల ప్లాస్టిక్ నోట్లను 5 నగరాల్లో (కోచి, మైసూర్, జైపుర్, సిమ్లా, భువనేశ్వర్) ప్రయోగాత్మకంగా పరిశీలించడానికి నిర్ణయించినట్లు వెల్లడించింది. ఈమేరకు ఆర్థికశాఖ సహాయమంత్రి పి.రాధాకృష్ణన్ ఓ ప్రశ్నకు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

కొత్త ఎంపీల ప్రమాణస్వీకారం..

యూపీ, బిహార్ ఉపఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురూ లోక్‌సభ సభ్యులుగా శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. తొలుత సర్ఫరాజ్ ఆలమ్ (ఆర్జేడీ).. అనంతరం నాగేంద్ర ప్రతాప్‌సింగ్ పటేల్, ప్రవీణ్‌కుమార్ నిషాద్ (ఎస్పీ)లు ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రమాణస్వీకారం చేశారు. పటేల్, నిషాద్‌లు ప్రమాణస్వీకారానికి ముందు మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అరుణ్‌జైట్లీలతో పాటు భాజపా అగ్రనేత అడ్వాణీకి పాదాభివందనం చేశారు. అనంతరం ములాయం సింగ్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గేల ఆశీస్సులు తీసుకున్నారు. ముగ్గురు ఎంపీలకు స్పీకర్ సుమిత్ర మహాజన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపక్ష నేతలంతా అభినందించారు.

వర్ణ శోభితం..

వివిధ రంగుల కండువాలు, టోపీలతో హాజరైన సభ్యులతో లోక్‌సభ శుక్రవారం వర్ణ శోభితంగా కనిపించింది. తెరాస సభ్యులు గులాబీ, తెదేపా ఎంపీలు పసుపు కండువాలు వేసుకోగా.. ములాయం సింగ్ యాదవ్ సహా సమాజ్‌వాదీ పార్టీ సభ్యులు ఎరుపు టోపీలు ధరించారు. కావేరీ యాజమాన్య బోర్డు ఏర్పాటు డిమాండ్‌తో ఏఐఏడీఎంకే సభ్యులు తెలుపు-ఎరుపు గీతలతో కూడిన నల్ల కండువాలు ధరించి హాజరయ్యారు.

హాకింగ్, ముగ్గురు మాజీ ఎంపీల మృతికి సంతాపం..

ముగ్గురు మాజీ ఎంపీలు ఉత్తమ్‌భాయ్ హార్జీభాయ్ పటేల్, డాక్టర్ బోళ్ల బులిరామయ్య, సుశీలా బంగారులక్ష్మణ్‌లతో పాటు ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ మృతికి లోక్‌సభ శుక్రవారం సంతాపం తెలిపింది. వారికి సంబంధించిన వివరాలను స్పీకర్ సుమిత్ర మహాజన్ చదివి వినిపించారు. అలాగే ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో సీఆర్‌పీఫ్ జవాన్లపై మావోయిస్టుల దాడిని స్పీకర్ ఖండించారు. 9 మంది జవాన్ల మృతికి సంతాపం తెలుపుతూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సభ కొద్ది నిమిషాల పాటు మౌనం పాటించింది.

జాతీయగీతంలో 'సింధ్'ను తొలగించాలంటూ ప్రైవేటు బిల్లు..

జాతీయగీతంలో 'సింధ్'కు బదులు 'ఈశాన్య (నార్త్‌ఈస్ట్)' అనే పదాన్ని పెట్టాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ రిపున్ బోరా (అసోమ్) రాజ్యసభలో ప్రైవేటు మెంబర్ బిల్లుకు తీర్మానం ప్రతిపాదించారు. 1950లో జాతీయగీతాన్ని ఆమోదించే సమయంలోనే - అవసరమైతే భవిష్యత్తులో సవరణ చేసుకోవచ్చంటూ నాటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తెలిపిన విషయాన్ని బోరా గుర్తుచేశారు. ఆయన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ - జాతీయగీతంలో 'ఈశాన్య' పదం లేదని.. అందులో పేర్కొన్న సింధ్ పాకిస్థాన్‌లో భాగమైపోయిందన్నారు. ఆ దేశ పదాన్ని మనమెందుకు కీర్తించాలని ప్రశ్నించారు. తన తీర్మానం వచ్చే వారం సభ ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

రామసేతుకు ఎలాంటి నష్టమూ కలిగించం: కేంద్రం

దిల్లీ: దేశ ప్రయోజనాల దృష్ట్యా తాము ఎట్టి పరిస్థితుల్లోనూ 'రామసేతు'కు ఎలాంటి నష్టం వాటిల్లనీయబోమని...అసలు అలాంటి ఉద్దేశమే లేదనీ కేంద్రప్రభుత్వం శుక్రవారం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. 'సేతుసముద్రం నౌకామార్గం ప్రాజెక్టు' నిమిత్తం తాము రామసేతు/ఆడమ్స్ బ్రిడ్జ్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తాం. ప్రత్యామ్నాయాలను అన్వేషించాలని యోచిస్తున్నాం' అంటూ కేంద్ర నౌకాయాన మంత్రిత్వశాఖ తాను దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది. సేతుసముద్రం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా భాజపా నాయకుడు సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారిస్తున్న జస్టిస్. దీపక్ మిశ్ర సారథ్యంలోని ధర్మాసనానికి కేంద్రం ఈ విషయాన్ని వివరించింది.

మానవ అక్రమ రవాణా కేసులో దలేర్ మెహందీకి రెండేళ్ల జైలు

పోలీసు కస్టడీ అనంతరం బెయిల్ మంజూరు

దిల్లీ/పాటియాలా: మానవ అక్రమ రవాణా కేసులో పంజాబీ పాప్ గాయకుడు దలేర్ మెహందీని దోషిగా తేల్చిన పాటియాలా న్యాయస్థానం శుక్రవారం అతనికి రెండేళ్ల జైలుశిక్ష, రూ. వెయ్యి జరిమానా విధించింది. వెంటనే పంజాబ్ పోలీసులు అతన్ని కస్టడీలోకి తీసుకోగా.. అనంతరం బెయిల్ మంజూరయింది. కాగా తాను ఉన్నత న్యాయస్థానంలో అపీల్ చేయనున్నట్లు కోర్టు బయట దలేర్ విలేకరులకు తెలిపారు. దలేర్, అతని సోదరుడు షంషేర్ మెహందీలు తమ కచేరీ బృందం ద్వారా.. చట్టవ్యతిరేకంగా విదేశాలకు పంపిస్తామంటూ పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు గతంలో పోలీసులకు ఫిర్యాదులందాయి. 1998, 99ల్లో రెండు బృందాలుగా ఇలా 10 మందిని అమెరికాకు తీసుకెళ్లి విడిచిపెట్టినట్లు అభియోగాలున్నాయి. తాను అమెరికా వెళ్లినప్పుడు ముగ్గురు బాలికలను శాన్‌ఫ్రాన్సిస్కోలోను, మరో ముగ్గురు బాలురను న్యూజెర్సీలోనూ దలేర్ వదిలిపెట్టినట్లు ఆరోపణలున్నాయి. ఇలా అక్రమంగా తరలిస్తామంటూ డబ్బులు వసూలు చేసిన మెహందీ సోదరులు మోసం చేసినట్లు 35కు పైగా ఫిర్యాదులందాయి. 2003లో బయటపడిన ఈ వ్యవహారంపై.. భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్ల కింద జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి తాజాగా తీర్పు ఇచ్చినట్లు న్యాయవాది గురుప్రీత్ సింగ్ భాసిన్ తెలిపారు.

భారతీయ బ్యాంకులు నిబంధనలకు నీళ్లొదిలేశాయి!

విజయ్‌మాల్యా కేసు విచారణ సందర్భంగా...బ్రిటన్ జడ్జి వ్యాఖ్య

లండన్: వ్యాపారవేత్త, నాటి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ సారథి అయిన విజయ్‌మాల్యాకు కొన్ని రుణాల మంజూరులో భారతీయ బ్యాంకులు నిబంధనలను గుడ్డిగా తుంగల్లో తొక్కేశాయని బ్రిటిష్ న్యాయమూర్తి ఒకరు వ్యాఖ్యానించారు. విజయ్‌మాల్యా అప్పగింతకు సంబంధించిన ఒక కేసును విచారిస్తున్న వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎమ్మా ఆర్బట్‌నాట్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కేసులో ముక్కలు...ముక్కలుగా ఉన్న భారీ మొత్తంలోని సాక్ష్యాలన్నింటినీ ఒక దగ్గరకు చేర్చాలి. కొద్ది నెలల క్రితం కంటే ఇప్పుడు అసలు విషయాన్ని తాను సుస్పష్టంగా చూడగలుగుతున్నట్లు ఎమ్మా చెప్పారు. అంటే...,రుణాల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను భారతీయ బ్యాంకులు యథేచ్ఛగా ఉల్లంఘించేశాయని పునరుద్ఘాటించారు. అందుకే, మాల్యా వ్యవహారంతో సంబంధం ఉన్న కొందరు బ్యాంకు అధికారులపై కేసును వివరించాల్సిందిగా భారత అధికారులను న్యాయమూర్తి కోరారు. మాల్యాపై కుట్ర కోణానికీ....ఈ అంశానికీ సంబంధం ఉందని పేర్కొన్నారు. న్యాయమూర్తి ఈ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నప్పుడు విజయ్ మాల్యా కోర్టులోనే ఉన్నారు. తన అప్పగింతకు సంబంధించిన ఓ కేసు విచారణకు ఆయన శుక్రవారం స్వయంగా న్యాయస్థానం ఎదుట హాజరైనారు. భారీ మోసం, నల్లధనం చెలామణికి సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో మాల్యాను భారత్‌కు అప్పగించవచ్చా అనే అంశంపై ఇక్కడి వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరిగింది. వాస్తవానికి శుక్రవారం రావలసిన అవసరం లేకపోయినప్పటికీ విజయ్‌మాల్యా న్యాయస్థానం ఎదుట హాజరైనారు. అప్పగింత వారంటుపై 2017 ఏప్రిల్‌లో స్కాట్‌లాండ్ యార్డ్ ఆయనను అరెస్టు చేసింది. అనంతరం ఆయన బెయిలుపై విడుదలై ఉన్నారు.

లోయా మృతిపై స్వతంత్ర విచారణకు ఆదేశించే అంశంపై సుప్రీం తీర్పు వాయిదా

దిల్లీ: సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం జడ్జి బీహెచ్ లోయా మృతిపై స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీం కోర్టు వాయిదా వేసింది. 2014లో ఓ వివాహ వేడుకకు హాజరైన సందర్భంలో లోయా గుండెపోటుతో మరణించారు. ఆ సమయంలో భాజపా అధ్యక్షుడు అమిత్ షా నిందితుడిగా ఉన్న సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసును లోయా విచారిస్తున్నారు. దీంతో లోయా మృతి చెందిన పరిస్థితులపై పలువురు సందేహాలు వ్యక్తంచేశారు. ఘటనపై స్వతంత్ర విచారణ జరిపించాలని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర నేతృత్వంలోని ధర్మాసనం.. శుక్రవారం ఈ పిటిషన్లపై వాదనలను ఆలకించింది. ఓ వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని వివాదాన్ని రేపేందుకు న్యాయమూర్తి మరణాన్ని పిటిషన్‌దారులు వాడుకుంటున్నారని.. ఈ క్రమంలో న్యాయవ్యవస్థకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని మహారాష్ట్ర ప్రభుత్వం కోర్టు ముందు వాదించింది. స్వతంత్ర విచారణకు ఆదేశిస్తే.. లోయా మృతి సమయంలో ఆయనతోపాటు ఉన్న నలుగురు న్యాయమూర్తుల గురించి సందేహాలు వ్యక్తమవుతాయని పేర్కొంది. అనంతరం తీర్పును రిజర్వులో పెడుతున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ ఫారం-VI
ప్రాథమిక (నోటిఫికేషన్)

[illegible]

మధ్యప్రదేశ్‌లోని మండూలో ఉన్న జహాజ్ మహాల్‌లో మెట్లు దిగుతుండగా గాయపడిన అమెరికా విదేశాంగశాఖ మాజీ మంత్రి హిల్లరీ క్లింటన్ మణికట్టు స్వల్పంగా ఫ్రాక్చర్ అయింది. సీటీ-స్కాన్ తీసినపుడు ఈ విషయం వెల్లడైనట్లు వైద్యులు వెల్లడించారు.

1	66/[illegible]	1.09	[illegible]	70	169	67	65	[illegible]
2	66/[illegible]		[illegible]	70	169	67	65	[illegible]
		1.39						
3	67/[illegible]	2.13	[illegible]	70	619	68	66	[illegible]
4	67/[illegible]		[illegible]	70	619	68	66	[illegible]
		2.13						
5	68/1-2/[illegible]	2.11	[illegible]	69	618	303	67	-do-
6	68/1-2/[illegible]		[illegible]	69	618	303	67	-do-
7	68/1-2/[illegible]		[illegible]	69	618	303	67	-do-
8	68/1-2/[illegible]		[illegible]	69	618	303	67	[illegible]
9	68/1-2/[illegible]		[illegible]	69	618	303	67	-do-
10	68/1-2/[illegible]		[illegible]	69	618	303	67	-do-
11	68/1-3/[illegible]		[illegible]	69	618	303	67	-do-
12	68/1-2/[illegible]		[illegible]	69	618	303	67	-do-
13	68/3		[illegible]	69	618	303	67	-do-
14	68/[illegible]		[illegible]	69	618	303	67	-do-
15	68/[illegible]4/1		[illegible]	69	618	303	67	-do-
16	68/[illegible]		[illegible]	69	618	303	67	-do-
		2.11						
17	574/[illegible]	0.31	[illegible]	571	576	577	572	-do-
18	574/[illegible]		[illegible]	571	576	577	572	-do-
19	574/[illegible]		[illegible]	571	576	577	572	-do-
20	574/[illegible]		[illegible]	571	576	577	572	-do-
21	574/[illegible]		[illegible]	571	576	577	572	-do-
		0.31						
22	578/[illegible]	2.17	[illegible]	576	139	580	574	-do-
23	578/[illegible]		[illegible]	576	139	580	574	-do-
24	578/[illegible]		[illegible]	576	139	580	574	-do-
25	578/[illegible]		[illegible]	576	139	580	574	-do-
26	578/[illegible]		[illegible]	576	139	580	574	-do-
		2.17						
27	580	0.09	[illegible]	578	579	581	579	-do-
28	580/[illegible]		[illegible]	578	579	581	579	[illegible]
		0.09						
29	581/[illegible]1	12.35	[illegible]	578	138	582	580	-do-
30	581/[illegible]2		[illegible]	622	139	582	580	-do-
31	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
32	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
33	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
34	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
35	581/[illegible]1		[illegible]	622	139	582	580	-do-
36	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
37	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
38	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
39	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
40	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
41	581/[illegible]		[illegible]	622	139	582	580	-do-
		12.35						
42	582/[illegible]		[illegible]	619	137	603	581	-do-
43	582/[illegible]		[illegible]	619	137	603	581	-do-
44	582/[illegible]1		[illegible]	619	137	603	581	-do-
		0.33						
45	583/[illegible]	2.25	[illegible]					-do-
		2.25						
46	584	0.20	[illegible]					-do-
		0.20						
47	585	1.09	[illegible]					-do-
		1.09						
48	586	1.07	[illegible]					-do-
		1.07						
49	587	1.07	[illegible]					[illegible]
		1.07						
50	588	1.20	[illegible]					-do-
		1.20						
51	589	0.06	[illegible]					-do-
		0.06						
52	590	0.37	[illegible]					-do-
		0.37						
53	591	0.03	[illegible]					-do-
		0.03						
54	592	0.22	[illegible]					-do-
		0.22						
55	593/[illegible]	0.12	[illegible]					-do-
56	593/[illegible]	0.06	[illegible]					-do-
		0.18						
57	594	0.14	[illegible]					-do-
		0.14						
58	595/[illegible]	0.09	[illegible]					-do-
59	595/[illegible]		[illegible]					-do-
		0.09						
60	596/[illegible]	0.20	[illegible]					-do-
61	596/[illegible]		[illegible]					-do-
		0.20						
62	597	0.10	[illegible]					-do-
63	597/[illegible]	0.06	[illegible]					-do-
		0.16						
64	598	1.07	[illegible]					-do-
		1.07						
65	599/[illegible]	0.33	[illegible]					-do-
66	599/[illegible]	0.33	[illegible]					-do-
		1.36						
67	600/[illegible]	0.12	[illegible]					[illegible]
68	600/[illegible]	0.12	[illegible]					-do-
		0.24						
69	601/[illegible]	0.10	[illegible]					-do-
70	601/[illegible]		[illegible]					-do-
		0.10						
71	602	1.05	[illegible]					-do-
		1.05						
72	603/[illegible]/1/1	5.10	[illegible]	619	602	614	602	-do-
73	603/[illegible]/1/2		[illegible]	619	602	614	602	-do-
74	603/[illegible]/1/3		[illegible]	619	602	614	602	
75	603/[illegible]		[illegible]	619	602	614	602	
76	603/[illegible]/1		[illegible]	619	602	614	602	[illegible]
		5.10						
77	604	0.10	[illegible]					-do-
		0.10						
78	605/[illegible]	0.23	[illegible]					-do-
79	605/[illegible]/1	1.15	[illegible]					-do-
80	605/[illegible]1	1.10	[illegible]					-do-
		3.27						
81	606	0.26	[illegible]					-do-
		0.26						
82	607/[illegible]	0.37	[illegible]					-do-
83	607/[illegible]		[illegible]					-do-
		0.37						
84	608/[illegible]	0.20	[illegible]					-do-
85	608/[illegible]	0.10	[illegible]					-do-
		0.30						
86	609/[illegible]	1.14	[illegible]					-do-
87	609/[illegible]	0.59	[illegible]					[illegible]
		1.53						
88	610	0.11	[illegible]					-do-
		0.11						
89	611/[illegible]	0.26	[illegible]					-do-
90	611/[illegible]	0.25	[illegible]					-do-
		1.11						
91	612	0.14	[illegible]					-do-
		0.14						
92	613	0.14	[illegible]					-do-
		0.14						
93	614	1.02	[illegible]	608		615		[illegible]
94	614/[illegible]		[illegible]	608		615		-do-
95	614/[illegible]		[illegible]	608		615		-do-
96	614/[illegible]		[illegible]	608		615		-do-
97	614/[illegible]		[illegible]	608		615		-do-
98	614/[illegible]		[illegible]	608		615		-do-
		1.02						
99	615/[illegible]	1.18	[illegible]	616		617	614	[illegible]
100	615/[illegible]		[illegible]	616		617	614	-do-
101	615/[illegible]		[illegible]	616		617	614	-do-
102	615/[illegible]		[illegible]	616		617	614	-do-
103	615/[illegible]		[illegible]	616		617	614	-do-
104	615/[illegible]	0.09	[illegible]	616	–	617	614	[illegible]
105	615/[illegible]		[illegible]	616	–	617	614	-do-
106	615/[illegible]1		[illegible]	616	–	617	614	-do-
107	615/[illegible]		[illegible]	616	–	617	614	-do-
		1.18						
108	616/[illegible]	11.19	[illegible]	619	615	617	603	-do-
109	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
110	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
111	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
112	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
113	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
114	616/[illegible]/2		[illegible]	619	615	617	603	-do-
115	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
116	616/[illegible]/1		[illegible]	619	615	617	603	-do-
117	616/[illegible]/2		[illegible]	619	615	617	603	-do-
118	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
119	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
120	616/[illegible]/2		[illegible]	619	615	617	603	-do-
121			[illegible]	619	615	617	603	-do-
122	616/[illegible]		[illegible]	619	615	617	603	-do-
		11.19						
123	618/1	4.01	[illegible]	61	618	68	625	-do-
124	618/2		[illegible]	620	618	66	620	-do-
125	618/[illegible]		[illegible]	620	616	66	620	-do-
		4.01						
126	621/[illegible]	0.14	[illegible]	624	581	620	622	-do-
127	621/[illegible]1		[illegible]	624	581	620	622	-do-
		0.14						
మొత్తం విస్తీర్ణం (ఎకరాలు)		89.27						

[illegible]

సం/- [illegible] సం/- [illegible] సం/- [illegible] సం/- [illegible]

వస్త్రాలకు భద్రతేదీ?

- రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ.350 కోట్ల వస్త్రోత్పత్తి ఆర్డర్లు
- సేకరణలో కనీస రక్షణ చర్యలు పాటించని వైనం



సిరిసిల్ల మార్కెట్ యార్డులో నాణ్యత, నియంత్రణ పరీక్ష కోసం పేరుకు పోయిన వస్త్ర నిల్వలు

ఈనాడు డిజిటల్, సిరిసిల్ల: రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాల ఆర్డర్లలో సింహభాగం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మరమగ్గాలకు కేటాయిస్తున్నారు. అయితే, ఉత్పత్తి అయిన వస్త్రం సేకరణ.. నాణ్యత నియంత్రణ పరీక్షలకు అక్కడ సరైన స్థలం లేదు. కోట్లాది మీటర్ల వస్త్రోత్పత్తులను భద్రపరచడంలో కనీస చర్యలు పాటించని పరిస్థితులు చేనేత, జౌళిశాఖలో నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో అనుకోని ఘటనలు జరిగితే ఇబ్బందేనని నేతన్నలు వాపోతున్నారు.

సిరిసిల్ల నేత కార్మికుల ఉపాధికి ప్రభుత్వం రూ.350 కోట్ల ఆర్డర్లతో వార్షిక కాలమాణిని రూపొందించింది. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.81 కోట్ల విలువజేసే.. 1.50 కోట్ల మీటర్ల వస్త్రోత్పత్తిని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ సేకరించింది. విద్యార్థుల ఏకరూప దుస్తులకు ఇప్పటికే 80 లక్షల మీటర్ల వస్త్ర సేకరణ పూర్తయింది. ప్రస్తుతం సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ వసతిగృహాలతోపాటు రంజాన్ దుస్తులకు అవసరమైన 70 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తులు జరుగుతున్నాయి. మరో పదిరోజుల్లో ఏడు కోట్ల మీటర్ల బతుకమ్మ చీరల ఉత్పత్తికి ఆర్డర్లు రానున్నాయి. ఇంత పెద్ద మొత్తంలో వస్త్రోత్పత్తికి ఆర్డర్లు వస్తుండగా.. ఉత్పత్తుల సేకరణ, భద్రపరచడంలో చేనేత, జౌళిశాఖ కనీస రక్షణ చర్యలు తీసుకోవడంలేదనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రమాదం సంభవిస్తే..: ప్రభుత్వం నుంచి వస్తున్న ఆర్డర్లను జిల్లాలోని పరస్పర సహకార సంఘాలకు (మ్యాక్స్) చేనేత, జౌళి శాఖ పంపిణీ చేస్తోంది. ఉత్పత్తి చేసిన వస్త్రాన్ని సేకరించడం, నాణ్యత నియంత్రణ పరిశీలన సిరిసిల్ల మార్కెట్ కమిటీలో జరుగుతుంది. వస్త్రంలో ఎలాంటి లోపాలు లేవని తేలాక.. ప్రాసెసింగ్, సైజింగ్, రంగుల అద్దకానికి హైదరాబాద్‌కు పంపుతారు. ఇలా రోజుకు కొన్ని లక్షల మీటర్ల వస్త్రం మార్కెట్ కమిటీకి వచ్చి చేరుతుంది. రూ.కోట్ల విలువైన వస్త్ర నిల్వలున్న చోట పర్యవేక్షణకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించకపోవడం గమనార్హం. మార్కెట్ కమిటీ పూర్తిగా గృహాల మధ్యలో ఉంది. రాత్రి సమయంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే.. నియంత్రించడానికి అగ్నిమాపక వ్యవస్థను ఏర్పాటుచేయలేదు. మరోవైపు 20 రోజుల్లో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్‌కమిటీలో వస్త్రోత్పత్తుల సేకరణ.. నిల్వలకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి. అధికారులు ఈ అంశంపై దృష్టిసారించాలని నేతన్నలు కోరుతున్నారు.

పుచ్చుకున్నారు.. పురుషోత్తముడేనన్నారు

- అవినీతిపరుడితో అంటకాగిన కొందరు ఏసీబీ అధికారులు
- ప్రతిగా పురుషోత్తమ్‌రెడ్డి నుంచి ప్రతిఫలాలు

ఈనాడు, హైదరాబాద్: ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించాడన్న అభియోగాలు ఎదుర్కొంటున్న హెచ్ఎండీఏ పూర్వ సంచాలకుడు పురుషోత్తమ్‌రెడ్డి ఏసీబీకే ఝలక్ ఇచ్చాడు. అధికారుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచిస్తూ.. వారినే బోల్తా కొట్టించాడు. నిఘాకు వెళ్లిన అధికారులకే వివిధ రూపాల్లో అంచాలు ఇచ్చి.. తన వైపు తిప్పుకున్నాడు. విచారణలో ఈ నిజాలు గుర్తించిన ఉన్నతాధికారులు విస్తుబోతున్నారు. తాజాగా కానిస్టేబుల్‌పై వేటు వేశారు.

ఈ ఏడాది జనవరి రెండో వారంలో హెచ్ఎండీఏ పూర్వ సంచాలకుడు పురుషోత్తమ్‌రెడ్డిపై అనిశా దాడి చేసి, వందల కోట్ల అక్రమాస్తులను గుర్తించిన విషయం తెలిసిందే. నిజానికి అతను ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించాడన్న ఆధారాలను కొందరు వేగులు అనిశాకు గతేడు జులైలోనే ఇచ్చారు. ఈ సమాచారాన్ని ప్రాథమికంగా ధ్రువీకరించుకున్న ఉన్నతాధికారులు..పకడ్బందీగా సాక్ష్యాలు సేకరించాలంటూ ఓ అధికారిని పురమాయించారు. సదరు అధికారి ఆధారాలు సేకరించడానికి బదులుగా నేరుగా పురుషోత్తమ్‌రెడ్డిని కలుసుకున్నాడు. "మీపై ఆరోపణలున్నాయ్... ఆధారాలూ బలంగానే ఉన్నాయంటూ" ఉప్పందించాడు. ప్రతిఫలంగా అతన్నుంచి భారీ నజరానా అందుకున్న సదరు అధికారి 'ఆయనది సక్రమ సంపాదననేనని..పురుషోత్తముడేనంటూ ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడంతో ఉన్నతాధికారులు దాడి ఆలోచనను పక్కనపెట్టారు.

రెండో సారి చిక్కినట్టే చిక్కి

ఆగస్టు నెలలో మరిన్ని సాక్ష్యాధారాలను వేగులు సమర్పించడంతో..వాటినీ ఏసీబీ ఉన్నతాధికారులు ధ్రువీకరించుకున్నారు. గతంలో దర్యాప్తు చేసిన అధికారికి బదులుగా..ఇంకొకరికి నిఘా బాధ్యతలు అప్పగించారు. పురుషోత్తమ్‌రెడ్డి తన కుమార్తెకు గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చిన రూ.3.2 కోట్ల స్థలానికి సంబంధించిన ఆధారాలను సదరు అధికారి గుర్తించారు. నెల రోజులు కష్టపడి అతని అక్రమార్జనకు సంబంధించిన ఇతర సాక్ష్యాధారాలు సేకరించారు.

ఈ క్రమంలో తనపై దర్యాప్తు మళ్లీ మొదలయిందన్న సమాచారాన్ని తాను లోబరుచుకున్న అధికారి ద్వారా తెలుసుకున్న పురుషోత్తమ్‌రెడ్డి 'గండం నుంచి గట్టెక్కించాలంటూ' అతన్నే ఆశ్రయించాడు. సదరు అధికారి, మరో అధికారితో కలిసి ఒక పంచతార హోటల్‌లో పురుషోత్తమ్‌రెడ్డితో సమావేశమయ్యారు. 'ఇచ్చే సమాచారం విలువ ఆధారంగా నజరానాలు సమర్పించుకునేలా' ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు వారిలో ఒక అధికారి తన బంధువు పేరుతో సిమ్ కార్డు తీసుకున్నాడు. 'ఏఏ ఆస్తుల గురించి ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారో' ఎప్పటికప్పుడు ఆ ఫోన్‌ద్వారా ఉప్పందించేవాడు. దాని ఆధారంగా పురుషోత్తమ్‌రెడ్డి సదరు సాక్ష్యాలు లేకుండా చూసుకునేవాడు. ఆ వ్యూహంలోనే భాగంగానే రెండో అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా సెప్టెంబరు చివరివారంలో ఏసీబీ అధికారులు దాడి చేసేందుకు ఇంటికి వెళ్లగా..అప్పటికే అతను ఇంటికి తాళం వేసి ఎటో వెళ్లిపోయాడు.

నిఘా ఉంచమంటే... సమాచారమిచ్చి..

పురుషోత్తమ్‌రెడ్డి అక్రమాదాయంపై బలమైన సాక్ష్యాధారాలుండడంతో ఏసీబీ ఉన్నతాధికారులు ఆయన కదలికలపై నిఘా ఉంచేందుకు ఓ కానిస్టేబుల్‌ను నియమించారు. కొద్దిరోజులు బాగానే విధులు నిర్వహించిన సదరు కానిస్టేబుల్ తర్వాత అతనితోనే అంటకాగాడు. అతన్నుంచి అంతోఇంతో పుచ్చుకుని..ఏసీబీ అధికారుల కదలికలపై అతనికి సమాచారం ఇవ్వడం ఆరంభించాడు. ఈ ఏడాది జనవరి రెండో వారంలో ఆయన ఇంటిపై దాడి జరుగబోతోందన్న సమాచారమూ ఇచ్చాడు. 'అందుకే దాడి సమయానికి భార్య, తన బినామీ బావమరిదితో సహా పురుషోత్తమ్‌రెడ్డి ఇంటికి తాళం వేసి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు ఏసీబీ అధికారులు విచారణలో కనుగొన్నారు. ఇందులో భాగంగానే ఉన్నతాధికారులు ఒక అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేయగా.. మరొకర్ని బాధ్యతల నుంచి తప్పించారు. ఇద్దర్ని బదిలీ చేశారు. తాజాగా కానిస్టేబుల్‌పైనా వేటు వేశారు.

నీటి లభ్యత కోసమే ప్రాజెక్టుల ఆకృతుల్లో మార్పు

- ప్రతిపక్షాల ఆరోపణలు అవాస్తవం: అల్లం నారాయణ



అల్లం నారాయణ బృందానికి ప్రాజెక్టు పనుల ప్రగతిని వివరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్, ఈనాడు డిజిటల్: నీటి లభ్యతను పెంచుకోవడం కోసమే కొన్ని సాగునీటి ప్రాజెక్టుల ఆకృతులను మార్చాల్సి వచ్చిందని రాష్ట్ర మీడియా అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల అధ్యయన యాత్రలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మీడియా బృందంతో కలిసి ఆయన పర్యటించారు. కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు సమీపంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సొరంగం పనులను పరిశీలించారు. నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లిగట్టు మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు మూడో లిఫ్టు వద్ద ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు రూపొందించిన ప్రాజెక్టుల ఆకృతులను నీటి లభ్యత కోసమే మార్చాల్సి వచ్చిందన్నారు. కృష్ణా, గోదావరి నదుల్లో రాష్ట్రానికి రావాల్సిన నీటి లభ్యత రోజురోజుకూ తగ్గిపోతున్న విషయం గ్రహించే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి రావాల్సిన నీటివాటాను వినియోగించుకునేందుకు వాటి ఆకృతులను మార్పించారని చెప్పారు. ఇందులో భాగంగానే ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులకు కొత్త రూపకల్పన చేశారని తెలిపారు. ప్రాజెక్టులపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల నిర్మాణాలు వేగంగా జరుగుతుంటే వాటిని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..ప్రాజెక్టులను ఆపాలని కాంగ్రెస్ నాయకులు విశ్వప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. మీడియా సభ్యులకు నిజాలు తెలియాలనే ఈ యాత్రను నిర్వహించినట్లు చెప్పారు.

రాజకీయ లబ్ధి కంటే ప్రజాప్రయోజనాలే ముఖ్యం

ట్విట్టర్‌లో జగన్

ఈనాడు, దిల్లీ: 'రాజకీయ లబ్ధి కంటే ప్రజాప్రయోజనాలే మాకు ముఖ్యం. ఏపీకి ప్రత్యేక హోదా సాధన కోసం కేంద్రంపై లోక్‌సభలో మేమే మొదట అవిశ్వాస తీర్మానం పెట్టినప్పటికీ..సభలో ఎవరి తీర్మానాన్ని ముందు తీసుకుంటారనేది అప్రస్తుతం. రాష్ట్ర ప్రజల హక్కు అయిన ప్రత్యేక హోదా రావడమే మాకు ప్రధానం. ఈ అంశంపై నాలుగేళ్లుగా వైకాపా పోరాడుతోంది. కేంద్రంపై మేం పెట్టిన అవిశ్వాసాన్ని రాజకీయంగా విధిలేని పరిస్థితుల్లో తెదేపా అనుసరించింది. ఇది ప్రజాస్వామ్య విజయం' అని వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు.

కేంద్రం భయపడింది

అవిశ్వాస తీర్మానం తిరస్కరణపై వైకాపా ఎంపీల వ్యాఖ్య

ఈనాడు, దిల్లీ: పార్లమెంటు సాక్షిగా తెలుగు వారి గొంతునొక్కే కార్యక్రమం జరిగిందని వైకాపా ఆవేదన వ్యక్తం చేసింది. శుక్రవారం ఆ పార్టీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాదరావులు విజయ్‌చౌక్‌లో విలేకరులతో మాట్లాడారు. తాము ఇచ్చిన అవిశ్వాస నోటీసును పరిగణనలోకి తీసుకోకపోవడంపై స్పీకర్, భాజపా ప్రభుత్వం ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. సభ ఆర్డరులో లేకపోయినా ఆర్థిక బిల్లును ఆమోదింపజేసుకుని, అవిశ్వాసాన్ని మాత్రం తిరస్కరించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. కేంద్రం భయపడే ఇలా చేసిందని పేర్కొన్నారు. తాము పెట్టిన అవిశ్వాసానికి కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, సమాజ్‌వాదీ, బీజేడీ, వామపక్షాలు మరికొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని తెలిపారు.

తెదేపా రోజుకో డ్రామా: తెదేపా రోజుకో డ్రామా ఆడుతోందని, వైకాపా అవిశ్వాసం పెట్టింది కాబట్టి, ప్రజల మద్దతు ఆ పార్టీకే వస్తోందనే భయంతో ఇప్పుడు అవిశ్వాసమంటూ నాటకమాడుతోందని ఎంపీలు విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలనుకొనేవారే అయితే కేంద్రంలో వారి మంత్రులతో రాజీనామా చేయించిన రోజే ఎన్డీఏలో నుంచి బయటకొచ్చి అవిశ్వాసం పెట్టేవారని వ్యాఖ్యానించారు. తెదేపా పెట్టిన అవిశ్వాసాన్ని అవకాశవాద రాజకీయంగా అభివర్ణించారు. తెదేపా మరోసారి అవిశ్వాస తీర్మానం పెడితే సహకరిస్తారా అని విలేకరులు అడగ్గా.. 'తప్పకుండా..రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు ఎవరు ముందుకు వచ్చినా మద్దతిస్తాం. కానీ తెదేపాకు చిత్తశుద్ధి లేదు. తెదేపాలాగా ఎన్డీఏ ప్రభుత్వానికి భయపడటం లేదు కాబట్టే 5 మంది ఎంపీలమే ఉన్నా అవిశ్వాసం పెట్టాం' అని వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.

ఆలస్యం ఆంధ్రప్రదేశ్‌దే

- ప్రత్యేక ప్యాకేజీ అమలుకు మేం సిద్ధం: అరుణ్‌జైట్లీ

దిల్లీ: రాష్ట్ర విభజన వల్ల నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వటం సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మరోసారి స్పష్టం చేశారు. అయితే, ప్రత్యేక హోదాకు ఏ మాత్రం తీసిపోనివిధంగా ప్రత్యేక ప్యాకేజీని ఇస్తామన్న హామీకి కేంద్ర ప్రభుత్వం కట్టుబడే ఉందని తెలిపారు. ప్యాకేజీ వల్ల లభించే అదనపు వనరులను ఏ రూపంలో తీసుకోవాలో ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోలేక పోవటమే జాప్యానికి కారణమని వెల్లడించారు. ఆర్థిక సాయం హామీలను కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ తొలుత ఎన్డీయే ప్రభుత్వం నుంచి, ఆ తర్వాత కూటమి నుంచి తెదేపా వైదొలగిన నేపథ్యంలో శుక్రవారం ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ...'పీటీఐ' వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు. "ప్రత్యేక ప్యాకేజీ విధివిధానాలపై 2016 సెప్టెంబరులోనే అంగీకారంకుదిరింది. అయితే, ఈ ఏడాది జనవరిలో నిధులు అందుకొనే మార్గంలో మార్పులను రాష్ట్ర ప్రభుత్వం సూచించగా కేంద్ర ప్రభుత్వం దానికీ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఉలుకూపలుకూ లేదు' అని ఆర్థిక మంత్రి అన్నారు. "14వ ఆర్థిక సంఘం సిఫార్సుల అమలు తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వటం సాధ్యం కాదు. ఎందుకంటే కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి ఆర్థిక సంఘం పెంచింది. అప్పటికీ ఏదైనా రాష్ట్రం రెవెన్యూ లోటును ఎదుర్కొంటుంటే పరిహారం అందించటానికి అసాధారణ ఏర్పాట్లు అవసరం. ప్రత్యేక హోదా పొందిన రాష్ట్రం... కేంద్ర ప్రాయోజిత పథకాలకు తన వాటాగా 10శాతం నిధులు వెచ్చించాలి. మిగిలిన రాష్ట్రాలైతే 40శాతం వాటాను భరించాలి. ప్రత్యేక హోదా ఉన్న, లేని రాష్ట్రాల మధ్య వ్యత్యాసం 30శాతం. దానికి సమానమైన నిధులను ప్రత్యేక ప్యాకేజీ కింద అయిదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు సమకూర్చుతామని చెప్పాం. దీనికి ఏపీ ప్రభుత్వం తొలుత తాము చేపట్టిన పథకాలకు అవసరమయ్యే నిధుల్లో కేంద్ర ప్రభుత్వం 90శాతం సమకూర్చాలని, మిగిలిన పదిశాతాన్ని రాష్ట్రమే భరిస్తుందని తెలిపింది. ఈ ప్రతిపాదనకు మేం అంగీకరించాం. అయితే, ఈ ఏడాది జనవరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుంది. నాబార్డ్ ద్వారా నిధులు పొందేందుకు ఒక ప్రత్యేక ప్రయోజన వాహకంను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని, కేంద్రం తన వాటా ప్రకారం 90శాతాన్ని చెల్లిస్తుందని ఏపీకి చెప్పాం. ఫిబ్రవరి 7న ఏపీ అధికారులు మరికొన్ని వివరాలతో వస్తామని వెళ్లారు. ఇంతవరకు ఎవరూ కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ సంప్రదించలేదు. వారి రాకకోసం మేం ఎదురుచూస్తూనే ఉన్నామన్నారు.

ఛాంపియన్

రేపే ఫైనల్
భారత్ x బంగ్లా



మహ్మదుల్లా (43 నాటౌట్)

భళా మహ్మదుల్లా

- మహ్మద్ వీరోచిత ఇన్నింగ్స్
- ఉత్కంఠ పోరులో లంకపై బంగ్లా గెలుపు

సిసలైన టీ20 మజా అంటే ఇదే! ఓవర్ ఓవర్‌కు మారిన సమీకరణాలు.. ఊహించని మలుపులు.. అభిమానుల్ని మునివేళ్ల మీద నిలబెట్టిన ఘటనలు.. వాగ్వాదాలు.. నాగిని డ్యాన్స్‌లు.. మొత్తానికి బంగ్లాదేశ్-శ్రీలంక మ్యాచ్ అదిరిపోయింది. ఈ నాకౌట్ మ్యాచ్ అభిమానులను ఉర్రూతలూగించింది. ఈ ఉత్కంఠభరిత పోరులో 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' మహ్మద్ మహ్మదుల్లా (43 నాటౌట్; 18 బంతుల్లో 3×4, 2×6) వీరోచిత బ్యాటింగ్‌తో 2 వికెట్ల తేడాతో లంకనుపై ఓడించిన బంగ్లా.. నిదహాస్ టీ20 టోర్నీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం భారత్‌తో టైటిల్ పోరుకు సిద్ధమైంది.

కొలంబో


శ్రీలంకకు షాక్.. కచ్చితంగా తమ జట్టే గెలుస్తుందని ఊహించిన ఆ జట్టు అభిమానులకు తీవ్ర నిరాశ! కొలంబోలో బంగ్లాదేశ్ అద్భుతమే చేసింది. దాదాపు చేజారిపోయిన మ్యాచ్‌ను గొప్పగా ఒడిసిపట్టుకుని ఎప్పటికీ గుర్తుండిపోయే విజయాన్ని అందుకుంది. శుక్రవారం మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 159 పరుగులు చేయగా.. మహ్మదుల్లా మెరుపులతో లక్ష్యాన్ని బంగ్లా 19.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

ఛేదనలో వాళ్లిద్దరు: 160 పరుగుల ఛేదనలో బంగ్లాదేశ్ 33 పరుగులకే లిటన్ దాస్ (0), షబ్బీర్ రెహ్మాన్ (13) వికెట్లు కోల్పోయింది. ఈ స్థితిలో తమీమ్ ఇక్బాల్ (50; 42 బంతుల్లో 4×4, 2×6), ముష్ఫికర్ రహీం (28)తో కలిసి బంగ్లా ఇన్నింగ్స్ నిలబెట్టాడు. ఒక దశలో 97/2తో విజయం దిశగా సాగిన బంగ్లా.. స్వల్ప విరామంలో 4 వికెట్లు చేజార్చుకుని 137/6తో పరాజయం దిశగా సాగింది. మహ్మదుల్లా వీలుచిక్కినప్పుడల్లా షాట్లు కొట్టి బంగ్లాను పోటీలో ఉంచాడు. ఈ టోర్నీలో తొలి మ్యాచ్ ఆడిన షకిబ్ అల్ హసన్ (7) కీలక సమయంలో ఔట్ కావడం.. మెహది హసన్ (0) రనౌట్ కావడంతో బంగ్లాకు సమీకరణం మరింత కష్టంగా మారింది. ఆఖరి ఓవర్లో 12 పరుగులు చేయాల్సి ఉండగా.. తొలి బంతికి పరుగు రాకపోవడం.. రెండో బంతికి ముస్తాఫిజుర్ (0) రనౌట్ కావడంతో బంగ్లాకు ఓటమి తప్పదనిపించింది. కానీ మూడో బంతిని బౌండరీ బాది.. ఆ తర్వాత బంతికి డబుల్ తీసిన మహ్మదుల్లా.. ఐదో బంతిని ఫ్లిక్‌తో సిక్సర్‌గా మలిచి బంగ్లాకు సంచలన విజయాన్ని అందించాడు. ఆఖరి ఓవర్లో అనుకోని గొడవ తలెత్తినా.. మహ్మదుల్లా చాలా ప్రశాంతంగా ఆడాడు. తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుత షాట్లు కొట్టి జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు.

మెరిసిన పెరీరా: అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లంక 9 ఓవర్లలో 43 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. ఈ దశలో లంకను కుశాల్ పెరీరా (61), తిసార పెరీరా (58) ద్వయం ఆదుకుంది. 13వ ఓవర్లో విజృంభించిన ఈ జోడీ రెండు ఫోర్లు, సిక్స్‌తో సహా 18 పరుగులు రాబట్టింది. ముస్తాఫిజుర్ వేసి 17వ ఓవర్లో అయితే తిసార.. వరుసగా రెండు భారీ సిక్స్‌లు అందుకున్నాడు. కుశాల్ ఔటైనా.. తిసార తగ్గలేదు. మరో సిక్స్‌తో 33 బంతుల్లో అర్ధసెంచరీ కూడా పూర్తి చేసుకున్నాడు. అదే జోరు కొనసాగించిన తిసార.. లంక పోరాడే స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు.

శ్రీలంక ఇన్నింగ్స్: గుణతిలక (సి) షబ్బీర్ (బి) షకిబ్ 4; కుశాల్ మెండిస్ (సి) సర్కార్ (బి) ముస్తాఫిజుర్ 11; కుశాల్ పెరీరా (సి) మెహదీ (బి) సర్కార్ 61; తరంగ రనౌట్ 5; శనక (సి) ముష్ఫికర్ (బి) ముస్తాఫిజుర్ 0; జీవన్ (సి) ముస్తాఫిజుర్ (బి) మెహదీ 3; తిసారా (సి)తమీమ్ (బి) రుబెల్ 58; ఉదాన నాటౌట్ 7; ధనంజయ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 9; మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 159; **వికెట్ల పతనం:** 1-15, 2-22, 3-31, 4-32, 5-41, 6-138, 7-154; **బౌలింగ్:** షకిబ్ 2-0-9-1; రుబెల్ 4-0-41-1; ముస్తాఫిజుర్ 4-1-39-2; మెహదీ హసన్ 4-0-16-1; మహ్మదుల్లా 4-0-29-0; సర్కార్ 2-0-21-1

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: తమిమ్ (సి) కుశాల్ పెరీరా (బి) గుణతిలక 50; లిటన్‌దాస్ (సి) తిసార పెరీరా (బి) ధనంజయ 0; షబ్బీర్ (స్టంప్డ్) కుశాల్ పెరీరా (బి) ధనంజయ 13; ముష్ఫికర్ (సి) తిసార పెరీరా (బి) అపొన్సొ 28; సర్కార్ (సి) కుశాల్ పెరీరా (బి) మెండిస్ 10; మహ్మదుల్లా నాటౌట్ 43; షకిబ్ (సి) ధనంజయ (బి) ఉదాన 7; మెహదీ రనౌట్ 0; ముస్తాఫిజుర్ రనౌట్ 0; రుబెల్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం:** (19.5 ఓవర్లలో 8 వికెట్లకు) **160; వికెట్ల పతనం:** 1-11, 2-33, 3-97, 4-105, 5-109, 6-137, 7-148, 8-148; **బౌలింగ్:** ప్రదీప్ 1-0-10-0; ధనంజయ 4-0-37-2; అపొన్సొ 3-0-19-1; తిసార పెరీరా 2-0-20-0; గుణతిలక 3-0-24-1; జీవన్ 4-0-24-1; ఉదాన 2.5-0-26-1



నేడే సెమీస్
సింధు x యమగూచి

క్రికెట్లో సచిన్ తెందుల్కర్- మెక్‌గ్రాత్‌ల పోరాటం.. టెన్నిస్‌లో ఫెదరర్- జకోవిచ్‌ల సమరం.. ఫుట్‌బాల్‌లో మెస్సీ- రొనాల్డోల మధ్య పోటీ చూసేందుకు రెండు కళ్లు చాలవు! ఇప్పుడు బ్యాడ్మింటన్‌లోనూ సింధు- ఒకుహర రూపంలో అలాంటి ప్రత్యర్థులు దొరికారు! ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 సార్లు ఇది రుజువైంది. వీరిద్దరు బరిలో దిగితే అభిమానులకు బ్యాడ్మింటన్ విందే. క్రీడా ప్రేమికులకు కావాల్సినంత మజానే. శుక్రవారం మరోసారి ఈ విషయం స్పష్టమైంది. ఆల్‌ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఉత్కంఠభరితంగా సాగిన పోరులో మూడో సీడ్ సింధు 20-22, 21-18, 21-18తో ఏడో సీడ్ నొజొమి ఒకుహర (జపాన్)పై చిరస్మరణీయ విజయం సాధించింది. గత ఐదు సార్లు క్వార్టర్స్‌కే పరిమితమైన సింధు.. ఈసారి సెమీస్ చేరుకుని టైటిల్‌కు మరింత చేరువైంది.

సింధు అద్భుతః

- తొలిసారిగా సెమీస్‌లో తెలుగు తేజం
- ఒకుహరపై విజయం
- ముగిసిన శ్రీకాంత్ పోరాటం
- ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్

బర్మింగ్‌హామ్

భారత స్టార్ షట్లర్ పూసర్ల వెంకట సింధు సాధించింది. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో క్వార్టర్‌ఫైనల్ అడ్డంకిని అధిగమించి తొలిసారి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. గంటా 24 నిమిషాల పాటు సాగిన క్వార్టర్‌ఫైనల్లో సింధు, ఒకుహరల పోరాటం అద్వితీయం. ఒకరు స్మాష్‌లతో చెలరేగితే మరొకరు డ్రాప్‌లతో విజృంభించారు. ర్యాలీ అస్త్రానికి క్రాస్‌కోర్ట్ షాట్‌తో బదులు. పదునైన రిటర్న్‌లు.. చురుకైన బాడీ లైన్ స్మాష్‌లు.. సుతారంగా డ్రిబ్లింగ్! ఇలా ఆటలో ఉన్న అన్ని షాట్లను ఆడారు సింధు, ఒకుహర. చివరికి ఒత్తిడిని అధిగమించి.. ఆఖరి వరకు విశ్వాసం వీడని సింధునే విజయం వరించింది. భారీ అంచనాల మధ్య ప్రారంభమైన క్వార్టర్స్ పోరులో సింధు, ఒకుహర చిరుతల్లా కదిలారు. తొలి గేమ్ ఆరంభం నుంచి ప్రతి పాయింటుకు చెమటోడ్చిన ఈ ఇద్దరు అసాధారణంగా కలబడ్డారు. ఎట్టకేలకు సింధు 15-13తో ఆధిక్యం సంపాదించింది. 20-19తో గేమ్‌కూ చేరువైంది. ఐతే షటిల్‌ను బయటకు ఆడటం.. ప్రత్యర్థి స్మాష్ సంధించడంతో వరుసగా 2 పాయింట్లు కోల్పోయిన సింధు 20-22తో తొలి గేమ్‌ను చేజార్చుకుంది. రెండో గేమ్‌లో సింధు మొదట్నుంచి ఆధిపత్యం కనబరిచింది. 16-13తో సింధు పైచేయి సాధించింది. ఐతే ఒక్కసారిగా గేరు మార్చింది ఒకుహర. సింధుపై బాడీలైన్ స్మాష్‌లతో చెలరేగింది. వరుసగా 5 పాయింట్లు రాబట్టి 18-16తో ఆధిక్యంలోకి దూసుకెళ్ళింది. మరో 3 పాయింట్లు గెల్చుకుంటే ఒకుహరదే మ్యాచ్. ఐతే షటిల్‌పై నియంత్రణ కోల్పోయిన ఒకుహర ఆట గాడి తప్పింది. వరుసగా పాయింట్లు సమర్పించుకుంది. సింధు సైతం తన అవకాశం కోసం ఓపికగా ఎదురు చూసింది. ప్రత్యర్థి తప్పులు చేసేవరకు అద్భుతమైన డిఫెన్స్ కొనసాగించింది. అందుకు ప్రతిఫలం పొందింది. వరుసగా 5 పాయింట్లు సాధించిన సింధు 21-18తో రెండో గేమ్ గెల్చుకుని మ్యాచ్‌లో ఆశల్ని సజీవంగా ఉంచుకుంది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ఇద్దరూ నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. 11-10తో ఒకుహర ఆధిక్యంలోకి వెళ్లినా.. వెంటనే ఒక పాయింటుతో స్కోరు సమం చేసింది సింధు. ఒకుహర మరోసారి విజృంభించి 4 పాయింట్లు రాబట్టి 16-12తో ఆధిక్యంలోకి వెళ్ళింది. ఆ సమయంలో ఒకుహరను అడ్డుకోవడం కష్టమే అనిపించింది. ఎంతో సంయమనంతో ఆడిన సింధు ఆటను పూర్తిగా మార్చేసింది. రెండో గేమ్ మాదిరే ఒకుహర తప్పులు చేయడం.. సింధు జాగ్రత్తగా ఆడటంతో 16-16తో పాయింట్లు సమమయ్యాయి. ఒకదశలో 18-18తో ఇరువురు సమంగా నిలిచారు. ఇక అప్పుడు మొదలైంది సింధు అసలు ఆట. పదునైన స్మాష్‌లతో ఒక్కసారి చెలరేగింది. ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా.. పూర్తి సాధికారితతో వరుసగా 3 పాయింట్లు రాబట్టి 21-18తో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఒకుహరపై గెలుపోటముల రికార్డును 5-5తో సమం చేసింది. మరో క్వార్టర్‌ఫైనల్లో రెండో సీడ్ అకానె యమగూచి (జపాన్) 21-15, 21-18తో ఐదో సీడ్ కరోలినా మారిన్ (స్పెయిన్)ను ఓడించి సింధుతో సెమీస్‌కు సిద్ధమైంది.



శ్రీకాంత్‌కు నిరాశ

పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్‌కు నిరాశ ఎదురైంది. ప్రిక్వార్టర్స్‌లో మూడో సీడ్ శ్రీకాంత్ 11-21, 21-15, 20-22తో ప్రపంచ 42వ ర్యాంకర్ హువాంగ్ యుజియాంగ్ (చైనా) చేతిలో ఓడాడు. మూడో గేమ్‌లో 20-18తో మ్యాచ్ పాయింటుకు చేరువైన శ్రీకాంత్‌కు ఓటమి ఎదురవడం ఊహించనిదే. వరుసగా 4 పాయింట్లు చేజార్చుకుని అతడు ఓటమిపాలయ్యాడు. ఓటమి అనంతరం శ్రీకాంత్ కొత్తగా ప్రవేశపెట్టిన సర్వీస్ నిబంధనపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. "తొలి గేమ్‌లో చాలా సర్వీస్ ఫాల్ట్స్ అయ్యాయి. అలా జరుగుతుందని అనుకోలేదు. టోర్నీ మొదటి మ్యాచ్‌లో అంపైర్ ఒక్క తప్పు కూడా ఎత్తిచూపలేదు. రెండో మ్యాచ్‌లో చాలా తప్పుల్ని ప్రకటించాడు. ఈ నిబంధన హాస్యాస్పదం. ఆటలో సర్వీస్‌పైనే ఎక్కువగా దృష్టి సారించాల్సి వస్తుంది. సర్వీస్ ఫాల్ట్ అని అంపైర్ ప్రకటించగానే ఒత్తిడిలోకి వెళ్తున్నా"నని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తంజేస్తున్నాడు.

విదర్భ 702/5

రెస్టాఫ్ ఇండియాతో ఇరానీ ట్రోఫీ మ్యాచ్

నాగ్‌పూర్: రెస్టాఫ్ ఇండియాతో ఇరానీ ట్రోఫీ మ్యాచ్‌లో రంజీ ఛాంపియన్ విదర్భ జోరు కొనసాగిస్తోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 702 పరుగులు చేసింది. వసీం జాఫర్ (286) త్రుటిలో ట్రిపుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఓవర్‌నైట్ వ్యక్తిగత స్కోరుకు అతడు మరో పరుగు మాత్రమే జోడించాడు. వాంఖడే 99 పరుగులతో అజేయంగా ఉన్నాడు. వర్షం, వెలుతురులేమి కారణంగా శుక్రవారం 28 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఓవర్‌నైట్ స్కోరు 598/3తో ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ.. కాసేపటికే జాఫర్ వికెట్ కోల్పోయింది. ఐతే వాంఖడే చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించాడు. వాద్కర్ (37)తో ఐదో వికెట్‌కు 91 పరుగులు జోడించాడు.

సంక్షిప్త స్కోర్లు

విదర్భ తొలి ఇన్నింగ్స్: **702/5** (వసీం జాఫర్ 286, గణేశ్ సతీష్ 120, అపూర్వ్ వాంఖడె 99 బ్యాటింగ్, సంజయ్ రామస్వామి 63)

చెన్నైతో బెంగళూరు అమీతుమీ


నేడే ఐఎస్ఎల్ ఫైనల్

రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్ 1లో



బెంగళూరు: ఇండియన్ సూపర్ లీగ్-4లో ఫైనల్‌కు వేళైంది. శనివారం జరిగే తుది పోరులో బెంగళూరు ఎఫ్‌సీ.. చెన్నైయన్ ఎఫ్‌సీతో అమీతుమీకి సిద్ధమైంది. తొలిసారి టైటిల్ సాధించాలని సునీల్ ఛెత్రి నేతృత్వంలోని బెంగళూరు పట్టుదలతో ఉంది. సొంతగడ్డపై ఆడబోతుండడం ఆ జట్టుకు అదనపు బలం. ఫెడరేషన్ కప్, ఐ-లీగ్ ట్రోఫీలు గెలిచిన బెంగళూరు ఐఎస్ఎల్ ట్రోఫీని ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఈ టోర్నీలో ఇప్పటిదాకా కెప్టెన్ ఛెత్రితో పాటు మికు ఆ జట్టు విజయాల్లో కీలకపాత్ర షోషించారు. వీళ్లిద్దరు ఇప్పటిదాకా 24 గోల్స్ కొట్టారు. 2015 విజేత చెన్నైయన్ కూడా మరో ట్రోఫీ కోసం తహతహలాడుతోంది. జెజె లాల్‌పెకులా కీలక సమయాల్లో గోల్స్ కొడుతూ జట్టుకు వెన్నెముకగా మారాడు.

తప్పు చేయలేదని తేలితేనే..



దిల్లీ: ఫాస్ట్‌బౌలర్ మహ్మద్ షమి ఈ ఏడాది ఐపీఎల్‌లో ఆడేది లేనిది బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) అధినేత నీరజ్ కుమార్ నివేదికపై ఆధారపడి ఉంటుందని బోర్డు తాత్కాలిక అధ్యక్షుడు సీకే ఖన్నా చెప్పాడు. పాకిస్థాన్ అమ్మాయి నుంచి షమి డబ్బు తీసుకున్నాడని అతడి భార్య ఆరోపించిన నేపథ్యంలో పరిపాలకుల కమిటీ (సీఓఏ) అధినేత వినోద్ రాయ్ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. "ఫిక్సింగ్ అంశంపై ఏసీయూ అధినేత నీరజ్ కుమార్ విచారణ జరుపుతున్నాడు. అతడికి ఏడు రోజుల సమయమిచ్చాం. ఏ నిర్ణయమైనా నీరజ్ నివేదిక ఇచ్చాకే తీసుకుంటాం. తుది నిర్ణయం సీఓఏ తీసుకుంటుంది" అని ఖన్నా తెలిపాడు. వేలంలో దిల్లీ డేర్‌డెవిల్స్ రూ.3 కోట్లకు షమిని కొనుక్కుంది. బీసీసీఐ ఇప్పటికే షమి సెంట్రల్ కాంట్రాక్ట్‌ను నిలిపి ఉంచిన సంగతి తెలిసిందే. షమి తప్పు చేయలేదని ఏసీఏ తేలిస్తే.. అతడికి వెంటనే కాంట్రాక్ట్ ఇస్తామని ఓ బీసీసీఐ అధికారి చెప్పాడు. "షమిపై వచ్చిన అవినీతి ఆరోపణలపైనే ఏసీయూ దర్యాప్తు జరుపుతోంది. అతడు తప్పు చేయలేదని తెలిస్తే వెంటనే అతడికి సెంట్రల్ కాంట్రాక్ట్ ఇస్తాం" అని అన్నాడు. షమి వ్యక్తిగత జీవితానికి సంబంధించి తాము తీర్పులివ్వబోమని స్పష్టం చేశాడు. "షమిపై అతడి భార్య తీవ్ర ఆరోపణలు చేసిన మాట నిజమే. ఈ విషయంలో కోల్‌కతా పోలీసులు విచారణ జరుపుతున్నారు. అది పూర్తిగా వారి పరిధిలోని అంశం"అని ఆ అధికారి వివరించాడు.

ఆఖరి ఓవర్ రచ్చ.. రచ్చ...

ఈ మ్యాచ్ అంతా ఒక ఎత్తయితే బంగ్లా ఇన్నింగ్స్‌లో ఆఖరి ఓవర్ ఒక ఎత్తు. చివరి ఓవర్లో గెలవాలంటే బంగ్లా 12 పరుగులు చేయాలి. క్రీజులో మహ్మదుల్లా ఉండడంతో బంగ్లా శిబిరంలో ఆశలు మిణుకు మిణుకు మంటున్నాయి. కానీ 19వ ఓవర్ ఆఖరి బంతికి మెహదీ హసన్ (0) రనౌట్ కావడంతో మహ్మదుల్లాకు స్ట్రైక్ రాలేదు. ఆఖరి ఓవర్లో అంతా ఉత్కంఠ.. ఉదాన వేసిన షార్ట్ పిచ్ బంతిని ముస్తాఫిజుర్ బ్యాట్ తాకించలేకపోయాడు. రెండో బంతి కూడా ఇలాగే వచ్చింది. బంతి బ్యాట్‌కు తగలకపోయినా.. ముస్తాఫిజుర్ పరుగెత్తడం రనౌట్ కావడం జరిగిపోయాయి. అయితే బ్యాట్స్‌మెన్ భుజం కన్నా ఎక్కువ ఎత్తులో బంతిని విసిరినా అంపైర్ నోబాల్ ఇవ్వకపోవడంపై బంగ్లా సబ్‌స్టిట్యూట్ ఆటగాడు నూరుల్ హసన్ ప్రశ్నించడంతో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్యుద్ధం మొదలైంది. లెగ్ అంపైర్ నోబాల్ సిగ్నల్ ఇవ్వడం తాము చూశామని బంగ్లా ఆటగాళ్లు వాదించారు. పెవిలియన్‌లో బంగ్లా కెప్టెన్ షకిబ్ అల్ హసన్ ఇక ఆడొద్దు.. వచ్చేయండంటూ తమ బ్యాట్స్‌మెన్‌ను పిలవడంతో కలకలం రేగింది. అయితే కెప్టెన్ పిలిచినా మైదానంలో ఉన్న మహ్మదుల్లా, రుబెల్ హుస్సేన్ కొద్ది దూరం వచ్చి ఆగిపోయారు. అంతా ఉత్కంఠ.. అంపైర్లు బ్యాట్స్‌మెన్‌కు సర్ది చెప్పడం.. పెవిలియన్‌లో షకిబ్ ఆగ్రహంతో ఊగిపోవడం. .పదే పదే తమ ఆటగాళ్లను వచ్చేయమని సంజ్ఞలు చేయడంతో ఏం జరుగుతుందా అని స్టేడియంలో అభిమానులు తీవ్ర ఉత్కంఠకు గురయ్యారు. మరోవైపు మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్‌తో పాటు బంగ్లా జట్టు కోచింగ్ సిబ్బంది కోట్నీ వాల్ష్, ఖలీద్ మసూద్ రంగప్రవేశం చేసి ఆటగాళ్లను శాంతింపజేయడంతో మళ్లీ మ్యాచ్ కొనసాగింది. ఆడిన తొలి బంతినే బౌండరీ బాదిన మహ్మదుల్లా.. ఆ తర్వాత ఐదో బంతికి స్క్వేర్‌లెగ్ మీదుగా అద్భుత సిక్సర్ బాది బంగ్లాకు మరుపురాని విజయాన్ని అందించాడు. అనూహ్య విజయంతో బంగ్లా ఆటగాళ్లు పట్టరాని ఆనందంతో మైదానంలోకి దూసుకొచ్చి నాగిని నృత్యం చేయగా.. అనుకోని ఓటమితో లంక ఆటగాళ్లు, అభిమానులు హతాశులయ్యారు. బంగ్లా కెప్టెన్ షకిబుల్ చొక్కా విప్పేసి మైదానంలోకి వచ్చి గంతులేశాడు.



తిసారతో నురుల్



బంగ్లా నాగిని డ్యాన్స్

షకిబ్ అతి..

ఈ మొత్తం వ్యవహారంలో బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబ్ అల్ హసన్ అతిగా ప్రవర్తించడమే అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. నిబంధనల ప్రకారం ఒక ఓవర్లో ఒక బౌన్సర్ వేసుకోవచ్చు. కానీ తర్వాత బంతిని కూడా ఉదాన భుజానికంటే ఎత్తుగా వేసినా... నోబాల్ ఇవ్వకపోవడం గురించే బంగ్లా ఆక్షేపించింది. ఈ విషయాన్ని మైదానంలో ఉన్న బ్యాట్స్‌మెన్ అంపైర్‌కు ఫిర్యాదు చేయాలి. కానీ మైదానం బయట ఉన్న షకిబ్.. అత్యుత్సాహాన్ని ప్రదర్శించి తమ ఆటగాళ్లను ఆడొద్దు వచ్చేయమనడమే ఆశ్చర్యపరిచింది.

నరైన్ బౌలింగ్ అనుమానాస్పదం



కరాచి: వెస్టిండీస్ స్టార్ క్రికెటర్ సునీల్ నరైన్ బౌలింగ్ శైలిపై మరోసారి అనుమానం వ్యక్తమైంది. పాకిస్థాన్ ప్రిమియర్ లీగ్‌లో అతడి బౌలింగ్ శైలిని అంపైర్లు తప్పుపట్టారు. ఈ లీగ్‌లో నరైన్.. లాహోర్ ఖలాందర్స్ తరపున ఆడుతున్నాడు. బుధవారం క్వెట్టా గ్లాడియేటర్స్‌తో మ్యాచ్ అనంతరం అతడి బౌలింగ్‌పై అంపైర్లు ఫిర్యాదు నమోదు చేశారు. మరోసారి ఫిర్యాదు అందితే పీఎస్ఎల్‌లో అతడు బౌలింగ్ చేయడం కుదరదు. నరైన్ బౌలింగ్ శైలిని అంపైర్లు తప్పుపట్టడం ఇది కొత్తేం కాదు. 2015 ఐపీఎల్‌లో రెండు సార్లు ఫిర్యాదు అందడంతో అతడు నిషేధం ఎదుర్కొన్నాడు. అదే ఏడాది ఐసీసీ అనుమానాస్పద శైలి కలిగిన నరైన్‌పై బౌలింగ్ చేయకుండా నిషేధం విధించింది. 2014 ఛాంపియన్స్ లీగ్‌లో కూడా శైలి కారణంగా అతడు బౌలింగ్‌కు దూరమయ్యాడు. తాజా ఫిర్యాదు నేపథ్యంలో ఐపీఎల్‌లో అతడు పాల్గొనడం అనుమానాస్పదంగా మారింది.

ఎదురులేని ఫెదరర్

- వరుసగా 16వ విజయం
- సెమీస్‌లో ప్రవేశం
- ఇండియన్ వెల్స్ టెన్నిస్



ఇండియన్ వెల్స్: టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్‌కు ఎదురులేకుండా పోతోంది. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తు అప్రతిహత విజయాలతో దూసుకెళ్తున్నాడు. ఇండియన్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీలో సెమీస్ చేరి రికార్డు స్థాయిలో ఆరో సారి టైటిల్‌కు చేరువయ్యాడు. శుక్రవారం క్వార్టర్స్‌లో ఫెదరర్ 7-5, 6-1 తేడాతో హ్యాంగ్ చంగ్ (దక్షిణకొరియా)పై విజయం సాధించాడు. దాంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ వరుసగా 16 మ్యాచ్‌ల్లో నెగ్గిన ఫెదరర్.. ఇదివరకు 2006లో సాధించిన తన వరుస విజయాల రికార్డును సమం చేశాడు. క్వార్టర్స్‌లో మొదటి సెట్లో ప్రత్యర్థి నుంచి పోటీ ఎదురైనా తన అనుభవాన్ని రంగరించి ఆడిన ఫెదరర్ ముందంజ వేశాడు. ఇక రెండో సెట్లో ఫెదరర్‌కు పోటీయే లేకపోయింది. చంగ్‌ను ప్రేక్షకుడిని చేస్తూ 6-1తో సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. సెమీస్‌లో ఫెదరర్.. బోర్నా కొరిచ్ (క్రొయేషియా)తో తలపడనున్నాడు.

వీనస్ జోరు: మరోవైపు మహిళల సింగిల్స్‌లో వీనస్ విలియమ్స్ జోరు కనబరుస్తోంది. క్వార్టర్స్‌లో వీనస్ 6-3, 6-2తో స్యూరెజ్ నవర్రొ (స్పెయిన్)పై గెలిచి సెమీస్ చేరింది. దాంతో 2001 తర్వాత వీనస్ మళ్లీ ఈ టోర్నీలో సెమీస్ చేరినట్లయింది. వీనస్ సెమీస్‌లో డారియా కసత్కిన (రష్యా)తో తలపడనుంది.

అభివృద్ధిలో అసమతుల్యతను ఛేదించాం

ప్రధాని మోదీ

దిల్లీ: తూర్పు ప్రాంతాలపై దృష్టి సారించడం, ప్రజల గడప వద్దకే పాలనను తీసుకెళ్లడం ద్వారా... దేశాభివృద్ధిలో అసమతుల్యతను తమ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారమిక్కడ న్యూస్-18 ఏర్పాటుచేసిన 'రైజింగ్ ఇండియా' సదస్సులో ప్రధాని ప్రసంగించారు. ఆరోగ్యం, సంక్షేమం, విద్యుత్ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన వివరించారు. ప్రపంచశక్తిగా భారత్ అవతరిస్తోందన్న విశ్వాసం ప్రజలకు కలిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారతకు ప్రాధాన్యం పెరుగుతోందనీ, గత నాలుగేళ్లలో విదేశీ అధినేతలు మన దేశానికి విరివిగా వస్తుండటమే అందుకు నిదర్శనమన్నారు. గత మూడు నాలుగేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని మోదీ చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా మునుపటి కంటే ఇప్పుడు ఏడు రెట్లు అధికంగా ఉందన్నారు. తూర్పు భారతంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందంటూ- ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమబంగ, ఒడిశాతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో చేపడుతున్న పలు ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలను మోదీ వివరించారు. విద్యారంగ సంస్కరణల కోసం వచ్చే నాలుగేళ్లలో లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఏప్రిల్ 17 నుంచి సార్వత్రిక విద్యాపీఠం పరీక్షలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం(ఓపెన్ సొసైటీ) ద్వారా ప్రవేశాలు పొందిన పది, ఇంటర్ విద్యార్థులకు ఏప్రిల్ 17 నుంచి మే 1వ తేదీ వరకు వార్షిక పరీక్షలు జరుగుతాయని సంచాలకుడు వెంకటేశ్వరశర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

డీఎల్ఎడ్ పరీక్ష రుసుము చెల్లింపునకు 23 వరకు గడువు

జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ(ఎన్ఐఓఎస్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న డీఎల్ఎడ్ కోర్సులో చేరిన అభ్యర్థులు ఈనెల 23వ తేదీలోపు ఆలస్య రుసుము చెల్లించి పరీక్షకు హాజరు కావొచ్చని ఆ సంస్థ ప్రాంతీయ సంచాలకుడు అనిల్‌కుమార్ తెలిపారు. ఒక్కో సబ్జెక్టుకు రూ.100 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఆయా జిల్లాల్లోని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు ఈ సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు.

ఇంటర్ సంస్కృతం మూల్యాంకనంపై ప్రతిష్టంభన

- తప్పనిసరి తెలుగుతో భీష్మించిన సంస్కృతం ఉపాధ్యాయులు
- సకాలంలో ఫలితాల వెల్లడించడం కష్టమే!

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల సంస్కృతం జవాబుపత్రాల మూల్యాంకనంపై ప్రతిష్టంభన నెలకొంది. ఇప్పటికే ఈ సబ్జెక్టు మూల్యాంకనం ప్రారంభం కాలేదు. రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం 1-12వ తరగతి వరకు తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా తెలుగు చదవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇంటర్‌లో 9.30 లక్షల మంది విద్యార్థులుంటే 4.47 లక్షల మంది ద్వితీయ భాషగా సంస్కృతం సబ్జెక్టును ఎంచుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వ నిర్ణయం వల్ల తమకు జీవనోపాధి పోతుందన్నది సంస్కృత ఉపాధ్యాయులు మూల్యాంకనాన్ని బహిష్కరించారు. దాంతో ఈనెల 7నుంచి మొదలవాల్సిన సంస్కృతం మూల్యాంకనం ఆగిపోయింది. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఉపాధ్యాయులతో చర్చించినా సమస్య కొలిక్కి రాలేదు. దీంతో ఆంధ్రప్రదేశ్ లేదా మధ్యప్రదేశ్‌కు పంపించి మూల్యాంకనం చేయిస్తే ఎలా ఉంటుందని యోచిస్తున్నారు. ఏపీకి పంపిస్తే మార్కులు తక్కువ వస్తే ఆరోపణలు రావొచ్చని కొందరి వాదన. తమ మూల్యాంకనం తర్వాతే తెలంగాణ పత్రాలను దిద్దుతామని అక్కడి అధికారులు చెబుతున్నట్లు సమాచారం. సాధారణంగా అయితే ఏప్రిల్ 22వ తేదీలోపే ఫలితాలు రావాలి. తాజా ప్రతిష్టంభన నేపథ్యంలో కనీసం 10 రోజులపాటు ఫలితాల వెల్లడి ఆలస్యం కావొచ్చని అంచనా వేస్తున్నారు.

తెలుగు భాషాభివృద్ధికి కేంద్రం చొరవ చూపాలి

- హెచ్‌ఆర్‌డీ కార్యదర్శికి ఉపరాష్ట్రపతి వెంకయ్య నిర్దేశం



హిందుస్థాన్ విద్యాసంస్థల 50 వసంతాల సందర్భంగా ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య తమిళనాడు గవర్నర్ పురోహిత్, రాష్ట్ర మంత్రి జయకుమార్, నిర్వాహకులు

ఈనాడు, దిల్లీ, ఈనాడు డిజిటల్, చెన్నై: తెలుగు భాషాభివృద్ధిలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేంద్ర మానవ వనరులమంత్రిత్వశాఖను నిర్దేశించారు. ఆశాఖ కార్యదర్శి రెడ్డిసుబ్రహ్మణ్యంను గురువారం సాయంత్రం తన నివాసానికి పిలిపించుకొని మాట్లాడారు. మైసూరులోని ప్రాచీన భాషల కేంద్రం నిర్దేశకుడి పదవిని వెంటనే భర్తీచేయాలని సూచించారు. తెలుగురాష్ట్రాల్లో ఎక్కడో చోట ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. దిల్లీ జేఎన్‌యూలో తెలుగు భాషా విభాగాన్ని ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని నిర్దేశించారు. దాని ఉపకులపతితో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని వెంకయ్య కేంద్ర కార్యదర్శికి స్పష్టం చేశారు. నెల్లూరులో ఏర్పాటుచేసిన ఎన్‌సీఈఆర్‌టీ సంస్థ నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ విషయంలో సమస్య ఉందని రెడ్డిసుబ్రహ్మణ్యం చెప్పడంతో వెంకయ్య వెంటనే ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య ఎక్కడుందో కనుక్కొని వెంటనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు.

నాణ్యమైన విద్యతోనే ఉన్నత భవిష్యత్తు : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే వారికి ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. విద్యావ్యవస్థ దేశంలోనే తమిళనాడులో అత్యుత్తమంగా ఉందన్నారు. చెన్నైలోని హిందుస్థాన్ గ్రూపు సంస్థల 50వ వార్షికోత్సవం ముగింపు వేడుకలు శుక్రవారం జరిగాయి. ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి ప్రసంగించారు.

సీపీఎస్ రద్దు కోరుతూ 25న మహాసభ

- తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కారం రవీందర్‌రెడ్డి



సకల ఉద్యోగుల మహసభ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కారం రవీందర్‌రెడ్డి తదితరులు

ఈనాడు, హైదరాబాద్, పంజాగుట్ట, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పింఛను పథకం(సీపీఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో సకల ఉద్యోగుల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కారం రవీందర్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించేందుకు పలు ఉద్యోగ సంఘాల నాయకులతో శుక్రవారం ఎర్రమంజిల్‌లోని జలసౌధలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయడం, బదిలీలపై నిషేధం తొలగింపు, ఆర్డర్ టు సర్వ్ విధానం రద్దు, ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పదకొండో పీఆర్సీ ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు రాష్ట్రంలోని ఉద్యోగులు, పింఛనుదారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మామిళ్ల రాజేందర్, తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్స్ ఐకాస ఛైర్మన్ వెంకటేశం, నగర టీఎన్‌జీవో అధ్యక్షులు ప్రతాప్, కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, చక్రధర్, మహేందర్, సోమ సుందరం తదితరులు పాల్గొన్నారు.

29న జీఎస్ఎల్వీ ప్రయోగం

- షార్‌లో ముమ్మరంగా ఏర్పాట్లు

శ్రీహరికోట, న్యూస్‌టుడే: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈనెల 29న జీఎస్ఎల్వీ-ఎఫ్08 వాహక నౌకను నింగిలోకి పంపేందుకు శాస్త్రవేత్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులన్నీ అనుకూలిస్తే ఆరోజు సాయంత్రం 4.56 గంటలకు నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ వాహక నౌక ద్వారా జీశాట్-6ఎ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే బెంగళూరు నుంచి జీశాట్-6ఎ ఉపగ్రహం షార్‌కు చేరింది. వాహక నౌక రెండో దశ పనులు కూడా పూర్తికావచ్చాయి. ప్రస్తుతం క్రయోదశ పనులు జరుగుతున్నాయి.



ఏప్రిల్ 12న పీఎస్ఎల్వీ-సీ41 ప్రయోగం

వచ్చేనెల 12వ తేదీ తెల్లవారుజామున నాలుగు గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ41 రాకెట్ ప్రయోగానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనిద్వారా ఐఆర్ఎన్ఎస్ఎస్-1ఐ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపనున్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ ప్రచార సీడీల ఆవిష్కరణ

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: రాష్ట్ర స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అమలుచేసే కార్యక్రమాలపై ప్రభుత్వం రూపొందించిన ప్రచార వీడియో సీడీలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగం, ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన ఆవశ్యకతను వివరించారు.

హెచ్-1బీ వీసాదారుల జీవితభాగస్వాములకు ఉద్యోగ అనుమతుల జారీని కొనసాగించాలి

వాషింగ్టన్: హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు ఉద్యోగ అనుమతుల జారీని కొనసాగించాలని.. డెమొక్రటిక్ పార్టీకి చెందిన ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు అమెరికా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ మేరకు వీలు కల్పిస్తూ 2015లో ఒబామా పాలనలో జారీ చేసిన ఆదేశాలను ఇకపైనా పాటించాలని వారు కోరారు.

రిక్షాలో మృతదేహం..పరిస్థితి దయనీయం!

భువనేశ్వర్ అర్బన్, న్యూస్‌టుడే: అంత్యక్రియలకు సాయం అర్థిస్తూ ఓ యువకుడు తన అన్న మృతదేహాన్ని ట్రాలీ రిక్షాపై వేసుకుని గంటలపాటు వివిధ కూడళ్లు తిరిగాడు. ఈ విషాద సంఘటన గురువారం రాత్రి రవుర్కెలా నగరంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఝార్ఖండ్‌కు చెందిన ధర్మవీర్ లోహర్, మంగళా లోహర్ అనే ఇద్దరు సోదరులు రవుర్కెలా నగరంలో ట్రాలీ రిక్షా నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. అనారోగ్యంతో ధర్మవీర్ గురువారం మృతి చెందాడు. ఆయన అంత్యక్రియల కోసం తమ్ముడు మంగళా లోహర్ ఆర్థిక సాయం అడుగుతూ నగరంలో కొన్ని గంటలపాటు రిక్షాపై తిరిగాడు. ఈ విషయమై సమాచారం అందడంతో పోలీసులు మంగళా లోహర్ వద్దకు వెళ్లారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఐజీహెచ్ ఆసుపత్రిలో శవాల సంరక్షణ గృహానికి తరలించారు. మంగళాలోహర్ మీడియాతో మాట్లాడుతూ అంత్యక్రియలు నిర్వహించేందుకు డబ్బులు లేక పలువురి సహాయం అర్థించానని, ఎవరూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పాడు. అంత్యక్రియల కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న పథకం గురించి తనకు తెలియదని తెలిపాడు.



మృతదేహాన్ని ట్రాలీ రిక్షాలో వేసుకుని తిరుగుతున్న మంగళా లోహర్

అమెరికా ఎన్ఎస్ఏ మెక్‌మాస్టర్‌పై వేటు?

- మరో కీలక నిర్ణయం తీసుకున్న ట్రంప్

వాషింగ్టన్: కీలక పదవుల్లోని వ్యక్తులను తప్పిస్తూ ఎప్పటికప్పుడు ప్రకంపనలు సృష్టిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో ఉన్నతోద్యోగిపై వేటు వేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు(ఎన్ఎస్ఏ) లెఫ్టినెంట్ జనరల్ హెచ్.ఆర్.మెక్‌మాస్టర్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని ట్రంప్ నిర్ణయించుకున్నట్లు 'వాషింగ్టన్ పోస్ట్' వార్తాసంస్థ ఓ కథనంలో పేర్కొంది. మెక్‌మాస్టర్ స్థానాన్ని భర్తీ చేసే సామర్థ్యమున్నవారికోసం దేశాధ్యక్షుడు ప్రస్తుతం అన్వేషిస్తున్నారని తెలిపింది. ఐరాసలో అమెరికా మాజీ రాయబారి జాన్ బోల్టన్, జాతీయ భద్రతామండలి(ఎన్ఎస్‌సీ) చీఫ్ ఆఫ్ స్టాఫ్ కీత్ కెల్లాగ్ ఈ రేసులో ముందున్నారని వెల్లడించింది. మెక్‌మాస్టర్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని.. సమావేశాల్లో పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ట్రంప్ ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొంది. మెక్‌మాస్టర్‌పై వేటు వార్తలను శ్వేత సౌధం అధికార ప్రతినిధి సారా సాండర్స్ ఖండించారు. ఎన్ఎస్‌సీలో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. ట్రంప్, మెక్‌మాస్టర్‌లతో తాను మాట్లాడానని.. వారిద్దరి మధ్య సుహృద్భావ సంబంధాలున్నాయని తెలిపారు. 2016లో దేశాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందని చెప్పడం నిర్వివాదాంశమని మెక్‌మాస్టర్ ఇటీవల అన్నారు. దీంతో ఆగ్రహించిన ట్రంప్.. ట్విటర్‌లో ఆయనపై విమర్శలు గుప్పించారు. విదేశాంగ మంత్రి రెక్స్ టిల్లర్సన్‌పై ట్రంప్ ఇటీవలే వేటువేసిన సంగతి గమనార్హం.

డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతుల జీవోపై ఏపీ, తెలంగాణలకు 'సుప్రీం' నోటీసులు

ఈనాడు, దిల్లీ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లో డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతుల పరంగా ఇచ్చిన జీవో. 502పై సుప్రీంకోర్టు నిలుపుదల(స్టే) నోటీసులు జారీ చేసింది. పదోన్నతుల్లో సీనియర్లకు అన్యాయం జరిగిందంటూ హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ కొందరు సబ్ కలెక్టర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పుపై స్టే విధించాలంటూ మరో పిటిషన్ వేశారు. వీటిపై జస్టిస్ ఆర్‌కే అగర్వాల్, జస్టిస్ అభయ్‌మనోహర్ సప్రేలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు ఎం.ఎన్.రావు, అల్లంకి రమేశ్, రవి వాదనలు వినిపించారు. జీవో నంబరు.502 అందరికీ వర్తిస్తుందని ఉమ్మడి హైకోర్టు తీర్పు ఇచ్చిందని అయితే, 1980-92 మధ్య డిప్యూటీ తహసీల్దార్లుగా చేరి 1995-96 సీనియారిటీ జాబితాలో ఉన్న వారికి అది వర్తించదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో ధర్మాసనం.. పిటిషనర్ల అభ్యంతరాలపై కౌంటరు దాఖలు చేయాలని, స్టే ఎందుకు విధించకూడదో తెలపాలని ఆదేశిస్తూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు, జీవో నంబరు.502 ద్వారా పదోన్నతులు పొందిన వారికి నోటీసులు జారీ చేసింది.

CRASH COURSE - 2018
JEE Main/Advanced | BITSAT EAMCET
• For Jr. & Sr. Inter Completed Students
• Limited Seats • Residential /Day Campus
PRISM • Dilsukhnagar • Himayatnagar • SR Nagar, Hyd 9550102999





Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00



44 ఏళ్ల వయసు...
43 విజయాలు...
డేవిస్‌కప్‌లో భారత జట్టుకు అద్భుత విజయాలు అందించిన లియాండర్ పేస్ ప్రపంచ రికార్డుకు చేరువలో ఉన్నాడు. మరొక్క విజయం సాధిస్తే చాలు డేవిస్‌కప్ చరిత్రలో అత్యధిక డబుల్స్ విజయాలు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ఇటలీకి చెందిన నికోలా పీట్రాంజెలి (43 విజయాలు)ని అధిగమిస్తాడు.

మార్టినా మెచ్చినోడు
కాలానికి నిలిచినోడు!

1996, ఆగస్టు 3, అట్లాంటా! తెల్లవారితే ఒలింపిక్స్‌కు ఆఖరి రోజు! ప్రపంచ పటంలో కనీ, కనిపించని మాల్డోవా వంటి దేశాలు సైతం పతక సంబరాల్లో మునిగితేలుతున్నాయి. కానీ.. శత కోటి భారత్ మాత్రం నిరాశలో మునిగిపోయింది. పాయింట్ల పట్టికలో పేరే లేదు. రిక్తహస్తాలతో వెనుదిరగడం ఖాయమైపోయింది. కానీ ఓ అద్భుతం! ఆశలు అడుగంటిన వేళ.. ఎలాంటి అంచనాలు లేని 22 ఏళ్ల కుర్రాడు సంచలనం సృష్టించాడు. అప్పటి దాకా ఒక్క గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ మ్యాచ్ కూడా నెగ్గని లియాండర్ పేస్ అద్వితీయ పోరాటంతో దేశానికి పతకం అందించాడు. పేస్ సాధించింది కాంస్యమే కావొచ్చు. కానీ భారతావనిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. దేశంలో టెన్నిస్‌ను కొత్త పుంతలు తొక్కించింది.

అంకితభావం, ఆత్మవిశ్వాసం, పట్టుదలకు మారుపేరైన అతడి పోరాటానికి అది ఆరంభం మాత్రమే. రెండున్నర దశాబ్దాల తర్వాత కూడా ముగింపు లేదు. భారత టెన్నిస్ భారాన్ని మోస్తూ, అభిమానులను అలరిస్తూ పేస్ విజయయాత్ర కొనసాగుతూనే ఉంది. ఈ ప్రస్థానంలో అందుకున్న మైలురాళ్లు ఎన్నో! గెలిచిన మనసులు ఎన్నెన్నో! లియాండర్ అంటే పోరాట యోధుడు.. ఆటలోనూ.. జీవితంలోనూ!

ఓ సచిన్‌లా ఓ కపిల్‌లా ఓ ఆనంద్‌లా.. భారత యువత స్ఫూర్తి కోసం చూసే క్రీడా దిగ్గజాల్లో అతడు తప్పక ఉంటాడు. 44 ఏళ్ల వయసులో డేవిస్‌కప్ జట్టులో పునరాగమనం చేయడం సాధారణ విషయమా! పదేళ్ల కిందే రిటైరైన అతడి తోటి ఆటగాళ్లెందరో! భారత్ తరపున అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించిన పేస్ దారి.. పూల దారేమీ కాదు. విజయాల వెంటే బాధలు, వివాదాలు అతణ్ని వెంటాడుతూనే ఉన్నాయి. అయిన పడ్డ ప్రతిసారీ బలంగా లేస్తూ టెన్నిస్ చరిత్రలో గొప్ప డబుల్స్ ఆటగాళ్లలో ఒకడిగా ఎదిగాడు. పేస్

గ్రాండ్‌స్లామ్ చరిత్రలో అత్యంత పెద్ద వయసులో టైటిల్ నెగ్గిన ఆటగాడిగా రికార్డు పేస్ సొంతం. భూపతి నుంచి నవ్రతిలోవా వరకు పేస్ తన సుదీర్ఘ కెరీర్‌లో ఎందరో భాగస్వాములతో కలిసి ఆడాడు. అతడి భాగస్వాముల సంఖ్య 2015లో వంద దాటడం గమనార్హం. ఇంతమంది భాగస్వాములతో ఆడిన ఆటగాళ్లు టెన్నిస్ చరిత్రలో చాలా తక్కువ. కానీ విశేషమేంటంటే తన వ్యక్తిగత టీమ్‌ను మాత్రం మార్చలేదు. ఎన్నో ఏళ్లుగా.. అదే కోచ్, అదే ఫిజియోథెరపిస్ట్, అదే యోగా ట్రెయినర్! వాళ్లెప్పుడూ మారరు. స్పోర్ట్స్ మెడిసిన్‌లో వైద్యుడైన తండ్రి వేస్ కూడా ఎప్పుడూ మద్దతుగా ఉంటాడు.

గొప్పతనమేంటంటే మహేశ్ భూపతితో ఎలా ఫలితాలు రాబట్టాడో... అనామకుడైన లుకాస్ డ్లొహీతో కూడా అలాగే విజయాలు సాధించాడు.

16 ఏళ్ల వయసులో...
1990లో జూనియర్ వింబుల్డన్ టైటిల్ విజయంతో తొలిసారి అందరినీ ఆకర్షించాడు పేస్. జూనియర్ నంబర్‌వన్ కూడా అయ్యాడు. అదే ఏడాది అంటే, 16 ఏళ్ల వయసులోనే డేవిస్‌కప్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత జట్టులో అంతర్భాగమయ్యాడు. ఎన్నో అద్భుత పోరాటాలతో, ఎన్నో అపురూపమైన విజయాలనందించి.. పేస్‌లేని డేవిస్‌కప్ జట్టును ఊహించలేని పరిస్థితిని కల్పించాడు. పరాజయంలోనూ అతడు మనల్ని నిరాశపరచడు.. పోరాటంతో ఆకట్టుకుంటాడు. జట్టులోకి ఎందరో వచ్చిపోయినా.. పేస్ ఏస్‌లు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి.. 27 ఏళ్లుగా! 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు అతడి కెరీర్‌ను సుసంపన్నం చేసినా తన డేవిస్‌కప్ పోరాటాలతో పేస్ ఎక్కువగా గుర్తుండిపోతాడు.

వాళ్లంతా వద్దన్నా..
ఇన్నేళ్లు దేశానికి సేవలందించిన లియాండర్ పేస్ అంటే ఎంత గౌరవముండాలి? అతడికి ఎంత విలువ ఇవ్వాలి? కానీ చిత్రంగా అతడు జట్టులో కొన్నిసార్లు ఏకాకిగా మిగిలిపోయాడు. అందుకు ఉదాహరణ 2012 ఒలింపిక్సే. ఆ ఒలింపిక్స్ సమయానికి డబుల్స్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న

> నా టెన్నిస్ భాగస్వాముల్లో అత్యుత్తముడు పేసే. లియాండర్ నా ఫేవరెట్".. పేస్‌పై టెన్నిస్ దిగ్గజం మార్టినా నవ్రతిలోవా అప్పట్లో చేసిన వ్యాఖ్యలివి. ఓ ఆటగాడికి ఇంతకంటే కితాబేముంటుంది.



భారత ఆటగాడు పేస్ మాత్రమే. డబుల్స్, మిక్స్‌డ్‌లో తనకు నచ్చిన భాగస్వాములను ఎంచుకునే అవకాశం అతడికి ఉంది. కానీ మహేశ్ భూపతి, రోహన్ బోపన్న అతడితో జత కట్టేందుకు తిరస్కరించారు. దీంతో చేసేదీమీ లేక ఏఐటీఏ రెండు డబుల్స్ జట్లను ఎంపిక చేసింది. పేస్ జోడీగా చాలా తక్కువ ర్యాంకు ఆటగాడు విష్ణువర్ధన్‌ను ఎంపిక చేసింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సానియాతో ఆడే అవకాశం ఇచ్చింది. తర్వాత ఏఐటీఏ నిర్ణయంపై సానియా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. 2016లో ఇదే సీన్ పునరావృతమైంది. ఐతే బోపన్నకు ఇష్టం లేకపోయినా ఏఐటీఏ అతడికి జోడీగా పేస్‌ను దించింది. కానీ రియోలో ఘోర వైఫల్యం తప్పలేదు. పేస్‌పై కొందరు ఆటగాళ్లలో విముఖత ఇప్పటికే కొనసాగుతూనే ఉంది. అతడితో కలిసి డేవిస్‌కప్‌లో ఆడేందుకు బోపన్న పదే పదే తిరస్కరిస్తూనే ఉన్నాడు. 2008లో కూడా డేవిస్‌కప్ ఆటగాళ్లంతా కలిసి.. పేస్ నాయకత్వంలో ఆడమంటూ ఏఐటీఏకు లేఖ రాశారు. ఐతే ఈ వివాదాలన్నింటికీ మూల కారణం భూపతితో పేస్ గొడవే అన్నది ఆరోపణ. పేస్ కెరీర్ మొత్తంలో అతణ్ని ఎక్కువగా ఇబ్బందిపెట్టిన అంశం భూపతితో గొడవే వ్యక్తిగత విభేదాలతో 2002లో ఈ జంట విడిపోయింది. ఐతే భూపతి కెరీర్ క్రమంగా మసకబారిపోయినా.. పేస్ మాత్రం ఆ ప్రభావం తనపై పడనివ్వలేదు. భిన్న ఆటగాళ్లతో జోడీ కడుతూ విజయపరంపరను కొనసాగించాడు. కానీ ఆ గొడవ మాత్రం నిరంతరం రగులుతూనే ఉంది. నిరుడు మహేశ్ భూపతి డేవిస్‌కప్ నాన్ ప్లేయింగ్ కెప్టెన్ కాగానే పేస్‌ను జట్టు నుంచి తప్పించాడు. 27 ఏళ్ల కెరీర్‌లో డేవిస్‌కప్‌లో లేకపోవడం పేస్‌కు అదే తొలిసారి. ర్యాంకింగ్స్‌లో పడిపోయాడన్నది నిజమే అయినా.. వ్యక్తిగత సమీకరణాల కారణంగా భూపతి అతణ్ని తప్పించడాన్నది ఆరోపణ. కానీ మొక్కవోని పట్టుదలను కొనసాగించిన పేస్ ఇప్పుడు చైనాతో పోరుకు మళ్లీ జట్టులోకి వచ్చాడు.

ఆమెతో గొడవలు..
వ్యక్తిగత జీవితంలోనూ పేస్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడు. తాను పేస్ భార్యను అంటుంది రియా పిళ్లై. తమది సహజీవనం మాత్రమే అంటాడు పేస్. ఈ వివాదం ఇప్పుడు న్యాయస్థానానికి చేరుకుంది. కొన్నేళ్లుగా విచారణ సాగుతోంది. పేస్ గృహహింస కేసును కూడా ఎదుర్కొంటున్నాడు. ఏకైక కుమార్తె ఐన కస్టడీ కోసం పోరాడుతున్నాడు. అయినా ఏకాగ్రత కోల్పోకుండా, భారత టెన్నిస్‌లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకుంటూ కెరీర్‌ను కొనసాగించడం పేస్ పట్టుదలకు నిదర్శనం. చిన్నతనంలో తన తల్లిదండ్రులు విడిపోయినప్పుడు కూడా ఇంతే ధైర్యంగా నిలిచాడు పేస్.

– జంపా సీతారామ్

కోర్టులోనే కుప్పకూలి..
